పేజీలు :12
వేల :5/-

మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక

www.mediatodaydaily.com

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 | సంచిక : 40 | సోమవారం 11-5-2026 | పేజీలు 12 | వేల 5/-

ఏడాది వరకూ బంగారం కొనొద్దు

పెట్రోల్, డీజిల్ వినియోగాన్ని తగ్గించండి.. మెట్రోలో వెళ్లండి





- ఇంటి నుంచి పని, ఆన్‌లైన్, వర్చువల్ భేటీలకు ప్రాధాన్యమివ్వాలి
- వంట నూనె తగ్గిస్తే దేశ సేవ.. దేహ సేవ..
- విదేశాల్లో పెళ్లి, పర్యటనలొద్దు
- బెంగాల్ ఉత్సాహం ఇక్కడా కనిపిస్తోంది..
- తెలంగాణలోనూ వచ్చేది బీజేపీనే
- కాంగ్రెస్ మిగిలింది 3 రాష్ట్రాల్లోనే..
- అబద్ధపు హామీలతో అధికారంలోకి
- కాంగ్రెస్ కాదది ఎంఎంసీ..
- అంటే ముస్లింలీగ్ మావోవాదీ కాంగ్రెస్
- పరేడ్ గ్రౌండ్ సభలో ప్రధాని మోదీ..

హైదరాబాద్, మే 10 మీడియా టుడే

యుద్ధాలతో ప్రపంచవ్యాప్తంగా ఆహారం, ఇంధనం, ఎరువుల ధరలు ఆకాశాన్నంటాయని.. భారత్‌పైనా తీవ్ర ప్రభావం పడుతోందని.. ఈ తరుణంలో దేశం కోసం మనందరం కొన్ని నిర్ణయాలు తీసుకోవాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు! పెట్రోల్, డీజిల్ వినియోగాన్ని తగ్గించాలని.. మెట్రో రైలు సౌకర్యం ఉన్న నగరాల్లో ప్రజలుదాన్ని వినియోగించుకోవాలని.. కారులో వెళ్లాల్సి వస్తే కార్ ఫుల్ చేసి ఇతరులనూ తీసుకెళ్లాలని సూచించారు. ఏడాదిపాటు ఎవరూ బంగారం కొనొద్దని.. విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేయాలని హితవు పలికారు. వస్తు రవాణా కోసం రైలు సేవలు వినియోగించుకోవాలన్నారు. రైళ్లు కరెంటుతో నడుస్తాయి కాబట్టి వాటికి పెట్రోల్, డీజిల్ అవసరం ఉండదని గుర్తుచేశారు. ఇరాన్ యుద్ధం మొదలయ్యాక ప్రధాని మోదీ ఇంధనం, ఎరువుల కొరతతోపాటు యుద్ధం వల్ల కలుగుతున్న పలు సమస్యలపై బహిరంగంగా ప్రస్తావించి, ప్రజలకు జాగ్రత్తలు చెప్పడం ఇదే తొలిసారి. రాష్ట్రపర్యటనలో ఉన్న ఆయన.. ఆదివారం సాయంత్రం పరేడ్ గ్రౌండ్స్‌లో పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగసభలో పాల్గొని ప్రసంగిస్తూ ఈ జాగ్రత్తలు చెప్పారు. “నా ప్రియమైన తెలంగాణ ప్రజలారా.. మీ అందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు” అంటూ తెలుగులో ప్రసంగం ప్రారంభించిన మోదీ.. రాజకీయ విమర్శలు చేయడంతోపాటు, దేశ ప్రజలకు పలు కీలక సూచనలు చేశారు. కరోనా, రష్యా-ఉక్రెయిన్ యుద్ధంతో సమస్యలు పెరిగాయని.. అయినప్పటికీ వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఒక యూరియా బస్తా అంతర్జాతీయంగా రూ. 3వేల ధర ఉంటే.. భారత్‌లో అదే రూ. 300 కంటే తక్కువగా వస్తోందని గుర్తుచేశారు. అయితే, మన చుట్టుపక్కల జరుగుతున్న (ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్) యుద్ధం కారణంగా ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న పరిస్థితుల కారణంగా సమస్యలు మరింతగా పెరిగాయని ఆందోళన వెలిబుచ్చారు. “యుద్ధ ప్రభావం మనపై తీవ్రంగా పడుతోంది. మనవద్ద పెట్రోల్ బావులు లేవు. ఇతర దేశాలపై ఆ?ధారపడుతున్నాం. యుద్ధంతో ప్రపంచం అంతా పెట్రోలు, ఎరువుల ధరలు ఆకాశాన్నంటాయి. ఈ సమస్య నుంచి ప్రజలను కాపాడేందుకు నిరంతరం కృషి చేస్తున్నాం. ప్రజలపై భారం వేయకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వమే భరిస్తోంది. సరఫరా గొలుసు (సప్లై చైన్ల) ఇబ్బందులతో.. విదేశీమారక ద్రవ్యం ఎక్కువగా ఖర్చవుతోంది. దీనిపై మనమంతా కలిసి పోరాడాలి. దేశం కోసం ప్రాణాలు ఇవ్వడమే దేశభక్తి కాదు.. దేశం కోసం బతకడం, దేశ కర్తవ్యం కోసం పాటుపడటం కూడా దేశభక్తే” అని ఆయన పేర్కొన్నారు.

నూనె తగ్గించడమూ..

పెట్రోల్, డీజిల్ వినియోగం తగ్గించాలంటే.. వర్క్ ఫ్రం హోమ్, ఆన్‌లైన్, వర్చువల్ మీటింగ్‌లకు ప్రాధాన్యమివ్వాలని ప్రధాని సూచించారు. అలాగే.. విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేసుకునేందుకు అన్ని ప్రయత్నాలూ చేయాలన్నారు. మంచి నూనె, బంగారం వంటివాటి కొనుగోలుకు విదేశీ మారక ద్రవ్యం ఎక్కువగా ఖర్చవుతోందని గుర్తుచేశారు. “మంచి నూనె వాడకం తగ్గించినా అది దేశభక్తి అవుతుంది. దేశసేవతోపాటు దేహ సేవ. దీంతో దేశ ఆర్థికవ్యవస్థతోపాటు కుటుంబ ఆరోగ్యం కూడా మెరుగవుతుంది” అని వ్యాఖ్యానించారు. “గతంలో యుద్ధం వచ్చినప్పుడు, ఏదైనా సంకటం వచ్చినప్పుడు ప్రజలు దేశం కోసం బంగారం ఇచ్చేవారు. ఇప్పుడలా బంగారం దానం చేయాల్సిన అవసరం లేదుగానీ.. దేశ ప్రయోజనాల నిమిత్తం ఏడాది వరకూ.. ఇంట్లో ఏ శుభకార్యమైనా సరే.. బంగారం కొనకూడదని నిర్ణయం తీసుకోండి. దీంతో విదేశీ మారక ద్రవ్యం ఆదా అవుతుంది” అని సూచించారు. గతంలో మన దేశం రాగిని ఎగుమతి చేసేదని.. ఇప్పుడు దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ధర్నాలు, ఆందోళనలతో కాపర్ ప్లాంట్లు మూతపడడమే అందుకు కారణమన్నారు. ఇప్పుడు రాగి దిగుమతుల కోసం విదేశీ మారకద్రవ్యాన్ని ఎక్కువగా వినియోగించాల్సి వస్తోందన్నారు. విదేశాల్లో పెళ్లిళ్లు, పర్యాటకాన్ని ఏడాదిపాటు వాయిదా వేసుకోవాలన్నారు. దేశంలో పర్యాటక ప్రాంతాలు చాలానే ఉన్నాయని.. ఇక్కడ కూడా పర్యటించవచ్చని పేర్కొన్నారు.

అగ్ని-5 క్షిపణి ప్రయోగంలో భారత్ విజయవంతం

ఒకే క్షిపణితో బహుళ లక్ష్యాల ఛేదన

ఎంఐఆర్వీ సాంకేతికతతో రక్షణ సామర్థ్యానికి బలం

డీఆర్డీవో, సైన్యాన్ని అభినందించిన రాజ్‌నాథ్ సింగ్



న్యూఢిల్లీ, మే 10 మీడియా టుడే

భారత రక్షణ రంగంలో మరో కీలక ముందడుగు పడింది. అత్యాధునిక ఎంఐఆర్వీ సాంకేతికతతో రూపొందించిన అగ్ని-5 క్షిపణి ప్రయోగాన్ని భారత్ విజయవంతంగా నిర్వహించింది. ఒకే క్షిపణి ద్వారా ఏకకాలంలో పలు లక్ష్యాలను ఛేదించగల సామర్థ్యాన్ని ఈ పరీక్ష మరోసారి నిరూపించింది. ఈ విజయంతో దేశ రక్షణ సామర్థ్యం మరింత బలపడిందని రక్షణ వర్గాలు వెల్లడించాయి. ఒడిశా తీరంలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ద్వీపం నుంచి మే 8న ఈ ప్రయోగాన్ని చేపట్టారు. ‘మిషన్ దివ్యాస్త్ర’లో భాగంగా నిర్వహించిన ఈ పరీక్షలో అగ్ని-5 క్షిపణి హిందూ మహాసముద్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో ఉన్న బహుళ లక్ష్యాలను విజయవంతంగా ఛేదించినట్లు రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. గత ఏడాది మార్చిలో కూడా ఇదే సాంకేతికతతో తొలి విజయవంతమైన పరీక్ష నిర్వహించిన విషయం తెలిసిందే. ఎంఐఆర్వీ సాంకేతికత ద్వారా ఒకే క్షిపణిలో పలు వార్‌హెడ్‌లను అమర్చి, వాటిని వేర్వేరు లక్ష్యాలపైకి పంపే అవకాశం ఉంటుంది. దీంతో ఒకే సమయంలో అనేక లక్ష్యాలను దాడి చేసే సామర్థ్యం లభిస్తుంది. ప్రపంచంలో అత్యాధునిక క్షిపణి సాంకేతికత కలిగిన కొద్ది దేశాల్లో మాత్రమే ఈ సామర్థ్యం ఉంది. తాజా విజయంతో భారత్ కూడా ఆ జాబితాలో తన స్థానాన్ని మరింత బలపరిచింది. క్షిపణి ప్రయోగం నుంచి లక్ష్యాల ఛేదన వరకు మొత్తం ప్రయాణాన్ని భూమి, నౌకల ఆధారిత ట్రాకింగ్ వ్యవస్థల ద్వారా పర్యవేక్షించారు. ఫ్లైట్ డేటా ఆధారంగా అన్ని నిర్దేశిత లక్ష్యాలు విజయవంతంగా నెరవేరినట్లు అధికారులు ధ్రువీకరించారు. ఈ ప్రయోగ సమయంలో రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థకు చెందిన సీనియర్ శాస్త్రవేత్తలు, భారత సైనిక సిబ్బంది పాల్గొన్నారు.ఈ విజయంపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హర్షం వ్యక్తం చేశారు. డీఆర్డీవో శాస్త్రవేత్తలు, సైన్యం, పరిశ్రమ భాగస్వాములను అభినందించారు. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న భద్రతా సవాళ్లను ఎదుర్కోవడంలో ఈ సాంకేతికత దేశానికి ఎంతో కీలకమని పేర్కొన్నారు. అగ్ని-5 క్షిపణి సుమారు 5 వేల కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించగల సామర్థ్యం కలిగి ఉంది. ఈ తాజా ప్రయోగంతో భారత రక్షణ వ్యవస్థ మరింత ఆధునిక స్థాయికి చేరిందని రక్షణ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

అసోం సీఎంగా రేపు హిమంత ప్రమాణ స్వీకారం

గువాహటి, మే 10: మీడియా టుడే



అసోం ముఖ్యమంత్రిగా బీజేపీ, ఎన్డీయే పక్ష నేత హిమంత బిశ్వ శర్మను గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య నియమించారు. అంతకుముందు బీజేపీ శాసనసభాపక్ష నేతగా, ఎన్డీయే పక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యాక తనకు మద్దతిస్తోన్న ఎమ్మెల్యేల జాబితాతో శర్మ లోక్‌భవన్‌లో గవర్నర్‌ను కలిశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటూ గవర్నర్ ఆయనకు ఆహ్వానం పలికారు. అసోంలో ఎన్డీయే ప్రభుత్వం వరుసగా మూడోసారి కొలువుతీరనుంది. ఖానాపారాలో మంగళ వారం జరిగే ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు పలువురు సీఎంలు హాజరుకానున్నారు.

బాబు ఇంట మోదీ

లోకేశ్‌తో కలిసి రాజకీయ చర్చలు..

గంటా పది నిమిషాలు మంతనాలు

తెలంగాణ, ఏపీ రాజకీయాలపై ప్రధాన చర్చ

ప్రధానితో సమావేశం.. మాకెంతో ప్రత్యేకం: సీఎం



హైదరాబాద్, మే 10 మీడియా టుడే

ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు హైదరాబాద్‌లో సమావేశమయ్యారు. తెలంగాణ, ఏపీ రాజకీయాలపై చర్చించుకున్నారు. ఈ భేటీలో మంత్రి లోకేశ్ కూడా పాల్గొన్నారు. ఆదివారం హైదరాబాద్ వచ్చిన ప్రధాని.. సాయంత్రం 5.15 గంటలకు జూబ్లీహిల్స్‌లోని చంద్రబాబు నివాసానికి వెళ్లారు. దాదాపు గంటా పది నిమిషాలకు పైగా అక్కడే ఉన్నారు. ముఖ్యంగా తెలంగాణలో నెలకొన్న రాజకీయ పరిస్థితులపై ఉభయులూ చర్చించారు. ఏపీలో ఎన్డీఏ భాగస్వాముల మధ్య ఉన్న సాన్నిహిత్యం.. తెలంగాణలో కూడా ఎలా ప్రతిబింబింప జేయాలో మాట్లాడుకున్నారు. ‘పొత్తుల అంశం వరకు వెళ్లకున్నా.. తెలంగాణలో పెద్ద సంఖ్యలో ఉన్న టీడీపీ అభిమానులను ఏ విధంగా బీజేపీ వైపు మళ్లించాలి.. త్వరలో హైదరాబాద్ పరిధిలో రాబోయే మూడు కార్పొరేషన్ల ఎన్నికలు.. ఆ తర్వాత వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి ఎలాంటి వ్యూహాలు అనుసరించాలి’ అన్నదానిపై చర్చ జరిగి ఉంటుందని బీజేపీ సీనియర్ నేత ఒకరు అభిప్రాయపడ్డారు. మరోవైపు ఏపీలో అభివృద్ధి ప్రాజెక్టులు, పరిశ్రమలూ ఇద్దరి మధ్య చర్చకొచ్చాయి. ఇరాన్ యుద్ధ పరిణామాలపైనా మాట్లాడుకున్నారు. అంతకుముందు.. తమ నివాసానికి వచ్చిన ప్రధానికి సీఎం చంద్రబాబు కుటుంబ సమేతంగా స్వాగతం పలికారు. ఇంట్లోకి వెళ్లగానే పూజామందిరంలోని సీతారాములకు ప్రధాని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చంద్రబాబు, ఆయన సతీమణి భువనేశ్వరి, మంత్రి లోకేశ్, ఆయన సతీమణి బ్రాహ్మణి, కుమారుడు దేవాంశ్‌లను మోదీ ఆప్యాయంగా పలుకరించారు. దేవాంశ్ భుజాలపై చేయి వేసి, మాట్లాడుతూ ముందుకు కదిలారు. తెలుగు వంటకాలతో నారా కుటుంబం ఇచ్చిన తేనీటి విందును స్వీకరించారు. అనంతరం వెంకటగిరి చేనేత కళాకారులు జామ్దానీ నేతతో తయారుచేసిన శ్రీవేంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని ఆయనకు బహూకరించారు. తర్వాత చంద్రబాబు, మోదీ ప్రత్యేకంగా మాట్లాడుకున్నారు. మోదీ, చంద్రబాబు రాజకీయాల్లో ఇద్దరూ ఉద్దండులే. నిత్యం అభివృద్ధి-సంక్షేమం, దేశం, రాష్ట్రం గురించే నిత్యం వీరి ఆలోచనలు సాగుతుంటాయి. ఈ క్రమంలో ఇద్దరూ గంభీరంగా ఉంటుంటారు. అలాంటి వీరిద్దరి మధ్య చాలా సరదాగా సంభాషణ జరిగింది. సమావేశం ఆసాంతం నవ్వులు విరబూశాయి. లోకేశ్ యువగళం కాపీ టేబుల్ బుక్‌ను మోదీ ఆవిష్కరించినప్పటి ఫొటోను వాల్ ఫ్రేమ్‌గా చేయించి ఇంట్లో పెట్టారు.

తమిళనాడు సీఎంగా ‘ఇళయదళపతి’

విజయ్‌తో పదవీప్రమాణం చేయించిన గవర్నర్ రాజేంద్ర అర్లేకర్

బుస్సీ ఆనంద్, ఆదవ్ అర్జున, సెంగోట్టయ్యన్, కీర్తన

సహా 9 మంది మంత్రులతో కూడా..



చెన్నై, మే 10 మీడియా టుడే

తమిళనాట ఆరు దశాబ్దాల ద్రవిడ పార్టీల పాలనకు తెరపడింది. రాష్ట్రంలో 59 ఏళ్ల తర్వాత తొలిసారి ద్రవిడ పార్టీయేతర ప్రభుత్వం కొలువుదీరింది. ముఖ్యమంత్రిగా తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధ్యక్షుడు.. ‘ఇళయదళపతి’ జోసెఫ్ విజయ్ ఆదివారం ఉదయం చెన్నై నెహ్రూ ఇండోర్ స్టేడియంలో ప్రమాణ స్వీకారం చేశారు. వేల మంది సినీ అభిమానులు, పార్టీ శ్రేణులు, పార్టీ ప్రముఖులు, కార్యకర్తల హర్షధ్వానాల నడుమ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ ఆయనతో పదవీప్రమాణం చేయించారు. కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ ప్రత్యేకంగా హాజరయ్యారు. వేదికపై విజయ్‌కి కుడివైపు ఆయన, గవర్నర్ ఎడమవైపు ఆశీనులయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయికుమార్ ప్రమాణ స్వీకారోత్సవానికి అనుమతి ఇవ్వాలని కోరగా.. గవర్నర్ అంగీకారం తెలిపారు. ఆ తర్వాత గవర్నర్, విజయ్ మైకుల ముందు నిలిచారు. విజయ్.. ‘జోసెఫ్ విజయ్ ఎనుమ్ నాన్ (జోసెఫ్ విజయ్ అనే నేను) అని అనగానే స్టేడియం కరతాళ ధ్వనులు, ఈలలతో ప్రతిధ్వనించింది. ప్రమాణస్వీకారం మొదటి భాగాన్ని ఆయన కంఠస్థం చేసుకుని వచ్చారు. హావభావాలతో చేతులు పైకెత్తి, పిడికిలి బిగించి బిగ్గరగా చదివారు. రెండోభాగాన్ని చదివేందుకు సిద్ధమవుతుండగా.. ప్రతిని చూసి మిగతా సగభాగం ప్రమాణం చేయాలని గవర్నర్ సూచించారు. ఆ ప్రకారమే విజయ్ ప్రతిని చేతపట్టుకుని ప్రమాణ స్వీకారం పూర్తి చేశారు. ఆ తర్వాత వరుసగా మరో 9 మంది.. బుస్సీ ఎస్.ఆనంద్, ఆదవ్ అర్జునా, కేఏ సెంగోట్టయ్యన్, ఎస్.కీర్తన, కేజీ అరుణ్‌రాజ్, పి.వెంకటరమణన్, సీఆర్ నిర్మల్‌కుమార్, రాజ్‌మోహన్, టీకే ప్రభుతో గవర్నర్ మంత్రులుగా ప్రమాణం చేయించారు. ఈ వేదికలో టీఎన్‌సీసీ అధ్యక్షుడు సెల్వపెరుంతగై, సీపీఎం నేత షణ్ముగం, సీపీఐ నేత వీరపాండ్యన్, బీజేపీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్, ఆ పార్టీ మహిళా నాయకురాలు తమిళిసై సౌందరరాజన్, వీసీకే, ఐఎంయూఎల్ నేతలు కూడా పాల్గొన్నారు. మాజీ సీఎంలు స్టాలిన్, పళనిస్వామి రాలేదు. అలాగే విజయ్ భార్య సంగీత, ఆయన కుమారుడు, కుమార్తె కూడా హాజరుకాలేదు.

మూడు ఫైళ్లపై తొలి సంతకాలు..

పదవీప్రమాణం చేసిన నెహ్రూ స్టేడియం వేదికపైనే సీఎం విజయ్ కీలకమైన మూడు ఫైళ్లపై సంతకాలు చేశారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సబ్సిడీ పథకంపై తొలి సంతకం.. మహిళల భద్రతకు కల్పించే దిశగా ‘సింగపెణ్ స్పెషల్ టాస్క్‌ఫోర్స్’ ఏర్పాటు ఫైలుపై రెండో సంతకం.. మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా మాదక ద్రవ్యాల నిరోధక దళం(యాంటీ-నార్కోటిక్ టాస్క్‌ఫోర్స్) ఏర్పాటుకు సంబంధించిన ఫైల్‌పై మూడో సంతకం చేశారు. స్టేడియంలో ప్రమాణస్వీకారం ముగిసిన తర్వాత విజయ్ సచివాలయానికి చేరుకున్నారు. అక్కడ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. తర్వాత సీఎం చాంబర్లోకి వెళ్లి ముఖ్యమంత్రి కుర్చీలో ఆశీనులై బాధ్యతలు స్వీకరించారు. కొన్ని ఫైళ్లపై సంతకాలు చేశారు. కాగా.. విజయ్‌కు ప్రత్యేక కార్యదర్శులుగా సీనియర్ ఐఏఎస్ అధికారులు సెంథిల్‌కుమార్, లక్ష్మీప్రియ నియమితులయ్యారు.

విజయ్ తల్లిదండ్రుల ఆనంద బాష్పాలు

విజయ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయడం చూసి ఆయన తండ్రి, సినీ దర్శకుడు ఎస్ఏ చంద్రశేఖర్, తల్లి, ప్రముఖ గాయని శోభా చంద్రశేఖర్ భావోద్వేగంతో కన్నీరు పెట్టుకున్నారు. జోసెఫ్ విజయ్ అనే నేను అని విజయ్ పలుకగానే ఆ దంపతుల ఆనందానికి అవధుల్లేకపోయాయి. కాసేపు ఇరువురూ కళ్లు మూసుకుని ధ్యానం చేశారు. తర్వాత విజయ్ ప్రసంగిస్తూ.. తాను సాధారణమైన సినీ అసిస్టెంట్ డైరెక్టర్ కుటుంబం నుండి వచ్చానని అన్నప్పుడు కూడా ఆ దంపతులు ఉద్వేగానికి గురయ్యారు.

రెండేళ్ల తర్వాత యోగి క్యాబినెట్ విస్తరణ..

భూపేంద్ర చౌదరి, మనోజ్ పాండేకు చోటు

లక్నో: మీడియా టుడే

ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న మంత్రివర్గ విస్తరణను ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆదివారంనాడు చేపట్టారు. ఆరుగురు కొత్త మంత్రులను తన క్యాబినెట్‌లోకి తీసుకున్నారు. లక్నోలోని జన్‌భవన్‌లో జరిగిన కార్యక్రమంలో కొత్త మంత్రుల చేత గవర్నర్ అనందిబెన్ పటేల్ ప్రమాణస్వీకారం చేయించారు. ఉత్తరప్రదేశ్ బీజేపీ మాజీ అధ్యక్షుడు భూపేంద్ర సింగ్ చౌదరి, బీజేపీ నేత మనోజ్ కుమార్ పాండేలు యోగి క్యాబినెట్‌లో కొత్తగా చేరారు. మనోజ్ పాండే ఇటీవలే సమాజ్‌వాదీ పార్టీ నుంచి బీజేపీలో చేరారు. కృష్ణ పాశ్వాన్, సురేంద్ర దిలేర్, హన్సరాజ్ విశ్వకర్మ, కైలాష్ సింగ్ రాజ్‌పుత్ సైతం మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. వీరితో పాటు అజిత్ సింగ్ పాల్, సోమేంద్ర తోమర్‌లకు పదోన్నతి కల్పించారు. స్వతంత్ర హోదా కలిగిన సహాయ మంత్రులుగా వీరిని నియమించారు. యోగి 2.0 ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రివర్గ విస్తరణ చేపట్టడం ఇది రెండోసారి. మార్చి 2024లో మొదటిసారి మంత్రివర్గ విస్తరణ జరిపారు. 2027లో ఉత్తరప్రదేశ్ అసెంబ్లీకి ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో తాజాగా మరోసారి మంత్రివర్గ విస్తరణను యోగి ఆదిత్యనాథ్ చేపట్టడం ప్రాధాన్యం సంతరించుకుంది.

రైతు-కూలీ సమస్యలపై రాజీ లేకుండా పోరాడుదాం



మీడియా టుడే గరిడేపల్లిమే10:
వెలిదండ గ్రామంలో అఖిల భారత రైతు కూలీ సంఘం(ఏఐకేఎంఎస్) గ్రామ మహాసభ జరిపి నూతనకమిటీని ఎన్ను కోవడం జరిగింది.ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సం ఘం డివిజన్ అధ్యక్షుడు మేకల కనకారావు పాల్గొని మాట్లాడుతూ రైతాంగం మరియు కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలపై రైతు కూలీ సంఘం ఉద్యమిస్తుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబించే రైతాంగం వ్యతిరేక విధానాలపై రైతులకు ఎరువులు, విత్తనాలు, సబ్సిడీపై సకాలంలో అందించాలని, పండించిన పంటలకు మద్దతు ధర కల్పించాలని, పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని ఇలా ఎన్నో కార్యక్రమాల లో ఈ గ్రామం నుండి రైతు కూలీ సంఘం జెండా కింద నిర్వహించిన పోరాటాలలో ముందు బాగానే నిలబడ్డారని అన్నారు. ముఖ్యంగా మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతాంగానికి నష్టం కలిగించే మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాల్లో సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపుని అందుకొని అమలు చేయడంలో కూడా ఈ గ్రామం నుండి అనేక కార్యక్రమాలు నిర్వహించామని తెలియజేశారు. నేడు రైతాంగానికి నష్టం కలిగించే స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం, నూతన విత్తన బిల్లు, గ్రామీణ కూలీలకు ఉపాధి కల్పించే ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసే కుట్రలో భాగంగానే కేంద్రం రాష్ట్రాలపై భారం వేసి తప్పుకునే పద్ధతుల పైన,కాంగ్రెస్ రైతు కూలీలకు ఇచ్చిన హామీల అమలుకోసం రైతులు, కూలీలు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని తెలియజేశారు.అనంతరంఅఖిల భారత రైతు కూలీ సంఘం గ్రామ నూతన కార్యవర్గాన్ని 9 మందితో వేయడం జరిగింది. అధ్యక్షుడిగా చనగాని పెద్ద సాంబయ్య, కార్యదర్శిగా చింతమల్ల అంజయ్య, సభ్యులుగా గండు మల్లయ్య,వల్లపు దాసు లచ్చయ్య, చనగాని పర్వతాలు, అలవాల శ్రీను, గండు సైదులు, చామకూరి వెంకటయ్య, కారంగుల బ్రహ్మయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో మా శెట్టి అంజయ్య, కామల్ల శ్రీను, చనగాని నారాయణ, లక్ష్మయ్య, గండు నాగేష్, పోటుశ్రీహరి, తాళ్లూరి సూర్యం, పోటు మంగమ్మ,వీసాల బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

పూర్వపు విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం

-32 ఏండ్లు తరువాత అపూర్వ కలయిక - అలనాటి మధురను భూతులను గుర్తుచేసుకున్న వైనం

-అనాటి ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

మీడియా టుడే గరిడేపల్లి మే10:
గరిడేపల్లి మండలం కీతవారి గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1993 – 94 లో పదో తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు 32 ఏళ్ల తర్వాత అంతర్జాతీయ మాతృ దినోత్సవం సందర్భంగా ఎక్కడేక్కడో వివిధ హోదాలో స్థిరపడిన పూర్వపు విద్యార్థులు అంతా ఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో కలుసుకున్నారు. 32 ఏళ్ల తరువాత కలుసుకొని అలనాటి మధురాను భూతులను గుర్తు చేసుకున్నారు.తమకు విద్య నేర్పిన గురువులకు ప్రత్యేకంగా ఆహ్వానించి ఘన సన్మానం చేశారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి సర్వేపల్లి రాధాకృష్ణ, చదువుల తల్లి సరస్వతి మాత చిత్ర పటాలకు పూజలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులు ఒకరినొకరు తమ జీవిత అనుభవాలు, పాఠశాల స్థాయి నాటి జ్ఞాపకాలను వేదిక నుంచి పంచుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడారు. తమ పిల్లలకు సంస్కృతి సంప్రదాయాలను నేర్పించాలన్నారు. ఎన్ని అవరోధాలు వచ్చినా చదువు విషయంలో ఎవరు కూడా వెనకడుగు వేయవద్దన్నారు. చదివే అన్నింటికీ మూలాధారమని పేర్కొన్నారు. గురువులకి తమ శిష్యులు ఉన్నత స్థాయిలో ఉన్నప్పుడే గురువులకు అసలైన విలువ ఇచ్చినట్టు అని అభివర్ణించారు. తమ విద్యార్థులు అన్ని రంగాల్లో ఉన్నత స్థాయిలో ఉండడం గర్వించదగ్గ విషయం



అన్నారు.మనం మన పిల్లలను ఎంత మంచిగా సూసుకుంటున్నామో మనకు జన్మనిచ్చి సమాజంలో ఒక ఉన్నత మైన స్థానంలో నిలిపిన మన తల్లిదండ్రులను కూడా అంతకంటే మంచిగా సూసుకోవాలని ఉపాధ్యాయులు పూర్వపు విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అలనాటి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అచ్చయ్య, భవాని ,వెంకటేశ్వర్లు,సైదా చారి,సైదులు పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు.

సమ్మర్ క్యాంపు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

మండల విద్యాధికారి నాచారం మధుమోహన్



మెదక్ జిల్లా (మీడియా టుడే)
మే 10
కలెక్టర్ మరియు డీఈఓ ఆదేశాల మేరకు భాగంగా తేదీ 11.05.2026 నుండి 17.05.2026 వరకు సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి తెలిపారు.వేసవిలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపు రేపు ఉదయం 8 గంటలకు ప్రామీఎ=×ప్రానూ కూచన్ పల్లి పాఠశాలలో సమ్మర్ క్యాంప్ ప్రారంభం అవుతుంది అని స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, హవేలీ ఘనపూర్ మండల విద్యాధికారి నాచారం మాధుమోహన్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు.కావున తల్లిదండ్రులందరూ మీ పిల్లల్ని సమ్మర్ క్యాంపుకి పంపించి కార్యక్రమాలను విజయవంతం చేయగలరు.. అని ఆయన అన్నారు.కంప్యూటర్ క్లాస్,డ్యాన్స్ క్లాస్, క్విజ్,గేమ్స్,డ్రాయిర్ నేర్పబడును అని ఆయన తెలిపారు తెలిపారు.మధుమోహన్ మాట్లాడుతూ. .విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాన్నీ వెలికితీసి తీసి,వ్యక్తి వికాసాన్ని పెంపొందించుటకు సమ్మర్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు, విద్యార్థులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకొని తమలో దాగి ఉన్న ప్రతిభను చూపాలన్నారు.ఇలాంటి క్యాంపులు నిర్వహణ వలన విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించి, మానసిక ప్రశాంతత కోసం ఎంతో ఉపయోగపడతాయన్నారు.రేపటి నుండి ప్రారంభం కానున్న సమ్మర్ క్యాంపులకు కేవలం పాఠశాల విద్యార్థులు కాకుండా వేరే ఇతర పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు కూడా పాల్గొనవచ్చని ఆయన విద్యార్థులను కోరారు.

మోడీ బహిరంగ సభ కోసం బిజెపి శ్రేణుల పయనం

ఓబీసీ మోర్చా మెదక్ జిల్లా అధ్యక్షుడు గడ్డం కాశీనాథ్

మెదక్ జిల్లా (మీడియా టుడే) మే 10
నరేంద్ర మోడీ భారతదేశాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్తున్న భారత ప్రతినిధిగా.... ముందుకు తీసుకెళ్తున్న తరుణంలోపశ్చిమ బెంగాల్లో అరాచక పాలనను అంతమొందించి... తెలంగాణకు తొలిసారి విచ్చేస్తున్న సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి జాతికి అంకితం చేస్తూ తెలంగాణకు విచ్చేస్తున్న శుభ సందర్భంగా బహిరంగ సభకు మెదక్ అసెంబ్లీ, మెదక్ పట్టణం నుండి వందలాది వాహనాలు వేలాది కార్యకర్తలు స్వచందముగా బయలుదేరారు.. సబ్కా సాత్ సబ్కా వికాస్ నినాదమే విధానంగా కుల,మతాలకతీతంగా ప్రాంతాలకతీతంగా ప్రధాని మోడీ 140 కోట్ల భారతీయుల అభివృద్ధి కోసం పాటుపడుతున్నారు.. ఈ దేశ సమైక్యతకు స్ఫూర్తికి పెద్దపీట వేస్తూ తెలంగాణను సమగ్ర అభివృద్ధి కోసం దాదాపు 13 లక్షల కోట్ల రూపాయలను విడుదల చేస్తున్నట్లు గడ్డం కాశీనాథ్ తెలిపారు.రాష్ట్రంలో జాతీయ రహదారులు విస్తరిస్తూ కొత్త రైల్వే లైన్ కోసం,రైల్వేస్టేషన్ల ఆధీకరణ ప్రతిష్టాత్మక చేపడుతున్నారు.. విద్యాసంస్థలు ఏర్పడడానికి వైద్యరంగంలో మౌలిక వసతులు పెంచి ఉద్యోగ సృష్టి ఉపాధి కల్పన సంక్షేమ పథకాల కోసం భారతీయ జనతా పార్టీ అనుక్షణం కంకణ బద్ధులై ఉంటుందనీ అన్నారు. తెలంగాణ అభివృద్ధి పట్ల అమితమైన నిబద్ధత తో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సముచిత స్థానాన్ని తెలంగాణకు ఇచ్చి ఈ రాష్ట్ర గౌరవాన్ని ముందుకు



తీసుకెళ్తున్న తరుణంలో ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త నేడు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ వైపు వెళ్లడం జరుగుతుందనీ ఓబిసి మోర్చా మెదక్ జిల్లా అధ్యక్షుడు గడ్డం కాశీనాథ్ తెలిపారు.. అనంతరం బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లాల విజయ్, నాగరాజు,అల్లం మధు,సీనియర్ నాయకులు వాణిజ్య కన్వీనర్ మద్దూరి బిక్షపతి, విజయ్, పుల్లం చెరువు ప్రభాకర్ తదితరులు నాయకులు కార్యకర్తలతో కలిసి వెళ్లారు.

మధుర స్మృతుల సమ్మేళనం



మీడియా టుడే గరిడేపల్లి మే10:
మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కల్మలచెరువు నందు 2009 – 2010 ఎస్ఎస్సి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి సభాధ్యక్షులు ప్రస్తుత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిడుమర్తి వీరబాబు వహించారు. వారికి క్రమశిక్షణ, విద్యాభ్యాసం అందించిన అప్పటి ప్రధానోపాధ్యాయులు సిహెచ్ పూర్ణ చంద్రారెడ్డి , ఉపాధ్యాయులు ఏం బాలు , సిహెచ్ నరసయ్య , ఏలేటి వినోద్ కుమార్ , ఉపేందర్ , శ్రీదేవి , రెహానాబేగం మేడం ,పద్మజ మేడం ఇట్టి కార్యక్రమాలను ఉద్దేశించి ఆ రోజుల్లో విద్యార్థులతో గడిపిన మధురస్మృతులను స్మరించుకుంటూ విద్యార్థిని విద్యార్థులు వారిని పూలమాలలు శాలువులతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అల్లావుద్దీన్, గోపి, మురళి, నాగ శేఖర్, సునీత, విజిత, ప్రశాంతి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ శంకర్ నాయక్



మిర్యాలగూడ, మే 10 (మీడియా టుడే):
ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొత్తం 21 మంది లబ్ధిదారులకు 10 లక్షల 25 వేల రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందచేశారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్సీ తెలిపారు. ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా నిలుస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

2లక్ష 50 వేలు రూపాయలు LOC లెటర్ ను అందజేసిన ఎమ్మెల్యే



జోగులాంబ గద్వాల జిల్లా
మీడియా టుడే ప్రతినిధి మే 10)
గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు కె. టి దొడ్డి మండలం పరిధిలో సుల్తానాపురం గ్రామానికి చెందిన ఈ.సుశీల ఎ/శీ ఈ సిధాప్ప కు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 2లక్ష 50 వేలు రూపాయలు ఖాజ లెటర్ ను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు జరిగినది.ఈ కార్యక్రమంలో మజీ ఎంపీపీ విజయ్ మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మెన్ కౌన్సిలర్ బాబర్ కౌన్సిలర్ చంద్రశేఖర్ మాజీ కౌన్సిలర్ మురళి నాయకులు మల్లికార్జున్ శేఖర్ రెడ్డి గోపాల్ రెడ్డి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో రైతులు కన్నీళ్లు పెట్టుకుంటున్నా

రేవంత్ రెడ్డికి కనీస కనికరం లేదు

కాంగ్రెస్ వాళ్లే కలెక్టరేట్ల ముందు ధర్నాలు చేస్తున్నారంటే పరిస్థితి ఎంత దిగజారిందో అర్థం చేసుకోవచ్చు.

చేగుంట మండలం కర్ణాల్పల్లి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన మాజీ మంత్రి హరీశ్ రావు.

వడ్ల కొనుగోళ్లపై ముఖ్యమంత్రికి, మంత్రులకు అసలు పట్టింపే లేదు.

సివిల్ సప్లైస్ కార్పొరేషన్ అవినీతి వల్లే రైతులు బలైపోతున్నారు.

మెదక్ జిల్లా (మీడియా టుడే) మే 10
మెదక్ జిల్లా చేగుంట మండలం కర్ణాల్పల్లిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు సందర్శించారు. ఆయనతో పాటు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి , మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో రోజుల తరబడి పడిగాపులు కాస్తున్న రైతుల కష్టాలను, వానలకు తడిసిన వడ్లను పరిశీలించిన హరీశ్ రావు .ప్రభుత్వ నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూరేవంత్ రెడ్డి ప్రభుత్వం వడ్ల కొనుగోలు విషయంలో దారుణంగా ఫెయిల్ అయ్యింది. రాష్ట్రంలో రైతుల పరిస్థితి చాలా దయనీయంగా మారింది.కర్ణాల్పల్లిలో కొనుగోలు కేంద్రం ప్రారంభించి 25 రోజులైంది. ఇప్పటివరకు కేవలం రెండే లారీలు వచ్చాయి.పది రోజులకు ఒక లారీ వస్తే ఈ వడ్లన్నీ ఎప్పుడు కొనాలి? అని రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షాలకు వడ్లు తడిసి, మళ్లీ ఆరబెట్టినా కొనలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉంది.రాష్ట్రవ్యాప్తంగా ఏ గ్రామానికి పోయినా రైతులు కల్లాల్లో కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. రేవంత్ రెడ్డి ఇంతవరకు వడ్ల కొనుగోళ్లపై ఒక్క రోజైనా కలెక్టర్ల కాన్ఫరెన్స్ పెట్టారా? మీ మంత్రులతో ఒక్క మీటింగ్ అయినా చేశారా?మీకు ఢిల్లీకి పోవడం, హైదరాబాద్ కు రావడం తప్ప వేరే పనే లేదా? ఢిల్లీకి వెళ్లి కప్పం కట్టడం తప్ప.. రాష్ట్రంలో 70 లక్షల మంది రైతుల కష్టాలు ముఖ్యమంత్రికి, మంత్రులకు పట్టవా అని ప్రశ్నించారు.మెదక్ జిల్లాలో ఇప్పటివరకు ఏ ఒక్క మంత్రి అయినా వడ్ల కొనుగోళ్లపై సమీక్ష చేశారా?ఈ ప్రభుత్వానికి రైతులంటే లెక్క లేదు, పట్టింపు లేదు, చిన్నచూపు ఉన్నందు వల్లే ఈ దుస్థితి దాపురించింది. ఏసీ రూముల్లో కూర్చుని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అబద్ధాలు చెబుతున్నారు. ఆయన ఒకసారి పోలీసులను పక్కనపెట్టి రాష్ట్రంలో

కొనుగోలు కేంద్రాలు తిరిగితే రైతుల కన్నీళ్లు, కష్టాలు ఏంటో అర్థమవుతాయి. అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆ పార్టీ సర్పంచులే ఇవాళ వడ్లు కొనాలని కలెక్టరేట్ల ముందు ధర్నాలు చేస్తున్నారు. అంటే మీ ప్రభుత్వ పరిస్థితి ఎంత దయనీయంగా, దారుణంగా తయారైందో ఒకసారి అర్థం చేసుకోవాలి.ప్రతిపక్ష నాయకులు సోషల్ మీడియాలో ట్వీట్లు చేస్తే కేసులు పెట్టి అరెస్టులు చేస్తున్న ముఖ్యమంత్రికి రైతుల బాధల గురించి ఇంటెలిజెన్స్, పోలీసులు నివేదికలు ఇవ్వడం లేదా అని అన్నారు.మక్కలు, శనగలు, సన్ ఫ్లవర్ అమ్మిన రైతులకు ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా వేయలేదు. జొన్నల కొనుగోలు కేంద్రాలు ఇంకా ప్రారంభమే కాలేదు. 35 రోజుల నుంచి సన్ ఫ్లవర్ కొనుగోళ్లు ఆగిపోయాయి. కుప్పల కింద ఆ పంటకు చెదలు పడుతున్నా ప్రభుత్వానికి కనికరం లేదు.సివిల్ సప్లైస్ కార్పొరేషన్ లో జరిగిన అవినీతి వల్లే నేడు అది దివాలా తీసింది. ఆ సంస్థ చ్యూ కావడంతో బ్యాంకులు అప్పులివ్వడం లేదు. దాంతో దొడ్డిదారిన కోఆపరేటివ్ బ్యాంకు నుంచి మార్క్ ఫెడ్ కు, అక్కడి నుంచి సివిల్ సప్లైస్ కు డబ్బులు మళ్లించారు. మీ అవినీతి, తప్పులకు రైతులను బలిచేస్తున్నారు.రేషన్ షాపుల్లో ఏళ్ల తరబడి నిల్వ ఉన్న సుమారు రూ. 500 కోట్ల విలువైన దొడ్డు బియ్యం పురుగులు పట్టి ముక్కిపోయాయి. వాటిని అమ్మి రికవరీ చేయాలన్న కనీస సోయి, బాధ్యత కూడా ఈ ప్రభుత్వానికి లేదు.ముఖ్యంగా చేగుంట మండలంలోని 10 గ్రామాల్లో వడగండ్ల వాన వల్ల పంటలకు తీవ్ర నష్టం జరిగింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక వరుసగా మూడు యాసంగి సీజన్లలో రైతులు నష్టపోతూనే ఉన్నారు.ప్రభుత్వం తక్షణమే మేల్కొని లారీలు పంపించి, కాంటాలు పెట్టి వడ్లు కొనాలి. లేదంటే రైతుల పక్షాన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నాయకులం అంతా కలెక్టరేట్లను ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయాలి

మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి



మెదక్ జిల్లా (మీడియా టుడే) మే 10

బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదైన నేపథ్యంలో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌ను వెంటనే కేంద్ర మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ.. మదర్స్ డే రోజున హైదరాబాద్‌కు వస్తున్న ప్రధాని మోదీ, మహిళలపై జరుగుతున్న అన్యాయాలపై సమాధానం చెప్పాలని అన్నారు. మోదీ ప్రసంగం ప్రారంభించక ముందే బండి సంజయ్‌ను పదవి నుంచి తొలగించాలని, లేనిపక్షంలో ప్రజలు ప్రధాని మాటలను పట్టించుకోరని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, రేవంత్ రెడ్డి హోంమంత్రిగా పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. ఒక మైనర్ బాలిక ఎఫ్ఐఆర్ నమోదు కోసం గంటల తరబడి పోలీస్ స్టేషన్‌లో వేచి ఉండాల్సి రావడం పోలీసుల వైఫల్యానికి నిదర్శనమన్నారు. మహిళా రిజర్వేషన్ల బిల్లుపై పార్లమెంట్‌లో గొప్పలు చెప్పుకున్న ప్రధాని మోదీ, మహిళలపై జరుగుతున్న నేరాల విషయంలో మాత్రం మౌనం వహిస్తున్నారని విమర్శించారు. బండి సంజయ్ కుమారుడిపై ఆరోపణలు ఉన్నప్పటికీ చర్యలు తీసుకోకపోవడం వల్ల కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కు రాజకీయాలు బయటపడ్డాయని అన్నారు. బాధిత బాలికకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపు తప్పాయని విమర్శించారు. బండి సంజయ్ కుమారుడిని వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణకు ఉపయోగపడే ఒక్క మాట కూడా బండి సంజయ్ మాట్లాడలేదని, రేవంత్ రెడ్డి ఆయనను కాపాడుతున్నారని ఆరోపించారు. తెలంగాణపై ప్రధాని మోదీకి ప్రేమ లేదని, విభజన హామీలు ఇంకా అమలు కాలేదని విమర్శించారు.

గాంధీభవన్ బాలరాజ్‌కు రాష్ట్ర స్థాయి గుర్తింపు

భట్రాజ్ కోఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మన్‌గా నియామకం

కాంగ్రెస్‌కు అంకితభావంతో పనిచేసిన నేతకు పదవి



హైదరాబాద్, మే 10 (మీడియా టుడే ప్రతినిధి):

కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో ఏళ్లుగా అంకితభావంతో పనిచేసిన గాంధీభవన్ చక్ర హరి బాలరాజును తెలంగాణ ప్రభుత్వం భట్రాజ్ కోఆపరేటివ్ సొసైటీ ఫెడరేషన్ చైర్మన్‌గా నియమించింది. ఈ నియామకం భట్రాజ్ సమాజానికి గర్వకారణమని తెలంగాణ జర్నలిస్టు సంఘాల జేఏసీ రాష్ట్ర కో-కన్వీనర్ ఓంకారం కీర్తి సంతోష్ రాజ్ పేర్కొన్నారు. పార్టీ కష్టసుఖాల్లో ఎప్పుడూ కాంగ్రెస్ జెండాను వదలకుండా పనిచేసిన కార్యకర్తగా బాలరాజ్ ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ కార్యకర్తల్లో "గాంధీభవన్ బాలరాజ్"గా గుర్తింపు సంపాదించుకున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆశీర్వాదాలతో ఈ పదవి దక్కడం పార్టీ కష్టపడిన కార్యకర్తలకు కాంగ్రెస్ ఇచ్చే గౌరవానికి నిదర్శనమని అన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు భట్రాజ్ సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

మానేపల్లిలో నిరుపేద ఆడపడుచుకు పుస్తెమట్టెల పంపిణీ

మెదక్ జిల్లా వెల్దుర్తి మండల వ్యాప్తంగా

20 మంది యువతులకు సాయం రంగి కృష్ణ



మెదక్ జిల్లా(మీడియా టుడే) మే 10

మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం మానేపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి సర్పంచుల ఫోరం మరోసారి అండగా నిలిచింది. పేదింటి ఆడపడుచు వివాహానికి ఆర్థిక చేయూతనందించి మానవత్వాన్ని చాటుకుంది. గ్రామానికి చెందిన ముదిరాజ్ కులం కిషన్, పోచమ్మ దంపతుల కుమార్తె సౌందర్య వివాహం సందర్భంగా వెల్దుర్తి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రంగి కృష్ణ చేతుల మీదుగా పుస్తెమట్టెలు అందజేశారు. పెళ్లి ఖర్చులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబానికి ఈ సహాయం అందడంతో తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రంగి కృష్ణ మాట్లాడుతూ.. ప్రజాసేవే లక్ష్యంగా పని చేస్తున్నాం. ఇప్పటివరకు మండల వ్యాప్తంగా 16 నుంచి 20 మంది నిరుపేద యువతుల వివాహాలకు పుస్తెమట్టెలు పంపిణీ చేశాం. రానున్న రోజుల్లో కూడా పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు నా వంతు సహాయం కొనసాగిస్తాను అని స్పష్టం చేశారు. పేద కుటుంబానికి అండగా నిలిచిన రంగి కృష్ణను గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ బంధుమిత్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పెరిక (పురిగిరి క్షత్రియ)సంఘం కార్పొరేషన్ చైర్మన్ గా దొంగరి. వెంకటేశ్వర్లు



చిలుకూరు :- ఏప్రిల్ 10
(మీడియా టుడే)

తెలంగాణ రాష్ట్ర పెరిక కుల కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్నికైనటువంటి దొంగరి వెంకటేశ్వర్లు (డి వి)కి పెరిక కుల సంఘస్తులు, నాయకులు,పెద్దలు మరియు ఉద్యోగులు చైర్మన్ కి శుభాకాంక్షలు తెలియపరిచారు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పెరిక సామాజిక వర్గాన్ని అభివృద్ధి పరచడం కోసం అహర్నిశలు కష్టపడతానని వెనుకబడిన వారిని అభివృద్ధి పథంలో నడిపించుటకు నేను కృషి చేస్తానని దొంగరి వెంకటేశ్వర్లు తెలియపరిచారు ప్రభుత్వ సలహా సూచనలు తీసుకుంటూ పెరిక కార్పొరేషన్ లో ఎన్నో మార్పులు అభివృద్ధి పనులు చేస్తానని ఆయన తెలియపరిచారు ఈ సందర్భంలో ఆయనకు శుభాకాంక్షలు తెలియపరచినటువంటి పెరిక సామాజిక వర్గ నాయకులు గన్నా అశోక్,పాయిలి .వెంకటేశ్వర్లు, సుంకర. సూరయ్య, పాయిలి.రమేష్ తదితరులు పాల్గొన్నారు

ప్రధాని బహిరంగ సభకు తరలివచ్చే జనం.. ప్రత్యేక బస్సులను జెండా ఊపి ప్రారంభించిన. రాష్ట్ర నాయకులు మల్లెబోయిన అంజి యాదవ్.



కోదాడ, మే 10(మీడియా టుడే)-:

హైదరాబాదులోని సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో బిజెపి ప్రతిష్టత్మకంగా నిర్వహించే భారీ బహిరంగ సభకు ఆదివారం మునగాల మండల కేంద్రంలో పార్టీ జెండా ఊపి ప్రారంభించిన బీజేపీ రాష్ట్ర నాయకులు మల్లెబోయిన అంజి యాదవ్. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి వంగవీటి శ్రీనివాసరావు, సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు మల్లెబోయిన వెంకటేష్ బాబు, బీజేపీ సీనియర్ నాయకులు బొలిశెట్టి కృష్ణయ్య, మైలార్ శెట్టి నాగేశ్వర రావు మునగాల మండలం బీజేపీ అధ్యక్షుడు, పారెల్లి మహేష్ చిలుకూరు మండల బీజేపీ అధ్యక్షులు, చింతకుంట్ల సతీష్ అనంతగిరి మండల బీజేపీ అధ్యక్షులు తదితరులు నాయకులు పార్టీ కార్యకర్తలు, యువకులు పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

ఎర్రవల్లి గ్రామానికి వైకుంఠ రథం అందజేత

సొంత ఊరిపై మమకారంచాటుకున్న రుక్మన్న గారి ఫ్యామిలీ

మర్కుకు మే 10 (మీడియా టుడే)

మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామంలో కీర్తిశేషులు రుక్మన్నగారి.లక్ష్మమ్మ వెంకట్రాంరెడ్డిగార్ల పవిత్ర జ్ఞాపకార్థం, వారి కుటుంబ సభ్యులుఎర్రవల్లి గ్రామం మరియు పరిసర ప్రాంత ప్రజల సేవార్థం తమ సొంత ఖర్చులతో వైకుంఠ రథాన్ని సమకూర్చి, ఈరోజు ఎర్రవల్లి గ్రామపంచాయతీకి అందజేయడం జరిగింది. అనంతరం గ్రామ సర్పంచ్ కవిత రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూఈ మహత్తర దానం గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తూ, వారి సేవా భావానికి నిదర్శనంగా చిరస్థాయిగా నిలిచిపోతుంది.వారి ఆత్మలకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, ఈ గొప్ప కార్యాన్ని చేపట్టిన కుటుంబ సభ్యులకు ఎర్రవల్లి గ్రామపంచాయతీ తరపున హృదయపూర్వక అభినందనలు తెలిపారు.అదేవిధంగా ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు రుక్మన్న గారి సుధాకర్ రెడ్డి, విజయ్ సేనా రెడ్డి, రంగారెడ్డి, ఇటిక్యాల లక్ష్మారెడ్డి గ్రామ పెద్దలు ప్రభాకర్ రెడ్డి కృష్ణారెడ్డి మాజీ సర్పంచ్ భాగ్య బిక్షపతి, మాజీ ఎంపీటీసీ ధనలక్ష్మి కృష్ణ, ఫ్యాక్స్ చైర్మన్ కమ్మరి బాలరాజు, మాజీ ఉప సర్పంచ్ ఇటమైన కనకయ్య మరియు గ్రామ యువకులు శ్రీశైలం, చింతకాయల స్వామి, కుంట సత్యం,వెంకటేష్, చిన్న రెడ్డి, నవీన్ రెడ్డి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



మృత్యుఒడికి కర్లపల్లిలో తండ్రీకొడుకుల విషాదాంతం



ములుగు జిల్లా కర్లపల్లి మే 10(మీడియా టుడే)

ములుగు జిల్లా: గోవిందరావుపేట మండలం కర్లపల్లి గ్రామంలో ఒక మూగజీవి ప్రాణాన్ని కాపాడాలనే మానవత్వం, చివరకు తండ్రీకొడుకులను బలితీసుకుంది. శనివారం జరిగిన ఈ ఘటనతో గ్రామం మొత్తం కన్నీరుమున్నీరవుతోంది. అసలేం జరిగింది? కర్లపల్లికి చెందిన రైతు రసపుత్ రాజు (41) పెంచుకుంటున్న లేగదూడ ప్రమాదవశాత్తు వారి ఇంటి ఆవరణలోని సుమారు 35 అడుగుల లోతున్న బావిలో పడిపోయింది. కళ్లముందే ప్రాణాపాయంలో ఉన్న దూడను చూసి చలించిపోయిన రాజు, ఎలాగైనా దాన్ని రక్షించాలని నిర్ణయించుకుని బావిలోకి దిగాడు. బావి లోపలికి వెళ్లిన రాజు ఎంతో శ్రమించి ఆ దూడకు తాడు కట్టగా, పైన ఉన్న ఆయన కుమారుడు రసపుత్ పవన్ (23) దానిని క్షేమంగా పైకి లాగాడు. దూడ ప్రాణం దక్కిందన్న సంతోషం నిలవకముందే విషాదం మొదలైంది. బావిలో ఆక్సిజన్ అందకపోవడంతో రాజు అపస్మారక స్థితిలోకి వెళ్లారు. తండ్రి ఇబ్బంది పడటం గమనించిన కుమారుడు పవన్, ఏమాత్రం ఆలోచించకుండా ఆయన్ని కాపాడేందుకు బావిలోకి దిగాడు. అయితే, లోపల పేరుకుపోయిన విషవాయువుల కారణంగా ఇద్దరూ ఊపిరి ఆడక బావిలోనే ప్రాణాలు కోల్పోయారు. గ్రామంలో విషాదఛాయలు: పవన్ ఇటీవల తపాలా శాఖలో ఉద్యోగం సంపాదించి కుటుంబానికి చేదోడుగా మారుతున్న సమయంలో ఈ ప్రమాదం జరగడం అందరినీ కలిచివేసింది. ఈ విషయం తెలుసుకున్న దీ=నా ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న గారు ఆదివారం కర్లపల్లికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్థివ దేహాలకు పూలమాల వేసి నివాళులర్పించిన ఆయన, మృతుల కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

" అవంతి రన్ మారథాన్ " లో పాల్గొన్న ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి



కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 10 :

నడక, పరుగులతోనే ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవల్సిన అవసరం ఉందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన అవంతి రన్ మారథాన్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూంమారుతున్న కాలానికి అనుగుణంగా మన జీవన శైలిని మార్చుకోవాల్సిన అవసరం ఉందని, ఇందుకు నడక, పరుగులు ఎంతగానో దోహద పడతాయని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ముఖ్యంగా వ్యాయామాలపై దృష్టి పెట్టాలన్నారు. తమకు అనువైన వ్యాయామ పద్ధతులు అనుసరించాలని కోరారు. ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో నడవడం, పరుగెత్తడం అలవాటు చేసుకోవాలన్నారు. ఫిట్నెస్ పై ప్రజల్లో అవగాహనను పెంపొందించాలనే ఉద్దేశంతో 'అవంతి రన్ మారథాన్' నిర్వహించడం సంతోషకరమంటూ నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు. అవంతి రన్ మారథాన్ కార్యక్రమం ఉల్లాసంగా,ఉత్సాహంగా కొనసాగింది. ఈ రన్‌లో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, నిర్వాహకులు జగన్మోహన్ రెడ్డి,,కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్మెర రవీందర్ రెడ్డి, ధ్యావ శ్రీనివాసరెడ్డి తోపాటు విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

ఎంత స్థాయికి వెళ్లినా అమ్మ ముందు చిన్న పిల్లలమే

తల్లి ఆశీస్సులు ఉంటే ఏ కష్టం అయినా దాటేయొచ్చు

అమ్మ ఒడిలో దొరికే ప్రేమ జీవితాంతం మరచిపోలేం

మాతృదినోత్సవం సందర్భంగా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు

మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్



మెదక్ జిల్లా (మీడియా టుడే) మే 10

ఎంత పెద్ద స్థాయికి వెళ్లినా అమ్మ ప్రేమ ముందు మాత్రం మనం చిన్నపిల్లలమే.. అమ్మ పలికే ఒక్క మాట జీవితానికి ధైర్యం ఇస్తుంది" అంటూ మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ మాతృదినోత్సవం ఒక ప్రకటనలో మాట్లాడారు. చిన్నప్పటి నుంచి తనను, తమ్ముడు, చెల్లిని తల్లి ఎంతో ప్రేమగా పెంచిందని గుర్తు చేసుకున్నారు. మా భవిష్యత్తు బాగుండాలని అమ్మ ఎన్నో కష్టాలు పడిందని, మేము బాగా చదువుకోవాలని రాత్రిళ్లు నిద్రపోకుండా మా దగ్గరే కూర్చుని చదువు చెప్పేదని, అనారోగ్యంగా ఉంటే రాత్రంతా మేల్కొని చూసుకునేదని, మా సంతోషమే తన ఆనందంగా భావించేది" అని పేర్కొన్నారు. తన తమ్ముడు ప్రస్తుతం అమెరికాలో స్థిరపడినా, తల్లి ప్రేమ మాత్రం ఎప్పటిలాగే అందరిపైనా ఒకేలా ఉంటుందని తెలిపారు. "ఇప్పటికీ ఫోన్ చేసి 'భోజనం చేశావా.. ఆరోగ్యం జాగ్రత్త' అని అడిగేది అమ్మే. ఎంత బిజీగా ఉన్నా అమ్మతో మాట్లాడితే మనసుకు ప్రశాంతత వస్తుంది" అని అన్నారు. పోలీస్ విధుల్లో ఎన్నో ఒత్తిడులు, సవాళ్లు ఎదురైనా తల్లి ధైర్యం చెప్పే మాటలు తనకు కొత్త ఉత్సాహాన్ని ఇస్తాయని చెప్పారు. "జీవితంలో ఎన్నో విజయాలు సాధించినా అమ్మ చేతితో పెట్టిన ముద్దలో ఉండే ఆనందం వేరు. తల్లి ఆశీస్సులు ఉంటే ఏ కష్టం అయినా దాటేయొచ్చు" అని ఎస్పీ పేర్కొన్నారు. తల్లిదండ్రులను ప్రేమగా చూసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రతి ఒక్కరూ తమ తల్లిదండ్రులతో ప్రతిరోజూ కొంత సమయం గడిపి వారి ప్రేమ, ఆప్యాయతలను పొందాలని జిల్లా ప్రజలకు ఎస్పీ సూచించారు. అలాగే ఎంతో మందికి విద్యాబుద్ధులు నేర్పి, ఉన్నత శిఖరాలకు చేర్చే ప్రతి తల్లి సమాజానికి ఆదర్శమని కొనియాడారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు

బిఆర్ఎస్ మాజీమండల పార్టీ అధ్యక్షులు కృష్ణా నాయక్

మీడియా టుడే గరిడేపల్లి మే10:

ఈరోజు గరిడేపల్లి మండల పరిధిలో ఉన్న సోమలతండ గ్రామానికి చెందిన గుగులోతు గోరియా నాయక్ కుమార్తె నాగేశ్వరి లకుపతి నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో మాజీమండల పార్టీ అధ్యక్షులు కృష్ణ నాయక్ మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి మాజీ సర్పంచ్ అంజయ్య పోతురాజు చంద్రయ్య గ్రామ శాఖ అధ్యక్షులు ఎల్గూరి సత్యనారాయణ రెడ్డి గుగులోతురాంబాబు నాయక్ శంకర్ నాయక్ రవీందర్ గుగులోతు చెన్ను నాయక్ సైదా నాయక్ శంకర్ నాయక్ నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.



ఖానాపూర్‌లో 800 ఏళ్ల పురాతన మట్టి కోట శివాలయం

విధ్వంసంపై బిఆర్ఎస్ ఆగ్రహం

"గుప్త నిధుల కోసమే ఆలయాన్ని కూల్చారా..?" అంటూ మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్‌రావు ప్రశ్న



వరంగల్ జిల్లా బ్యూరో మే 10,మీడియా టుడే.

ఖానాపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ అశోక్ నగర్ గ్రామంలో ఉన్న పురాతన మట్టి కోట శివాలయం విధ్వంసంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్‌రావు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట నర్సయ్య మాట్లాడుతూ, సుమారు 800 ఏళ్ల చారిత్రక నేపథ్యం కలిగిన శివాలయాన్ని ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం పేరుతో రాత్రికి రాత్రే కూల్చివేయడం వెనుక భారీ కుట్ర దాగి ఉందని ఆరోపించారు.బడి నిర్మాణం పేరుతో స్థానిక ఎమ్మెల్యే బినామీ కాంట్రాక్టర్ల ద్వారా టెండర్లు వేయించి, గుప్త నిధుల కోసం ఆలయాన్ని విధ్వంసం చేశారనే అనుమానాలు ప్రజల్లో బలంగా వ్యక్తమవుతున్నాయని అన్నారు. తెలంగాణ అస్తిత్వం గుడులను, విద్యాలయాలను కాపాడుకోవాలని చెబుతుంటే, అధికార కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం చారిత్రక దేవాలయాలను నేలమట్టం చేయడం బాధాకరమని విమర్శించారు.గతంలో కేసీఆర్ ప్రభుత్వ హయాంలో సైనిక్ స్కూల్ ప్రతిపాదన సమయంలో ఆర్కియాలజీ శాఖ ఈ ప్రాంతాన్ని చారిత్రక ప్రాధాన్యం ఉన్న స్థలంగా గుర్తించిందని గుర్తు చేశారు. అలాంటి శివాలయం నేడు అధికారులకు కనిపించకపోవడం విచారకరమని అన్నారు.శివాలయాన్ని కాపాడుతూ పక్కనే ప్రభుత్వ భూమిలో పాఠశాల నిర్మించే అవకాశం ఉన్నప్పటికీ, కావాలనే ఆలయ ప్రదేశాన్నే ఎంపిక చేయడం వెనుక స్థానిక ఎమ్మెల్యే కుట్ర దాగి ఉందని ఆరోపించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం ఆలస్యం కావడానికి ఎమ్మెల్యే, కలెక్టర్, ఆర్డీవో మరియు సంబంధిత ప్రభుత్వ అధికారులే బాధ్యులని పేర్కొన్నారు.కాకతీయుల చారిత్రక శిల్పకళా సంపదను, ఆధ్యాత్మిక వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించడం పాలకుల బాధ్యత అని, కానీ అధికారుల నిర్లక్ష్యంతో చరిత్రనే చెరిపివేసే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆలయ విధ్వంసానికి బాధ్యులైన కాంట్రాక్టర్, సహకరించిన అధికారులు మరియు ప్రజాప్రతినిధులపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.ఆర్కియాలజీ శాఖ స్వయంగా జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వెనుక రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయని ఆరోపించారు. అధికారుల మౌనం వల్ల విలువైన చారిత్రక సంపద దోపిడీకి గురైందనే అనుమానాలు ప్రజల్లో మరింత పెరుగుతున్నాయని అన్నారు.గుప్త నిధుల కోసమే తవ్వకాలు జరిగాయనే అనుమానాలపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి నిజాలు బయటపెట్టాలని, ప్రజలకు పూర్తి వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఖానాపురం సర్పంచ్ దాసరి రమేష్, సొసైటీ వైస్ చైర్మన్ దేవినేని వేణుకృష్ణ, ఉపసర్పంచ్ ఉప్పు రాజు, క్లస్టర్ బాధ్యులు మౌలానా, గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చిక అశోక్, యాకూబ్ పాషా, మాజీ ఉపసర్పంచ్ మేడిద కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షంతో అన్నదాత కంటతడి

బండారుపల్లిలో తడిసి ముద్దైన ధాన్యం

ములుగు మున్సిపాలిటీ (బండారుపల్లి) మే10(మీడియా టుడే)

ములుగు మున్సిపాలిటీ పరిధిలోని బండారుపల్లి గ్రామంలో ప్రకృతి కన్నెర్రజేసింది. శనివారం రాత్రి ఒక్కసారిగా కురిసిన వడగండ్ల వానకు కళ్లాల్లో ఆరబోసిన వడ్లు తడిసి ముద్దయ్యాయి. ఆరుగాలం శ్రమించి పండించిన పంట, చేతికి వచ్చే తరుణంలో ఇలా తడిసిపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నీటి పాలైన రైతన్న కష్టంరాత్రంతా కురిసిన భారీ వర్షానికి వడ్ల కుప్పలు నీట మునిగాయి. ఎండలో ఆరబోసి, విక్రయానికి సిద్ధం చేసిన ధాన్యం ఇప్పుడు తడిసి రంగు మారే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. పగలు ఎండకు ఎండి, రాత్రి వానకు తడిచిన ధాన్యం మొలకలు వచ్చే అవకాశం కూడా ఉందని వారు కన్నీరు మున్నీరవుతున్నారు.ప్రభుత్వానికి రైతుల విజ్ఞప్తి ఏడాది పొడవునా కష్టపడి పండించిన పంట ఇప్పుడు కళ్లముందే నాశనమవుతుంటే ఏం చేయాలో పాలుపోవడం లేదు అని బండారుపల్లి గ్రామ రైతులు ఆవేదన చెందుతున్నారు.



తమ కష్టం వృధా కాకుండా ఉండాలంటే, ప్రభుత్వం తక్షణమే స్పందించి, నిబంధనలను సడలించి తడిసిన ధాన్యాన్ని కూడా మద్దతు ధరకు కొనుగోలు చేయాలని వారు కోరుతున్నారు. తడిసిన వడ్లను తక్షణమే కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించాలి.ధాన్యం తరలింపులో జాప్యం లేకుండా త్వరగా మిల్లులకు పంపాలి.నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తగిన పరిహారం అందించి ఆదుకోవాలి.తమ గోడును ప్రభుత్వం, జిల్లా అధికారులు పట్టించుకుని, తమను ఈ కష్టం నుంచి గట్టెక్కించాలని బండారుపల్లి గ్రామస్థులు వేడుకుంటున్నారు.

రాష్ట్రంలో ఇంటర్మీడియట్ ప్రవేశాలు ఈ ఏడాది యథావిధిగా చేపట్టాలి - సీఎం రేవంత్ రెడ్డి

ఇంటర్మీడియట్ ను రద్దు చేసి చజదీూజు తరహాలో 11, 12 తరగతులు నిర్వహించాలి - తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్

బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, మే 10:




రాష్ట్రంలో ఇంటర్మీడియట్ ప్రవేశాలు ఈ ఏడాది యథావిధిగా చేపట్టాలని ముఖ్యమంత్రి శ్రీ ఏతీవఋుత్ష్ఠఖిుఅబఎబశ్రీుఖ గారు అధికారులను ఆదేశించారు. అడ్మిషన్లకు సమయం తక్కువగా ఉండడం, ఇంటర్మీడియట్‌ను పాఠశాల విద్యలో విలీనం చేసే ప్రక్రియకు పలు సాంకేతిక సమస్యలు అడ్డుగా ఉండడంతో విద్యార్థుల ప్రయోజనాలకు భంగం వాటిల్లకుండా వెంటనే ప్రవేశాల ప్రక్రియను చేపట్టాలని సూచించారు.ఇంటర్మీడియట్ ను రద్దు చేసి చజదీూజు తరహాలో 11, 12 తరగ ీతులు నిర్వహించాలని, ఫలితంగా డ్రాపౌట్స్ సంఖ్య గణనీయంగా తగ్గుతుందని తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది.సీబీఎస్ఈతో పాటు మెజారిటీ రాష్ట్రాలు 11, 12 తరగతుల విధానాన్ని అనుసరిస్తున్నాయి. మన రాష్ట్రంలో మాత్రం ఇంటర్మీడియట్ విద్య వేరుగా ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి వరకు చదివిన విద్యార్థుల్లో అత్యధికులు ఆ తర్వాత ఇంటర్మీడియట్‌కు వేరుగా ఉన్న కళాశాలల్లో చేరకుండా విద్యను నిలిపివేస్తున్నారు.ఈ నేపథ్యంలో చ×త్వతీఎవఎఱఖ్‌వ ను వేరుగా కాకుండా 11, 12 తరగతులుగా కొనసాగిం చాలని ముఖ్యమంత్రి గారు గతంలో అధికారులకు సూచించారు. ఇదే అంశాన్ని తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ సైతం తన నివేదికలో పేర్కొంది.ఇటీవల ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలు నిలిపివేస్తూ అధికారులు ప్రకటన విడుదల చేయడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుంచి ఆందోళన వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి ,తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు గారితో పాటు ఇతర ఉన్నతాధికారులతో సమీక్షించారు.విలీనంతో ముడిపడిన పలు సాంకేతిక సమస్యలను క్షుణ్ణంగా అధ్యయనం చేయాల్సి ఉన్నందున ఈ ప్రక్రియను తాత్కాలికంగా వాయిదా వేయాలని నిర్ణయించారు. విలీన ప్రక్రియకు సంబంధించి భాగస్వాములతో విస్తృతంగా సంప్రదింపులు నిర్వహించాలని ముఖ్యమంత్రి గారు అధికారులను ఆదేశించారు.ఈ అంశంపై తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీపై నియమించిన కమిటీ అధ్యయనం చేసి తన నివేదిక సమర్పించాలని సూచించారు. నివేదికపై శాసనసభలో చర్చించి తుది నిర్ణయం తీసుకుందామని ముఖ్యమంత్రి గారు స్పష్టం చేశారు.

ఖమ్మం టు గంధసిరి -గంధసిరి టు

ఖమ్మం బస్ సర్వీస్ ప్రారంభం


మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి



పందిళ్ళపల్లి, మత్కేపల్లి, వల్లపురం, గంధసిరి గ్రామ ప్రజల ఎన్నో ఏళ్ల కోరిక నెరవేరింది. తెలంగాణ రాష్ట్రఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు నేటి నుండి ఖమ్మం గంధసిరి, గంధసిరి టు ఖమ్మం మధ్య కొత్త తెలంగాణ ఆర్టీసీ బస్సు సర్వీస్ ప్రారంభం కానుంది. మార్గం: ఖమ్మం ? పందిళ్ళపల్లి ? మత్కేపల్లి ? వల్లపురం ? గంధసిరి.గంధసిరి ? వల్లపురం ? మత్కేపల్లి ? పందిళ్ళపల్లి ? ఖమ్మం.బస్సు సమయాలు: ఖమ్మం నుండి బయలుదేరు సమయం:ఉదయం 7:15 గంటలకుమధ్యాహ్నం 3:40 గంటలకు గంధసిరి నుండి ఖమ్మం బయలుదేరు సమయం:ఉదయం 8:30 గంటలకుసాయంత్రం 5:00 గంటలకుఈ సౌకర్యాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరుతున్నాము.ఎన్నో సంవత్సరాలుగా బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న మత్కేపల్లి, వల్లపురం గ్రామాలకు ఇప్పుడు ఆర్టీసీ బస్సు అందుబాటులోకి రావడంతో స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

గాలిపెల్లి పాడి రైతు కుమార్తె వివాహానికి పుస్తే మట్టెలు అందజేత

ఇల్లంతకుంట మండల రిపోర్టర్ :
మీడియా టుడే , మే 10




ఆదివారం రోజు గాలిపెల్లి గ్రామంలో పాడి రైతు కేశవని లత – ఆంజనేయులు దంపతుల కుమార్తె మానస వివాహం సందర్భంగా కరీంనగర్ డైరీ తరఫున పుస్తె మట్టేలను అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల డైరీ అధ్యక్షులు బద్దం రవీందర్ రెడ్డి , డైరెక్టర్లు బద్దం స్వామి రెడ్డి , తూర్పు ప్రభాకర్ రెడ్డి , మరియు రైతులు పాల్గొన్నారు

మోదీ భారీ సభకు ఉప్పల్ నుంచి బీజేపీ శ్రేణులను తరలించిన మర్నేని ఫణీంద్ర

ఉప్పల్ బీజేపీ అధ్యక్షుడు మర్నేని ఫణీంద్ర పిలుపుతో

మోదీ సభకు భారీగా తరలిన నాయకులు, కార్యకర్తలు

ఉప్పల్, మే 10 (మీడియా టుడే ప్రతినిధి):




భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారీ బహిరంగ సభకు ఉప్పల్ బీజేపీ అధ్యక్షుడు మర్నేని ఫణీంద్ర ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున బీజేపీ నాయకులు, కార్యకర్తలు సభ ప్రాంగణానికి తరలివెళ్లారు. ప్రధాని మోదీ సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులు నినాదాలతో ఉత్సాహంగా బయలుదేరాయి.ఈ సందర్భంగా మర్నేని ఫణీంద్ర మాట్లాడుతూ దేశ అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రధాని మోదీ నాయకత్వం ఎంతో కీలకమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.సభకు తరలివెళ్లిన నాయకులు, కార్యకర్తలు పార్టీ జెండాలతో సందడి చేస్తూ బీజేపీ పట్ల తమ అభిమానాన్ని చాటుకున్నారు.

బన్నాల గీత జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన బీఆర్ఎస్ నాయకులు

- చిల్కానగర్ -- బీరప్పగడ్డ డివిజన్ బీఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు

ఉప్పల్, మే 10 (మీడియా టుడే ప్రతినిధి):



చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ జన్మదిన వేడుకలను చిల్కానగర్, బీరప్పగడ్డ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బన్నాల గీతకు శాలువాతో సత్కారం చేసి పూల బొకే అందజేసి భారీ కేక్ కట్ చేయించారు. అనంతరం బాణాసంచా కాల్చుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో చిల్కానగర్, బీరప్పగడ్డ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.అనంతరం బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ తన జన్మదినాన్ని పురస్కరించుకొని పార్టీ కార్యాలయానికి వచ్చి శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

పోలేని గూడెంలో మాతృదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ముఖ్య అతిథిగా మీూా ఉత్తమ్ పద్మావతి

చిలుకూరు :- ఏప్రిల్ 10
(మీడియా టుడే)



తల్లులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికోదాడ నియోజకవర్గంలోని చిలుకూరు మండలం పోలేని గూడెంలో మాతృదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కేక్ కట్ చేసి తల్లులందరికీ మాతృదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తల్లి ప్రేమకు సాటి లేదని, ప్రతి కుటుంబానికి తల్లే బలమని పేర్కొన్నారు. మహిళల త్యాగాలు, సేవలు సమాజానికి ఆదర్శమని కొనియాడారు.ప్రపంచం లో ఎప్పుడు మహిళలు అమ్మతనాన్ని వద్దు అనుకుంటారో అప్పుడు సృష్టి ఆగిపోతుంది అని మహిళల పట్ల గౌరవాన్ని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన

మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :



తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదివారం జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. మధిర నుంచి కూసుమంచి వరకు జరిగిన పలు శుభకార్యక్రమాల్లో పాల్గొని జనంతో మమేకమయ్యారు. తొలుత మధిర పట్టణం జిలుగుమాడులో బోయిన శ్రీనివాసరావు – చిలక పున్నయ్యల పిల్లల వివాహ వేడుకకు హాజరైన మంత్రి, అనంతరం ఖమ్మం నగరంలోని శ్రీనివాసనగర్‌లో వేప అంజయ్య, సామల సత్యం కుమారుల వివాహాలకు, మామిళ్లగూడెంలో తూము అనిల్ కుమార్తె వివాహ వేడుకకు హాజరయ్యారు. దానవాయిగూడెంలో కొలిచలం గురునాధం కుమారుడి శుభకార్యానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. కైకొండాయిగూడెంలోని శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయ పునఃప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఖమ్మం ఎస్ ఆర్ హోమ్స్ లో దేవరపల్లి శ్రీనివాస రెడ్డి, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని సాయి ప్రభాత్ నగర్ లో నాగేంద్రప్రసాద్ నివాసాల్లో జరిగిన ఉప్పలమ్మ, మైసమ్మ తల్లి వేడుకల్లో పాల్గొన్నారు. ఖమ్మం రూరల్ మండలం తీర్థాలలో బానోత్ తేజా కుమార్తె వివాహానికి, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని రెడ్డిపల్లిలో పిట్టల గణపయ్య కుమారుడి పెళ్లికి, కేబీఆర్ నగర్‌లో షేక్ మోసిన్ ఖాన్ కుమారుడి రిసెప్షన్ వేడుకకు హాజరై పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. చివరగా కూసుమంచి మండలం పెరికసింగారంలో సంద్ర ఉపేందర్ కుమారుడి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయా ప్రాంతాల్లో మంత్రి పొంగులేటికి ప్రజలు, నాయకులు ఘనస్వాగతం పలికారు.

సమాచార హక్కు చట్టం నూతన కార్యవర్గం ఎన్నిక

నడిగూడెం, మే 10
(మీడియా టుడే):-



నడిగూడెం మండల కేంద్రంలో సమాచార హక్కు చట్టం నడిగూడెం మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది ఎన్నికైన వారిలో నడిగూడెం మండల అధ్యక్షులుగా గంటే పంగు విజయ్ ఉపాధ్యక్షులుగా నేలమర్రి మధు వర్కింగ్ ప్రెసిడెంట్ గా నెమ్మాది కాంతారావు టౌన్ ప్రెసిడెంట్ గా గంటే పంగు నాగరాజు మరియు టౌన్ వైస్ ప్రెసిడెంట్ గా దున్న సందీప్ సెక్రటరీగా మాతంగి సురేందర్ మరియు దాసరి శ్రీకాంత్ జాయింట్ సెక్రటరీగా శ్రీను జనరల్ సెక్రటరీగా మేకపోతుల లక్ష్మణ్ మరియు కన్నెబోయిన శ్రీను పొలిటికల్ కన్వీనర్ గా దున్న దినేష్ కుమార్ యూత్ కన్వీనర్ గా దున్న శ్రీకాంత్ మరియు సమద్ మరియు శ్రీరామ్ మీడియా కన్వీనర్ గా గంటే పంగు సైదులు కోఆర్డినేటర్స్ గా దాసరి నాగేశ్వరరావు మరియు లంజపల్లి రవి శిశురక్షణ కన్వీనర్ గా దున్న నాగరాజు విద్యార్థి కన్వీనర్ నవీన్ ను చేకూరు సాయి కమిటీ కన్వీనర్ గా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు నెమ్మాది రామారావు కోదాడ నియోజకవర్గం ఇన్చార్జి గడ్డం అంజి మరియు మునగాల మండల అధ్యక్షుడు ఆకారపు వసంత్ తదితరులు పాల్గొనడం జరిగింది

నరేంద్ర మోడీ సభకు తరలిన బిజెపి శ్రేణులు

అమీన్ పూర్, రామచంద్రాపురం ప్రతినిధి,
మీడియా టుడే, మే 10 :



పరెండ్ గ్రౌండ్ లో జరిగే నరేంద్ర మోడీ బహిరంగ సభకు బిరంగూడ డివిజన్ నుండి భారీ ఎత్తున భారత జనతా పార్టీ కార్యకర్తలతో, మహిళాతో బీరంగూడ డివిజన్ అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో పరేడ్ గ్రౌండ్ నరేంద్ర మోడీ బహిరంగ సభకు తరలి వెళ్లారు. రామచంద్రాపురంలో..ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హాజరుకానున్న భారీ సభకు రామచంద్రాపురం 268వ డివిజన్ బి జె పి అధ్యక్షులు యన్ నర్సింగ్ గౌడ్ ఆధ్వర్యంలో డివిజన్ బీజేపీ నాయకులు, బూత్ అధ్యక్షులు, మహిళా మోర్చా సభ్యులు, యువ మోర్చా కార్యకర్తలు భారీ సంఖ్యలో ఉత్సాహంగా రామచంద్రాపురం డివిజన్ బి జె పి కార్యాలయం నుండి గ్రౌండ్స్‌కు బయలుదేరారు

సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

బొల్లారం డివిజన్ కు రూ.18 కోట్ల నిధులు కేటాయించడంపై నాయకుల హర్షం

బొల్లారం / పటాన్ చెరు ప్రతినిధి,
మీడియా టుడే, మే 10 :

బొల్లారం డివిజన్ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం 18 కోట్లు నిధులు కేటాయించిన నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు వి.చంద్రారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ ఇమ్రాన్ ఆధ్వర్యంలో స్థానిక జ్యోతి థియేటర్ వద్ద పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులకు, పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ డివిజన్ ప్రజల తరఫున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. జై కాంగ్రెస్, జై జై కాంగ్రెస్ నినాదాలతో బొల్లారం దద్దరిల్లిపోయింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పి జైపాల్ రెడ్డి , వరప్రసాద్ రెడ్డి , భాశీర్ , నర్సింహా , రాజగోపాల్ , సంపత్ రెడ్డి , గోపాలమ్మ , చక్రపాణి , భాస్కర్ ,యువ నాయకులు వి. ప్రవీణ్ రెడ్డి , దేగాంబర్, నవీన్ ,తదితరులు పాల్గున్నారు.

ధాన్యం తూకాల్లో మోసాలను సహించం

-ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 10 : ధాన్యం తూకాల్లో మోసాలను సహించబోమని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. తూకాల్లో మోసాలకు పాల్పడుతున్నారని రైతుల నుంచి అందిన ఫిర్యాదుల మేరకు ఆదివారం తిమ్మాపూర్ మండలం రేణికుంటలోని ఓ ప్రైవేట్ రైస్ మిల్లును ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వరి ధాన్యం కొనుగోళ్ల తీరుపై రైస్ మిల్లు యజమాని అడిగి తెలుసుకున్నారు. తూకాల్లో మోసాలకు పాల్పడుతున్నట్టుగా రైతుల నుంచి వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో ఇక నుంచి ఆ విధానానికి స్వస్తి పలకాలని ఆయన స్పష్టం చేశారు. అన్లోడింగ్ లో తీవ్రమైన జాప్యం జరగడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ఈ దృష్ట్యా అన్ లోడింగ్ త్వరగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన మిల్లు యజమానిని , అధికారులను ఆదేశించారు.ఎమ్మెల్యే వెంట తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్, ఉపాధ్యక్షుడు తమ్మనవేని రాములు యాదవ్, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎలుక రాజు, నాయకులు బొంగోని వీరయ్య, ఎడ్ల సురేందర్ రెడ్డి, బుర్ర అంజయ్య, బొంగోని సురేష్, చెక్కబండ సత్యనారాయణ రెడ్డి తదితరులు ఉన్నారు.

పలు వివాహాలకు హాజరైన ఎమ్మెల్యే కవ్వంపల్లి

కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 10 : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదివారం నియోజకవర్గం పరిధిలో జరిగిన పలు వివాహ వేడుకలకు హాజరయ్యారు.

కరీంనగర్ లో...

కరీంనగర్ వాసర గార్డెన్ లో అలుగునూరు గ్రామానికి చెందిన మేకల భారతి కుమార్తె ఉమ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

రేణికుంటలో...

తిమ్మాపూర్ మండలం రేణికుంట టోల్ గేట్ సమీపంలో గల మన ఫామ్స్ లో జరిగిన గన్నేరువరం మండలం పారువెళ్ల గ్రామానికి చెందిన బద్దం హేమలత – అనంతరెడ్డి దంపతుల కుమారుడు కపిల్ రెడ్డి వివాహానికి హాజరయ్యారు.

బెజ్జంకి లో...

మండల కేంద్రంలోనిసీఎన్ హెచ్ ఏసీ కన్వెన్షన్ లో ఇల్లంతకుంట మండలం తిప్పాపూర్ గ్రామ సర్పంచ్ బొల్లవేణి మంజుల– రమేష్ యాదవ్ దంపతుల కుమారుడు అభిషేక్ యాదవ్ వివాహానికి డాక్టర్ సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదిస్తూ శు భాకాంక్షలు తెలిపారు.



కల్లెపల్లిలో...

బెజ్జంకి మండలం కల్లెపల్లి లోనిగణేష్ గార్డెన్ లో మున్సిపల్ కమిషనర్ వ్యక్తిగత కార్యదర్శి మనోజ్ సోదరుని రిసెప్షన్ కు హాజరయ్యారు.ఇల్లంతకుంటలో... మండల కేంద్రంలోనిశ్రీ రాజ రాజేశ్వర గార్డెన్ లో అనంతారం గ్రామానికి చెందిన చట్టి లక్ష్మి – వెంకట్ రాంరెడ్డి దంపతుల కుమారుడు సందీప్ రెడ్డి వివాహానికి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరవుతారు.

రేపాకలో...

ఓం ఫంక్షన్ హాల్ లో జరిగిన రేపాక గ్రామానికి చెందిన సరస్వతి – భూంరెడ్డి దంపతుల మనవరాలు లోహిత వివాహానికి ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

నేర్ధం భాస్కర్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

- కల్యాణపురి కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్, మే 10 (మీడియా టుడే ప్రతినిధి): చిలుకనగర్ డివిజన్ పరిధిలోని కల్యాణపురి కమ్యూనిటీ హాల్‌లో బీఆర్ఎస్ పార్టీ నాయకుడు నేర్ధం భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని, ముఖ్యంగా పేద మరియు మధ్యతరగతి ప్రజలకు ఆరోగ్య సేవలు చేరువవుతాయని అన్నారు. శిబిరంలో నిపుణులైన వైద్యులు ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు మరియు కళ్లజోళ్లు అందజేశారు. ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి మరిన్ని వైద్య శిబిరాలను నిర్వహించేందుకు తన వంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వైద్య సిబ్బంది, సేవా సంస్థ ప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణలో సిఎస్ డి.ఓ లదే ముఖ్య పాత్ర

నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు - సి.సి. కెమరా నీడలో పరీక్షలు

జిల్లా ఇంటర్ విద్యా అధికారి రవికుమార్

నిజామాబాదు, మే 10 (మీడియా టుడే ప్రతినిధి): 2025-26 విద్యా సంవత్సరం అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణలో చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులదే ప్రముఖ పాత్ర అని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఇంటర్ బోర్డు కఠిన చర్యలు తీసుకుంటుందని జిల్లా ఇంటర్ విద్యా అధికారి రవికుమార్ స్పష్టం చేశారు. ఆదివారం నిజామాబాద్ బాలుర(ఖిల్లా) జూనియర్ కళాశాలలో ఉదయం చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, కస్టడియన్ లు, అసిస్టెంట్ చీఫ్ సూపరింటెండెంట్ ల సమావేశము జరిగింది.జిల్లాలో 39 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని ఇంటర్ విద్యా అధికారి రవికుమార్ మాట్లాడుతూ అన్నారు. ఇంటర్ బోర్డు కమిషనర్, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు ఈ నెల 13 నుండి 19 వరకు నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని అన్నారు. చీఫ్ సూపరిం టెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు పరీక్షల నిర్వహణ లో ఏ మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇంటర్ బోర్డు కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. సి. ఎస్., డి.ఓ.లు తమకు కేటాయించిన పరీక్ష కేంద్రాల్లో వెంటనే సీ. సీ. కెమెరాలు పని చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రశ్న పత్రాల బండిలను సి.సి. కెమరా ల ముందే ఓపెన్ చేయాలని ఆదేశించారు. అందరూ సమయ పాలన చేయాలని అన్నారు. పరీక్షా కేంద్రాల్లో మౌలిక వసతులు వెంటనే సమకూర్చాలని ఆదేశించారు. సెల్ ఫోన్ లను ఎట్టి పరిస్థితిలో పరీక్ష కేంద్రంలో అనుమతించే ప్రసక్తే లేదని, సి.ఎస్., డి. ఓ. లు కూడా పరీక్ష జరుగుతున్న సమయంలో పోలీస్ కస్టడీలోనే ఉంచాలని అన్నారు. పరీక్షల నిర్వహణకు ముందే ఇన్విజిలేటర్ ల సమావేశం నిర్వహించి తగిన నియమ నిబంధనలు వివరించాలని సి.ఎస్., డి. ఓ. లను ఆదేశించారు.ప్రతి రోజు ఫ్లయింగ్, సిట్టింగ్, ఇంటర్ బోర్డు స్క్వాడ్ లతో పాటు జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు అన్ని పరీక్షా కేంద్రాలను తనిఖి చేస్తారని అన్నారు. సి. ఎస్. , డి. ఓ. లు సప్లిమెంటరీ పరీక్షలు ఉదయం మొదటి సంవత్సరం, మధ్యాహ్నం రెండవ సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు ఉంటాయని విస్తృత ప్రచారం చేయాలని ఆదేశించారు. పరీక్ష ప్రారంభం అయ్యాక అయిదు నిమిషాల వరకు విద్యార్థులను కేంద్రంలోకి అనుమతించవచ్చని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తెలియజేశారు.విద్యార్థిని, విద్యార్థులను పరీక్షా హాలు లోకి పంపే ముందే క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపించే బాధ్యత సి.ఎస్., డి.ఓ. లదేనని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రెవెన్యూ, విద్య శాఖ, విద్యుత్, ఆర్టీసీ, హెల్త్, పోస్టల్, పోలీస్ అధికారులతో ఇదివరకే సమన్వయ సమావేశం జరిగిందని, పరీక్ష కేంద్రాల వారీగా సి.ఎస్., డి.ఓ. లు సంబంధిత స్థానిక అధికారులకు తగిన ఏర్పాట్ల కోసం లెటర్ లు రాయాలని ఆదేశించారు.పరీక్షల నిర్వహణకు ముందు, పరీక్ష జరుగుతున్న సమయంలో, పరీక్ష పూర్తయిన తరువాత తీసుకోవలసిన చర్యలను పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు నుస్రత్ జహాన్, రజియా సుల్తానా, ఖిల్లా బాలుర కళాశాల ప్రిన్సిపల్ కాలిక్, బల్క్ అధికారి చిన్నయ్య లు తెలియజేశారు. సమావేశంలో పరీక్షల నిర్వహణ కమిటీ అధికారులు, బల్క్ అధికారి చిన్నయ్య, బాలుర (ఖిల్లా) జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఖాలిక్ లు సి.ఎస్., డి. ఓ. లకు పరీక్షల నిర్వహణ బాధ్యతలను వివరించారు.



పలువురి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే జిఎస్ఆర్





భూపాలపల్లి/రేగొండ/ మొగుళ్ళపల్లి/ చిట్యాల/టేకుమట్ల/ మీడియా టుడే మే 10 అదివారం భూపాలపల్లి నియోజక వర్గంలోని వివిధ వివాహ మందిరాలలో జరిగిన వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వివాహ వేడుకల వివరాలు చిట్యాల మండలంలోని జూకల్ గ్రామానికి చెందిన కంచు కళావతి రాజయ్య కుమారుడి వివాహ విందు వేడుకలో పాల్గొన్నారు. చిట్యాల మండలంలోని జూకల్ గ్రామానికి చెందిన తోట యాదయ్య కూతురి వివాహం లో పాల్గొన్నారు.టేకుమట్ల మండల కేంద్రంలోని పి ఆర్ ఎమ్ ఆర్ గార్డెన్స్ లో అంకుశాపూర్ గ్రామం బండ బిక్షపతి కుమారుడి వివాహానికి హాజరైనారు. టేకుమట్ల మండల, రామక్రిష్ణ పూర్ వి గ్రామం ఎంబడి సరోజన మల్లేష్ గార్ల కుమార్తె వివాహం లో పాల్గొన్నారు మొగుళ్ళపల్లి మండలం గణేష్ పల్లి గ్రామము జట్ల పద్మ బద్రయ్యా కుమారుడి వివాహానికి హాజరైనారు. మండలం ల్యాడెల్లా లక్ష్మి సరిత – శంకర్ గౌడ్ గారి కుమార్తె వివాహ వేడుకలో పాల్గొన్నారు – భూపాలపల్లి మండల కేంద్రంలో పసులోటి సుజాత సారయ్య గార్ల కుమారుడి రిసెప్షన్ వేడుకలో పాల్గొన్నారు – రేగొండ మండలం రంగయ్య పల్లి గ్రామము నూనె లస్మక్క సమ్మయ్య గార్ల కుమారుడి రిసెప్షన్ వేడుకలో పాల్గొన్నారు ఇట్టి కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఆయా మండలాల స్థానిక ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

126 మంది రోగులకు వైద్య సేవలు

ప్రజలకుఅందుబాటులో అధునాతన వైద్య సేవలు

ఎన్టీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు

నేలకొండపల్లి మే10 మీడియా టుడే



సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు అమరజీవి నూతక్కి గంగాధరరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయంలో జరిగిన 41వ నెల నెలా వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ వైద్య శిబిరంలో 126మంది రోగులకు డాక్టర్లు వైద్య సేవలు అందించారు. వైద్య శిబిరంలో షుగర్, బీపీ, జీర్ణకోశ సమస్యలకు, నేత్ర వైద్య చికిత్సలతో పాటు ఇతర సాధారణ జబ్బులకు డాక్టర్లు పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు. బీపీ, షుగర్, గ్యాస్ట్రిక్ వ్యాధులకు నెలకు సరిపడా మందులను కేవలం 100 రూపాయలకే అందించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు మాట్లాడుతూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి నెల నిర్వహిస్తున్న వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. వైద్య శిబిరంలో అందిస్తున్న వైద్య సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకుంటున్నారని తెలిపారు. ప్రజలకు అందుబాటులో మరిన్ని మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నిరంతరం ఎన్టీఆర్ ఫౌండేషన్ పాటుపడుతుందని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ రావెళ్ల రంజిత్ ఎంబీబీఎస్, ఎండి, జనరల్ మెడిసిన్, ప్రముఖ వైద్యులు డాక్టర్ శ్రీకాంత్,డాక్టర్ అడపా జయశ్రీ నేత్ర వైద్య నిపుణులు ప్రజలకు వైద్య సేవలు అందించారన్నారు.వైద్య సేవలకు సహకారం అందించిన వాలంటీర్లకుబీపీ చెక్ చేసి మాత్రలు వేసుకునే విధానంలో సేవలందించిన ఈగ అనిల్ కుమార్,గ్రామీణ వైద్యులు బండారుపల్లినాగేశ్వరరావు,బండి పుష్పలత, షేక్ తానీష, ఎన్జీఆర్ ఫౌండేషన్ తరపున ధన్యవాదాలుతెలియజేస్తున్నామన్నారు. వైద్య శిబిరానికి వచ్చిన వారికి మాటూరి శేషగిరిరావు కీర్తిశేషులు సుగుణ దంపతుల కుమారుడు సుబ్రహ్మణ్యంగారు అల్పాహార వితరణ చేశారన్నారు.వేసవిలో దాహార్తిని తీర్చేందుకుఆరోగ్య సేవలు పొందడానికి వచ్చినవారికి కోడూరు వెంకటాచారి మజ్జిగ పంపిణీ చేశారని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎన్జీఆర్ ఫౌండేషన్ సెక్రెటరీ కే వీ రెడ్డి, కోశాధికారి గుడవర్తి నాగేశ్వరరావు, ట్రస్ట్ సభ్యులు మందడపు శ్రీనివాసరావు, కట్టెకోల వెంకటేశ్వర్లు, కొంగర నారాయణ రావు, పాలడుగు పూర్ణచంద్ర ప్రసాద్, వాలంటీర్ సేవలు అందించిన వల్లంచెట్ల భాస్కరరావు, షేక్ అబ్దుల్ నబీ, దండా సైదారావు, మంకెనపల్లి నరసింహారావు, కొత్తా రాణి, కోడూరి రామకృష్ణ, కాలువ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తిలో ధాన్యం కొనుగోళ్లు నిలిచిపోయి

రైతుల అవస్థలు పై ఆందోళన చేస్తాం

బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు నర్సింలు శేఖర్ గౌడ్

మెదక్ జిల్లా (మీడియా టుడే) మే 10



మెదక్ జిల్లా వెల్దుర్తి మండల వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లు సరిగా జరగక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు నర్సింలు శేఖర్ గౌడ్ అన్నారు.ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నెల రోజులుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కొనుగోలు కేంద్రాల వద్ద ఎక్కడికక్కడ ధాన్యం నిలిచిపోయింది. హమాలీలు, లారీల కొరత తీవ్రంగా ఉంది. అయినా అధికారులు స్పందించడం లేదు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని, లేనిపక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

"సాహిత్యంతో సాయంకాలం "

-సామాజిక సంఘటనల సమాహారమే కవిత్వం

-జాషువా సాహిత్య వేదిక ఖమ్మం

మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :



వర్తమాన ఆధునిక కవిత్వం సామాజిక సంఘటనల సమాహారమే తనకవిత్వ సారమని ప్రముఖ కవి తుల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం నాడు జాషువా సాహిత్య వేదిక అధ్యక్షులు ప్రముఖ కవి మువ్వా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సాహిత్యంతో సాయంకాలం అనే కార్యక్రమాన్ని ఖమ్మం లో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన తన కవిత్వ ప్రయాణాన్ని ఆవిష్కరించారు. మానవీయ సంబంధాలు సంక్లిష్టమై పోతున్న సందర్భంలో మానవ సమాజం, ఎదుర్కొంటున్న సంక్షోభాలు,కుల మతతత్వం తో అమానవీయ పరిణామాలు తనను కదిలించాయని తెలిపారు. కవిగా భావావరణలో అంతఃసంఘర్షణ కు గురైన సందర్భాల్లో కవిత్వం రాసినట్లు అంతరంగ అనుభవాన్ని వెల్లడించారు. సమన్వయకర్త మారాబత్తుల పెద్దన్న తుల శ్రీనివాస్ కవితా తత్వాన్ని వస్తు,రూప ప్రత్యేకతల్ని వివరించారు.తొలుత జాషువా సాహిత్య వేదిక కార్యదర్శి పగిడిపల్లి వెంకటేశ్వర్లు కార్యక్రమ ప్రాధాన్యతను వివరించారు. ఎంపిక చేసిన కవితల్ని ప్రముఖ కవి గాయకులు కన్నెగంటి వెంకటయ్య,కటుకోజ్వల రమేష్ దేవయ్య తదితరులు విశ్లేషించారు. సభలో కవులు ఆనందాచారి,గద్దపాటి శ్రీనివాస్, సూఫీ శ్రీనివాస్, తోట సుభాషిణి, తాళ్లూరి రాధ, ఆంజనేయులు,పాగి వెంకన్న, కిన్నెర వెంకటేశ్వర్లు, ఊటుకూరి దామోదర్, మేళ్లచెర్వు బాబు, సాహిత్య అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

మెదక్ నియోజకవర్గంలో పలు వివాహాలకు హాజరై నూతన

దంపతులను ఆశీర్వదించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి

మెదక్ జిల్లా (మీడియా టుడే) మే 10



మెదక్ నియోజకవర్గంలో పలువురు ఆహ్వానం మేరకు పలు వివాహాలు, శు భకార్యాలకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతి రెడ్డి కార్యక్రమంలో వారి వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హేమాద్రి వెంకన్న కల్యాణానికి పట్టువస్త్రాల సమర్పణ

- వైభవంగా కల్యాణ మహోత్సవం

- పట్టువస్త్రాలు సమర్పించిన మల్లారపు లక్ష్మీనారాయణ దంపతులు

- ఘనంగా సన్మానించిన ఆలయ చైర్మన్ కందాడి హన్మంత్ రెడ్డి



మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర మే 10

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కీసర మండలం రాంపల్లి దాయర వెంకులోని గుట్టపై వెలిసిన హేమాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కల్యాణ మహోత్సవం శనివారం కనులపండువగా జరిగింది. ఈ వేడుకను పురస్కరించుకుని శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ఫౌండర్ ఁ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ – ఇందిర దంపతులు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

దర్శనానంతరం ఆలయ చైర్మన్ కందాడి హన్మంత్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు మల్లారపు లక్ష్మీనారాయణ దంపతులకు స్వామివారి శేష వస్త్రాలు, తీర్థ ప్రసాదాలు అందజేసి, చిత్రపటంతో ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాట్లాడుతూ స్వామివారి కల్యాణ మహోత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి మొక్కులు చెల్లించుకున్నారని, ఈ వేడుకలు విజయవంతం కావడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, గ్రామ ప్రముఖులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ స్థాయిలో ప్రజావాణి సద్వినియోగం చేసుకోవాలి


జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్
మీడియా టుడే , మే 10

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం(ఐడీఓసీ)లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణితోపాటు డివిజన్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం అందుబాటులో ఉంటుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఒక ప్రకటనలో తెలిపారు. సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓ కార్యాలయాల్లో ప్రతీ సోమవారం ఆర్డీఓలు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి, ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తారని పేర్కొన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి ప్రతీ సోమవారం నిర్వహించే డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

పాలకుర్తి -చెన్నూరు7.56 కోట్లతో మంజూరైన పనులు



జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే మే10:

కొడకండ్ల మండలపరిధి లోని పాకాల గ్రామ ప్రజలు రహదారి కోసం రోడ్డుపై ధర్నా చేస్తుంటేప్రజలు ఓట్లు వేసి గెలిపించిన ఎమ్మెల్యే మాత్రం విదేశాల్లో ఫ్లైట్లు ఎక్కుతూ తిరగడం దారుణమని రైతులు మండిపడ్డారు.రైతు పొలం నుంచి ధాన్యం తీసుకురాలేక ఇబ్బంది పడుతున్నాడు అత్యవసర సమయంలో అంబులెన్స్ కూడా గ్రామానికి చేరలేని పరిస్థితి! విద్యార్థులు బురద రోడ్లలో ప్రాణాల మీద పెట్టుకొని ప్రయాణం వృద్ధులు, మహిళలు నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారు.కానీ గ్రామ ప్రజల బాధలు పట్టించుకోవాల్సిన ప్రజాప్రతినిధి మాత్రం"ఫ్లైట్ రాజకీయాలు" చేస్తూ ప్రజలను పూర్తిగా మర్చిపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్నికల సమయంలో గ్రామాల చుట్టూ తిరిగి హామీలు ఇచ్చిన నాయకులు ఇప్పుడు ప్రజల సమస్యలు చెప్పుకోవడానికి కూడా అందుబాటులో లేరనిగ్రామ ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు."రోడ్లు అడిగితే స్పందన లేదుసమస్యలు చెప్పుకుంటే పట్టింపు లేదుప్రజలు రోడ్డెక్కితే మాత్రం కేసులు, బెదిరింపులా...?" అని ప్రశ్నించారు.ప్రజల కష్టాలు చూడని నాయకత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారు. పాకాల రైతుల ఆవేదనకు ప్రభుత్వం వెంటనే సమాధానం చెప్పాలి.వెంటనే పాకాల గ్రామ రహదారి పనులు ప్రారంభించకపోతేరైతులు, గ్రామ ప్రజలతో కలిసి భారీ సంఖ్యలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.రోడ్డు మా హక్కుప్రజల పోరాటం ఆగదుజై రైతు జై తెలంగాణ.

డిగ్రీ కళాశాలలో నేటి నుండి విద్యా వారోత్సవాలు

కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడి



నేలకొండపల్లి మే10
మీడియా టుడే

నేలకొండపల్లిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేటి నుండి వారం రోజుల పాటు విద్యా వారోత్సవాలు ఘనంగా జరగనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడించారు. ఆదివారం స్థానిక కళాశాలలో అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బందితో ఆమె సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా తెలంగాణ కళాశాల విద్యా కమిషనర్ ఆదేశాల మేరకు ఈ ఉత్సవాలను నిర్వహించునున్నట్లు తెలిపారు. ఈ విద్యా వారోత్సవాల ప్రణాళికలో భాగంగా మొదటి రోజు కరపత్రాల విడుదలతో 7 రోజుల విద్యా వారోత్సవాల కార్యాచరణ ప్రణాళిక ఘనంగా ప్రారంభమవుతుందన్నారు. రెండో రోజు యోగా, ధ్యాన తరగతుల ఏర్పాటు, మూడో రోజు స్థానిక సర్పంచులకు అవగాహన కార్యక్రమం, కళాశాలలో సాధించిన ప్రగతి, విజయాల ప్రదర్శన ఉంటుందన్నారు. నాల్గవ రోజు తల్లిదండ్రుల-ఉపాధ్యాయుల సమావేశం, ఐదవ రోజు మన గ్రంథాలయ జ్ఞానోత్సవం, ఆరవ రోజు డిజిటల్ లెర్నింగ్, కృత్రిమ మేధ వర్ధమాన సాంకేతికతలపై సెమినార్నిర్వహించబ డుతుందన్నారు. చివరి రోజున ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం, విద్యా వారోత్సవాల నివేదిక విడుదల ముగింపు సమావేశం ఉంటుందన్నారు. ఈ విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం ఆధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే

ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలి

మెదక్ జిల్లా (మీడియా టుడే) మే 10

మెదక్ జిల్లా,పాపన్నపేటలో కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు రైస్ మిల్లర్లతో ఫోన్లో మాట్లాడి సమస్య పరిష్కరించిన ఎమ్మెల్యేధాన్యం కొనుగోలు ప్రక్రియలో వేగం పెంచాలని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సూచించారు.ఆదివారం సాయంత్రం పాపన్నపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.కొనుగోలు కేంద్రంలో ఉన్న ధాన్యాన్ని పరిశీలించారు.కొనుగోలు ప్రక్రియలో రైస్ మిల్లర్లు ఇబ్బందులు పెడుతున్నారని స్థానిక నాయకులు, రైతులు ఆయన దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించి పలువురు రైస్ మిల్లర్లతో ఫోన్లో మాట్లాడారు.రైతులకు ఇబ్బందులు లేకుండా మిల్లుకు వచ్చిన వెంటనే ధాన్యాన్ని ఖాళీ చేసి ఇబ్బందులు లేకుండా చూడాలని రైస్ మిల్లర్లకు సూచించారు.రైతులు అధైర్య పడవద్దని పండించిన ప్రతి చివరి గింజ వరకు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తుందని పేర్కొన్నారు. అధికారులు ఎప్పటికపుడు కొనుగోలు ప్రక్రియను పరిశీలించాలని సూచించారు. ఎమ్మెల్యేతో మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరేందర్ గౌడ్, మండల నాయకులు ప్రశాంత్ రెడ్డి, శ్రీనివాస్, శ్రీకాంతప్ప, శ్రీనివాస్, హీరాలాల్, గౌస్, తదితరులున్నారు.



పాలిటెక్నిక్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ - 2026 పరీక్షకు కట్టుదిట్టమైన బందోబస్తు

పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, వెల్లడి



నిజామాబాదు, మే 10
(మీడియా టుడే ప్రతినిధి):

13-5-2026 నాడు పాలిటెక్నిక్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ - 2026 పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేందుకు నిజామాబాద్ నగరంలో మొత్తం 15 ఎగ్జమినేషన్ సెంటర్ లలో పోలీస్ శాఖ తరపున కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకున్నట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, తెలిపారు. పరీక్షలు జరిగే రోజు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు పరీక్షా కేంద్రము పరిసర ప్రాంతాల్లో సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ (పాత సెక్షన్ 144 సి.ఆర్.పి.సి) అమలులో ఉంటుందని వెల్లడించారు.ఈ ఉత్తర్వుల ప్రకారం పరీక్షా కేంద్రాల చుట్టూ 100 మీటర్ల పరిధిలో ఇద్దరికి మించి గుంపులుగా చేరడం నిషేధం. పరీక్షల సమయంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు అన్ని పరీక్ష కేంద్రాలలో తేది:-13-5-2026 నాడు (ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు) సమీపంలోని ఇంటర్నెట్ సెంటర్లు , జిరాక్స్ షాపులు , స్టేషనరీ దుకాణాలను తప్పనిసరిగా మూసివేయాలని సంబంధిత యజమానులకు సూచనలు జారీ చేసినట్లు తెలిపారు.పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పోలీస్ అధికారులు , సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయబడుతుందని , కేంద్రాల వద్ద అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఉంచుతామని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పరీక్షలు రాసే విద్యార్థులందరూ ప్రశాంతంగా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి విజయవంతంగా ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షిస్తూ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, విద్యార్థులకు " ఆల్ ది బెస్ట్ " తెలిపారు.

"తాలు" పేరుతో ఎలాంటి కోతలు విధించొద్దు

-అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి -రైస్ మిల్లర్లు ధాన్యం స్వీకరణలో సహకరించాలి.

కొనుగోళ్ల వేగం పెంచేందుకు హమాలీల సంఖ్యను పెంచాలి.

-నాణ్యతపై సందేహాలుంటే ముందుగా డీఎస్‌వోకు సమాచారం ఇవ్వాలి.

-ధాన్యం కొనుగోళ్లపై సమీక్షించిన అదనపు కలెక్టర్.

మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :

రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుబడి చేసుకునే సమయంలో "తాలు" పేరుతో ఎలాంటి కోతలు విధించొద్దని అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోళ్లపై జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు, రైస్ మిల్లర్లు, మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి సమీక్షించారు.అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ "తాలు" పేరుతో రైస్ మిల్లర్లు ఎలాంటి కోతలు విధించరాదని స్పష్టం చేశారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని నిర్దిష్ట కారణాలు లేకుండా తిరస్కరించ వద్దని సూచించారు.ఏదైనా ధాన్యం ఎఫ్.ఏ.క్యూ. నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా లేదని భావించిన పక్షంలో, వెంటనే జిల్లా పౌర సరఫరాల అధికారికి (డీఎస్‌వో) సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. సమాచారం అందిన వెంటనే వ్యవసాయ శాఖ అధికారులతో కూడిన సాంకేతిక సహాయ కమిటీని రైస్ మిల్లులకు పంపించి ధాన్యం నాణ్యతను పరిశీలిస్తామని తెలిపారు. సాంకేతిక కమిటీ నివేదికలో నాణ్యత ప్రమాణాలు లేవని నిర్ధారణ అయిన పక్షంలో మాత్రమే ధాన్యాన్ని తిరస్కరిస్తామని స్పష్టం చేశారు. రైస్ మిల్లర్లు అందరూ ధాన్యం స్వీకరణలో సహకరించాలని సూచించారు.ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం కావాలంటే హమాలీల సంఖ్యను పెంచాలని ఆదేశించారు. రైతులు ధాన్యం విక్రయంలో ఇబ్బందులు పడకుండా ప్రతి రైస్ మిల్లర్ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మ రాజేశ్వర్ రావు, మిల్లర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

-నోయిడా ప్రాంతం లో అక్రమంగా అరెస్ట్ చేసిన కార్మికులను విడుదల చేయాలి.

విద్యుత్ బస్ లను ఆర్టీసీ లకు ఇవ్వాలి.

సీఐటీయూ నల్గొండ ఆఫీస్ నుండి బస్ స్టాండ్ మీదుగా క్లాక్ టవర్ వరకు కార్మికుల ప్రదర్శన.

ఎస్ డబ్ల్యూ ఎఫ్ జనరల్ బాడీ సమావేశం, పాల్గొన్న ఖమ్మం జిల్లా నాయకులు.

మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :

నూతనంగా అమలు లోకి తీసుకు వచ్చిన లేబర్ కోడ్ లు రద్దు చేయాలనీ టీ ఎస్ ఆర్ టీ సి ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఆధ్వర్యంలో నల్గొండలో ప్రదర్శన జరిగింది.ఈ ప్రదర్శన నల్గొండ సీఐటీయూ ఆఫీస్ నుండి క్లాక్ టవర్ చౌరస్తా వరకు జరిగింది.ఈ ప్రదర్శన లో ప్రధాన కార్యదర్శి వి. ఎస్. రావు,ఉప ప్రధాన కార్యదర్శి జి. లింగమూర్తి,ప్రచార కార్యదర్శి పి. రవీందర్ రెడ్డి, కోశాధికారి కె. ఎస్. రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గీత, ఎస్. కృష్ణ, . రాంచందర్,రాష్ట్ర కార్యదర్శులు శ్రీనివాస్, బి యూ చారి,బత్తుల. సుధాకర్, నల్గొండ రీజియన్ నాయకులు నర్సింహా, రసూల్, శ్యామ్ తదితరులు నాయకత్వం వహించగా, రాష్ట్ర నలుమూలల నుండి హాజరైన సభ్యులు ప్రదర్శన లో పాల్గొన్నారు.నూతనంగా అమలు లోకి తెచ్చిన లేబర్ కోడ్ లను రద్దు చేయాలనీ, కార్మికుల పైన నిర్బంధం ఆపాలని, నోయిడా లో అక్రమంగా అరెస్ట్ చేసిన వారిని విడుదల చేయాలనీ, కనీస వేతనం 26,000 ఇవ్వాలని, విద్యుత్ బస్ లు ఆర్ టీ సి లకే ఇవ్వాలని ప్రదర్శుకుల నినాదాలతో నల్గొండ నగరం మార్మోగి పోయింది.అనంతరం ఆర్ టీ సి ఎస్ డబ్ల్యూ ఎఫ్ (సీఐటీయూ) రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం నల్లగొండ లో ఎస్. కృష్ణ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిధిగా సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు వీరారెడ్డి హాజరయి ప్రసంగిస్తూ భారత కార్మిక వర్గం సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్ లను అమలులోకి తెచ్చిందన్నారు . వాటికి వ్యతిరేకంగా ఫిబ్రవరి 12 న 30 కోట్ల మంది కార్మికులు జాతీయ సమ్మెలో పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. అయినప్పటికీ ఏప్రిల్ నుండి లేబర్ కోడ్ లను అమలు లోకి తెచ్చారు. నోయిడాలో కనీస వేతనం రూ 16,000 లకు పెంచాలని, 8 గంటల పని దినం అమలు చేయాలని పోరాడుతుంటే వారిని అరెస్టులు, జైలు పాలు జెస్తున్నారు. అందుకే దుర్మార్గమైన నూతన లేబర్ కోడ్ లను రద్దు చేయాలన్నారు. ఆర్టీసీ లను నిర్వీర్యం చేసే విద్యుత్ బస్సుల విధానం మార్పుచేసి వాటిని ఆర్టీసీ లకే కేటాయించలన్నారు. ఆర్టీసీ లో పని భారలు, వేధింపులు, యూనియన్ హక్కుల పునరుద్దరణ , ప్రభుత్వంలో విలీనం, 2021 నూతన వేతన సవరణ సమస్యల పరిష్కారం కోసం ఆర్టీసీ కార్మికులు ఐక్యంగా పోరాడి విజయం సాధించినందుకు అభినందనలు తెలయజేశారు. విలీనం అనంతరం వచ్చే సమస్య ల పరిష్కారం కోసం నేటి జనరల్ బాడీ సమావేశం లో చర్చించి భవిష్యత్ కర్తవ్యాలు రూపొందించుకోవాలన్నారు.ఎస్ డబ్ల్యూ ఎఫ్ ప్రధాన కార్యదర్శి వి. ఎస్. రావు జనరల్ బాడీ సమావేశం ఉద్దేశించి గత కార్యక్రమాల నివేదిక ప్రవేశపెట్టారు. ఐక్య పోరాటానికి ఎస్డబ్ల్యుఎఫ్ నిర్వహించిన పాత్ర, సమ్మెకు ఎస్ డబ్ల్యూ మద్దతు, సమ్మె సమయంలో అధికారుల సంఘానికి, మంత్రివర్గ ఉప సంగశీ ముందు చేసిన ప్రతిపాదనలను తెలియజేశారు. 2019 నుండి యూనియన్ నిర్బంధ కాలము నుంచి స్వతంత్రంగా ఆర్టీసీ కార్మికుల సమస్యలపై, సంస్థ రక్షణ కోసం పోరాడిందన్నారు. 2021 నుండి 9 సంఘాలతో జేఏసీ ఏర్పడి పనిచేసింది అన్నారు. 2023 నుండి విడివిడిగా రెండు జేఏసీలు పనిచేస్తున్న కాలంలో కార్మిక సంఘాలు ఐక్యంగా ఉండాలని, ఐక్య పోరాటం ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని కార్మికులను చైతన్యం చేశామన్నారు. 2026 ఏప్రిల్ లో జరిగిన జేఏసీ సమ్మె పోరాటానికి మద్దతు తెలియజేసి, మిగతా సంఘాల మద్దతు కూడగట్టి ఏప్రిల్ 22 నుండి సంపూర్ణ సమ్మె జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫోర్ మెన్ కమిటీ ముందు, ప్రభుత్వ మంత్రుల ఉప సంఘం ముందు విలీనము, అనంతర సమస్యలు,యూనియన్ పునరుద్ధరణ, ఉద్యోగ భద్రత, సర్వీస్ కండిషన్లు, పే స్కేలు అలవెన్స్ లపై సరియైన సూచనలతో వినతి పత్రాలు సమర్పించామన్నారు. విద్యుత్ బస్సుల విధానం లో మార్పు చేసి, వాటిని ఆర్టీసీలకు కేటాయించాలన్నారు. ప్రధాన కార్యదర్శి నివేదికపై వివిధ రీజనల్ నుండి హాజరైన కార్యదర్శులు చర్చలలో పాల్గొన్నారు. అనంతరం భవిష్యత్ కర్తవ్యాలు రూపొందించుకున్నారు.



భవిష్యత్ కర్తవ్యాలు

విలీనము, విలీన అనంతరం వచ్చే సమస్యలపై, పే స్కేలు, సర్వీస్ కండిషన్లపై, పిఎఫ్, సిసిఎస్, ఎస్బిటి, ఎస్ ఆర్ బి ఎస్ సంస్థల పరిరక్షణ కొరకు సమగ్రమైన బుక్లెట్ కార్మికులలో పంచాలన్నారు. కండక్టర్లు, డ్రైవర్లు, మెకానికులు, క్లర్కుల, మహిళా ఉద్యోగుల రాష్ట్ర సదస్సులు జరపాలన్నారు. అనంతరం వచ్చే నివేదికలను యాజమాన్యానికి సమర్పించాలన్నారు రీజియన్ జనరల్ బాడీ సమావేశాలు జరిపి సమ్మె విజయము , మిగిలిన సమస్యల కొరకు కార్మికులను చైతన్యం చేయాలన్నారు. జనరల్ బాడీ సమావేశానికి ముందు ఎస్డబ్ల్యుఎఫ్ జెండా ఆవిష్కరణ ప్రధాన కార్యదర్శి వి ఎస్ రావు ఆవిష్కరించారు. జనరల్ బాడీ లో లింగమూర్తి,కె. ఎస్. రెడ్డి, పి రవీందర్ రెడ్డి, బత్తుల సుధాకర్, రామచందర్, ఉపేంద్ర చారి, వివిధ రీజియన్ కార్యదర్శులు ప్రసంగించారు నల్లగొండ రీజియన్ అధ్యక్షులు నరసింహ, ఎస్.కె గులాం రసూల్, శ్యామ్ పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

ఆరుగురు పట్టివేత.. నగదు, సెల్‌ఫోన్లు స్వాధీనం

జూదం, అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తప్పవు

మెదక్ ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్



మెదక్ జిల్లా (మీడియా టుడే) మే 10

కుల్చారం పోలీస్ స్టేషన్ పరిధిలో రంగంపేట గ్రామ శివారులోని అవుసుల కుంట సమీపంలో పేకాట ఆడుతున్న వారిపై స్థానిక పోలీసులు మరియు టాస్క్‌ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా దాడి నిర్వహించి ఆరుగురిని అదుపులోకి తీసుకున్నట్లు మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ తెలిపారు.పట్టుబడిన వారు కొమ్ముల రాజాగౌడ్, ఉరేడి సత్యం, అరట్ల సురేష్, నిమ్మనగారి చంద్రారెడ్డి, ఎం.డి. చాంద్ పాషా, అరిగె నర్సింలుగా గుర్తించినట్లు ఎస్పీ పేర్కొన్నారు.వారి వద్ద నుంచి రూ.4,050 నగదు, 6 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని వెల్లడించారు.జిల్లాలో జూదం, పేకాట వంటి అక్రమ కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, ఇలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సభకు భారీగా తరలిన గచ్చిబౌలి డివిజన్ బీజేపీ నేతలు

శేరి లింగంపల్లి మీడియా టుడే

న్యూస్ మే 10:



వివిధ అభివృద్ధి పనుల ప్రారంభ, శంకుస్థాపనకు తెలంగాణ రాష్ట్రానికి వచ్చిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన భారీ బహిరంగ సభకు శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ ఎన్టీఆర్ నగర్ లోనీ బీజేపీ కార్యాలయం నుండి వేలాది మంది నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, యువ మోర్చా, కిసాన్ మోర్చా, బీజేవైఎం, ఓబీసీ మోర్చా, ఎస్సీ మోర్చా నాయకులు భారీగా తరలివెళ్లారు. గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ వి గంగాధర్ రెడ్డి ఆదేశాల మేరకు కార్యకర్తలు సమన్వయంతో సభకు హాజరయ్యారు. మోదీ నాయకత్వంలో దేశాభివృద్ధి, తెలంగాణ ప్రగతే లక్ష్యంగా భారీ ఎత్తున కార్యకర్తలు సభకు తరలివెళ్లారు. “సబ్కా సాథ్ -- సబ్కా వికాస్” నినాదాలతో బీజేపీ శ్రేణులు ఉత్సాహంగా ముందుకు సాగాయి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, రహదారులు, రైల్వేలు, ఐటీ, మౌలిక వసతులు, యువత ఉపాధి అవకాశాల కల్పనలో మోదీ ప్రభుత్వం కీలకంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీకి రోజు రోజుకూ ప్రజాదరణ పెరుగుతోందని, రాబోయే రోజుల్లో పార్టీ మరింత బలపడుతుందని ధీమా వ్యక్తం చేశారు.

బాప్టిస్ట్ చర్చిలో మదర్స్ డే వేడుకలు



కోదాడ, మే 10 (మీడియా టుడే)–:

కోదాడ పట్టణంలో స్థానిక నయా నగర్ బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్ యేసయ్య ఆధ్వర్యంలో మదర్స్ డే వేడుకలు ఘనంగా జరిగించారు.మానవ చరిత్రలో తల్లి పాత్ర ఎంతో గొప్పదని ఆమె కుటుంబాని దేశాన్ని ఏలే శక్తి మంతురాలని ఆమె జీవితం పిల్లల ప్రొయోజకుల గాతీర్చి దిద్దాటములో ముఖ్య పాత్ర పోషిస్తుందని అన్నారు తల్లి తండ్రులను గౌరవిస్తే దీర్ఘాయువు ఉంటుంది అని, ముదిమిలో తల్లిని జాగ్రత్తగా చూసుకోవాలని వారిని అగౌరా పరిచకూడదని అన్నారు తల్లి ప్రేమకన్నా గొప్ప ప్రేమ ఎవరినుండి దొరకదని కొనియాడరు ఈ కార్యక్రమం లో సంఘ విశ్వాసులు పెద్దలు యవ్వనస్థులు సంఘ పాటల బృందం పాల్గొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియ చేసుకున్నారు.

నరేంద్ర మోది జనాగ్రహ సభకి తరలి వెళ్లిన రేగొండ మండల బిజెపి నాయకులు

భూపాలపల్లి / రేగొండ మీడియా టుడ

మే 10



రేగొండ బిజెపి మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్ లో జనాగ్రహ సభకి దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మూడవసారి ప్రధానమంత్రి అయిన తర్వాత తెలంగాణ రాష్ట్ర పలు అభివృద్ధి పనుల కోసం వేల కోట్ల రూపాయల నిధులతో వస్తున్నందున నరేంద్ర మోడీ సభను విజయవంతం చేయడం కోసం తరలి వెళ్లిన బిజెపి రేగొండ మండలశీ బిజెపి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపెల్లి పాపయ్య పార్లమెంట్ కో కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్ రావు బాగిర్తి పేట సర్పంచ్ శ్రీలత-తిరుపతి గౌడ్ జిల్లా నాయకులు శ్రీరాముల సంతోష్, జాలిగాపు రాజయ్య, మండల ఉపాధ్యక్షులు సర్వ కుమార్, గాండ్ల రమేష్ మండల ప్రధాన కార్యదర్శి దయ్యాల కిరణ్, ఆయా గ్రామాల బూత్ అధ్యక్షులు కార్యకర్తలు భారీ ఎత్తున తరలి వెళ్లడం జరిగింది

ఏటూరునాగారం క్రీడాకారుల ఘనత రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో రెండు రజత పతకాలు



ములుగు జిల్లా **ఏటూరునాగారం, మే 10(మీడియా టుడే)** హనుమకొండలోని జేఎన్ స్టేడియం వేదికగా జరిగిన 3వ తెలంగాణ స్టేట్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో ములుగు జిల్లా ఏటూరునాగారం మండలానికి చెందిన క్రీడాకారులు సత్తా చాటారు. ఆదివారం జరిగిన ముగింపు పోటీల్లో జి. సాయిరామ్, ఏ. హరిప్రియ తమ విభాగాల్లో రజత పతకాలు సాధించి జిల్లా పేరును రాష్ట్ర స్థాయిలో నిలబెట్టారు.వివరాల్లోకి వెళ్తే:హైజంప్‌లో మెరిసిన సాయిరామ్: అండర్-16 విభాగంలో పోటీపడిన జి. సాయిరామ్ హైజంప్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచి రజత పతకాన్ని సొంతం చేసుకున్నారు. జావెలిన్ త్రోలో హరిప్రియ రాణింపు: అండర్-18 విభాగం జావెలిన్ త్రో పోటీల్లో ఏ. హరిప్రియ తన నైపుణ్యంతో రెండో స్థానంలో నిలిచి రజత పతకం కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి కోచ్‌లు పర్వతాల కుమారస్వామి, కె. భావన మాట్లాడుతూ.. కఠోర శ్రమ, క్రమశిక్షణతోనే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో పతకాలు సాధించిన క్రీడాకారులను మండల ప్రజలు, క్రీడాభిమానులు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు

హిందూ సమ్మేళనంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి మీడియా టుడే

న్యూస్ మే 10:

గోపినగర్ బీసీ హాస్టల్ ఆవరణలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన హిందూ సమ్మేళనంలో శేరిలింగంపల్లి మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాజీ కార్పొరేటర్ ని శాలువాతో ఘనంగా సన్మానించి మెమెంటోను ప్రధానం చేశారు.ఆర్ఎస్ఎస్ శతాబ్ది సంవత్సరాల ప్రయాణంలో సాధించిన విజయగాథలను స్మరించుకుంటూ.. ఈ హిందూ సమ్మేళనం నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ పూర్వ అధిపతి ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, విశ్వబ్రహ్మ పీఠాధిపతులు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం సిద్దిపేట జిల్లా విశ్వబ్రహ్మ శ్రీ వీరధర్మజ స్వామి వారు, సీనియర్ జర్నలిస్టు సామాజిక కార్యకర్త దేవిక రెడ్డి, మాజీ కౌన్సిలర్ సోమదాస్, మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మ, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్ , వార్డు మెంబర్ శ్రీకళ, హిందూ బాంధవులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ రద్దుకు పోరాడటమే పి వి రావు కు నిజమైన నివాళి

మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు

మణుగూరు, మే 10(మీడియా టుడే):

మాల మహానాడు మండల కార్యాలయంలో మండల అధ్యక్షులు వేర్పుల నరేష్ అధ్యక్షతన నిర్వహించిన 77 వ జయంతి సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దళితుల ఐక్యత కోసం హెడ్యూల్డ్ కులాల వర్గీకరణను వ్యతిరేకిస్తూ మాల మహానాడు ను స్థాపించి అప్పటి ఫాసిస్టు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు వ్యతిరేకంగా మహోద్యమాన్ని నిర్మించిన యోధుడు పి వి రావు గారు అని పేర్కొన్నారు ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని సుప్రీం కోర్టులో కేసువేసి కొట్టి వేయించిన ధీరుడు పి వి రావు, తనకు గుండె శస్త్ర చికిత్స జరిగిన కొద్దిరోజులకే అప్పటి యు పి ఏ ప్రభుత్వం పార్లమెంటులో వర్గీకరణ బిల్లు పెట్టే పరిస్థితి ఉందని డిల్లీ వెళ్లి డిల్లీ లోనే జాతికోసం ప్రాణాలు విడిచిన త్యాగమూర్తి తన జీవిత పర్యంతం అంబేద్కర్ మార్గాన్ని వీడక బావితరాలకు ఆదర్శప్రాయంగా నిలిచిన మాలల ఆరాధ్యనాయకులు పి వి రావు అని బూర్గుల కొనియాడారు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు కూడా సుప్రీం కోర్టు సూచనలు పాటించకుండా , ఎలాంటి ఎంపరికల్ డేటా లేకుండా తప్పుడు లెక్కలతో మాలలను అణిచివేసే ప్రయత్నం చేస్తుందని, జనాభా లెక్కలో మాల లను తక్కువ చూపి వర్గీకరణను సమర్ధించుకునే ప్రయత్నం చేసిందని, ఊరికి ఇద్దరు కూడా ఉండని రెడ్డి కులాన్ని అమాంతం పెంచి చూపించారని దమ్ముంటే గ్రామ పంచాయతీ ల వారిగా జనాభా లెక్కలు ప్రకటించాలని బూర్గుల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు ఈ సమావేశం లో మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పప్పుల జాన్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ దొడ్డి భద్రయ్య, మండల ప్రధాన కార్యదర్శి బూర్గుల సతీష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వేర్పుల సురేష్, మండల ఉపాధ్యక్షులు బూర్గుల సంజీవరావు, సీనియర్ నాయకులు దాసరి ఏసురత్నం, బూర్గుల నర్సయ్య, మయ్య శ్రీనివాస్, వేర్పుల శంకర్, బూర్గుల ఉప్పలయ్య, వేమూరి రఘు తదితరులు పాల్గొన్నారు



శ్రీ సాయి విద్యానికేతన్ హైస్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

15 సంవత్సరాల తరువాత కలిసిన బాల బాలికలు

ఆనంద బాష్పాల ఆలింగనలతో వికసించిన విద్యానికేతన్ పాఠశాల ప్రాంగణం

ఉపాధ్యాయులకు ఘన సన్మానం



రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్ : మీడియా టుడే , మే10

చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ 15 సంవత్సరాల తర్వాత ఆత్మీయ సమ్మేళనం ద్వారా ఒక చోటికి చేరి బాల బాలికలుగా మారి ఆనంద భాష్పాల ఆలింగనాల సంతోషంతో తడిసి ముద్దయిపోయారు. ఇల్లంతకుంట మండలం గాలిపల్లి గ్రామ శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాలలో 2011 - 2012 సంవత్సరంలో పదవ తరగతి విద్యను పూర్తి చేసుకొని రాష్ట్రాలు దేశాలు దాటి ఉన్నత స్థాయికి చేరుకున్న విద్యార్థులంతా ఆదివారం ఆ...పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ద్వారా పాఠశాల ప్రాంగణంలో ఏకమయ్యారు. అంబరాన్ని దాటిన ఆనందాల నడుమ చిన్ననాడు స్కూల్ విద్యార్థులుగా గడిచిన జీవితాన్ని గుర్తుచేసుకునే క్రమంలో అల్లర్లు, ఆటలు పాటలు కోపాలు కొట్లాటలు అలకలు స్కూల్ యూనిఫాంలో విద్యార్థి దశను మనసులో నెమరు వేసుకుంటూ ఆనంద ఉత్సవం జరుపుకున్నారు.” స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం “ అనే నినాదంతో సాగిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మదిలో చెరపలేని అపూర్వ గడియాల అనుభూతిగా మిగిలిపోయింది. ముందుగా పాఠశాల కరస్పాండెంట్ ఏ ప్రిన్స్ పాల్ , సుదగోని కళ్యాణి రమేష్ లను విద్యను బోధించిన ఉపాధ్యాయులకు పూలమాలలు వేసి శాలువాలు కప్పి జ్ఞాపికలను బహుకరించి ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయుల బృందం , పూర్వ విద్యార్థుని , విద్యార్థులు బృందం పాల్గొన్నారు

పీపుల్స్ పార్టీ ఆఫ్ ఇండియా డెమోక్రటిక్ (పి పి ఐ డి)


జిల్లా సర్వసభ్య సమావేశం - ముఖ్యఅతిథిగా తెలంగాణ ఆంధ్ర ఇన్చార్జ్ హరీష్ సహారే



ఖమ్మం మే 10 (మీడియా టుడే)

ఖమ్మం నగరం: పీపుల్స్ పార్టీ ఆఫ్ ఇండియా డెమోక్రటిక్ (పిపిఐడి) పార్టీ నూతనంగా ఖమ్మంలోని టీటీడీసీ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సర్వ సభ్యుల సమావేశంలో తెలంగాణ ఆంధ్ర ఇన్చార్జ్ ముఖ్యఅతిథిగా మహారాష్ట్ర జోధ్పూర్ హరీష్ సహారే పాల్గొని సహారే సందేశమిస్తూ మూలవాసులను పాలకవర్గంగా మార్చడం ప్రస్తుత ప్రభుత్వాలు ఉచితల పేరుతో మూలవాసులను పాలకవర్గంగా ఎదగనీయకుండా చేస్తున్నాయి (పి పి ఐ డి) మూలవాసులను ఎస్సీ ఎస్టీ ఓబీసీ పాలకులుగా మార్చాలని సంకల్పించింది విద్యా జాతీయ కరణ ప్రైవేటు విద్యాసంస్థలను ప్రభుత్వ సంస్థలుగా మారుస్తాయి ఉన్నత స్థాయి వరకు ఉచిత విద్యను అందిస్తాము ఒకే దేశం ఒకే విద్య అమలు చేస్తాము మంత్రులు అధికారులు ప్రజాప్రతినిధుల పిల్లలు తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలలో చదవాలి ఉచిత ఆరోగ్య సేవలు గ్రామం నుండి జాతీయ స్థాయి వరకు ప్రపంచ స్థాయి ఉచిత వైద్య సదుపాయాలు కల్పిస్తాము ఆరోగ్య రంగంలో ప్రైవేట్ రంగానికి చోటు ఉండదు మిశ్రమ ఆర్థిక వ్యవస్థ పెట్టుబడుదారి విధానాలను అంతం చేసి బాబాసాహెబ్ అంబేద్కర్ ఆర్థిక వ్యవసాయ విధానాలను అమలు చేస్తాము వ్యవసాయానికి పరిశ్రమ హోదా కల్పిస్తాము పక్కా ఉపాధి ప్రతి కుటుంబానికి కనీసం ఒక ఉద్యోగం లేదా గౌరవప్రదమైన ఉపాధిని కల్పిస్తాము రాజ్యాంగ అమలు దేశాన్ని రాజ్యాంగ పరంగా నడిపిస్తాము రాజ్యాంగాన్ని గౌరవించని వారిని దేశ వ్యతిరేకులుగా పరిగణించి శిక్షిస్తాము చరిత్ర పునర్లికితం పక్షపాతంగా రాయబడిన చరిత్రను శాస్త్రీయగా పరిశోధించి సదాతదా బుద్ధుడు అశోకుడు ఫూలే అంబేద్కర్ వంటి మహా పురుషుల చరిత్రను పార్టీ యొక్క పుస్తకాల్లో చేరుస్తాము సరైన వేతనం దినసరి కూలీలకు కనీస వేతనం 1000 కరువు బత్యం, 8 గంటల పని దినాన్ని అమలు చేస్తాము శాంతిభద్రతలు భయం లేని సమాజాన్ని నిర్మించి ప్రతి వ్యక్తికి భద్రతకు హామీ ఇస్తాము ప్రజాప్రతినిధులకు వస్తే పెన్షన్ బహుళ పెన్షన్లు రద్దుచేసి ప్రజా ప్రతినిధుల జీతభత్యాలను సగానికి తగ్గిస్తాము మహిళ భాగస్వామ్య అన్ని రంగాలలో మహిళలకు జనాభా నిష్పత్తి ప్రకారం 50% ప్రాతినిధ్యం కల్పిస్తాము నిరాశ్రయులకు సాయం పౌరులకు నేలకు కనీసం 3000 వేలు అందిస్తాము సమాన ప్రాతినిధ్యం అన్ని ప్రభుత్వ ప్రైవేటు సంస్థల్లో అన్ని వర్గాలకు జనాభా నిష్పత్తి ప్రకారం ప్రాతినిధ్యం కల్పిస్తాము పాత పెన్షన్ స్కీం ఓ పి ఎస్ ప్రభుత్వ రంగంలో పాత పెన్షన్ విధానాన్ని కొనసాగిస్తాము తక్షణమే కులగనన చేపట్టి జనాభా ప్రతిపాదికన హక్కులు కల్పిస్తాము ప్రత్యేక వింటన్సివ్ రివిజన్ ను నిలిపివేసి ఎన్నికల కమిషన్ పై అభిశంసన తీర్మానం ప్రవేశపెడతాము న్యాయవ్యవస్థ న్యాయమూర్తుల నియామకంలో కొలీజియం వ్యవస్థను వ్యతిరేకిస్తాము ఎన్నికల్లో ఈవిఎం లకు బదులుగా బ్యాలెట్ పేపర్లనే వాడాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో పాత పాలకవర్గం రద్దయింది నూతన పాలకవర్గం రెండు సంవత్సరాల కాల పరిమితి ఉంటుంది నూతన పాలకవర్గం పీపుల్స్ పార్టీ ఆఫ్ ఇండియా డెమోక్రటిక్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా సంగమేశ్వర రావు నియామకం రాష్ట్ర కార్యదర్శిగా డాక్టర్ శేషగిరిరావు నియమితులయ్యారు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గుంతేటి వీరభద్రయ్య, సిహెచ్ కనకయ్య, బద్రు నాయక్, ఉపేంద్ర బాయి, కొరిపల్లి శ్రీనివాస్, గర్జన,జిల్లా కమిటీ సభ్యులు తెలగమల్ల గోవింద్, స్వర్ణ కుమార్, అంతోని సురేష్, వెంకటేశ్వర్లు, కె.వి రాఘువులు, లక్ష్మీపతి, వీరబాబు, సంజీవరావు, వెంకయ్య, కుక్కల రామకృష్ణ, ఎర్ర గంగాధర్, పాగి వెంకన్న తదితరులు పాల్గొన్నారు

జిల్లా మాదిగ విశ్రాంత ఉద్యోగుల -ప్రస్తుతమాదిగ ఉద్యోగుల విస్తృతస్థాయి సమావేశం



మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :

ఖమ్మం నగరంలోని సివిఆర్ ఫంక్షన్ హాల్ లో మాదిగ విశ్రాంతఉద్యోగుల మరియు రన్నింగ్ ఉద్యోగుల జిల్లా స్థాయి సమావేశం జరిగినది. ఈ సమాజంలో రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీలను ఎన్నుకోవడం జరిగినది. రాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగుల కమిటీ అధ్యక్షులుగా కొత్తపల్లి గురు ప్రసాద్ రావు కార్యదర్శిగా డాక్టర్ పి ప్రసాద్, ఎం.ఆర్.ఇఎఫ్ జిల్లా కమిటీ అధ్యక్షులుగా మడుపల్లి రాము రిటైర్డ్ కార్యదర్శిగా చెరుకుపల్లి వెంకయ్య రిటైర్డ్ హెచ్ ఎం జిల్లా మాదిగ ఉద్యోగుల అధ్యక్షుడిగా మేళ్లచెరువు బాబు కార్యదర్శిగా పొట్ట పెంజర రాము ఎన్నుకోబడ్డారు. ఈ సమావేశంలో జిల్లా రాష్ట్ర కమిటీ ఉద్యోగుల సమస్యలను విశ్రాంతి ఉద్యోగుల సమస్యలను మందకృష్ణ మాది గారి నాయకత్వాన్ని బలపరుస్తూ ఈ సమావేశం ఏర్పాటు చేయనైనది.భవిష్యత్తులో జాతి పట్ల కృష్ణన్న ఎటువంటి నిర్ణయం తీసుకున్న ఆ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని ఈ సమావేశం తీర్మానం చేయడమైనది.. ఈ సమావేశానికి జిల్లా నలుమూల నుండి పెద్ద సంఖ్యలో మాదిగ ఉద్యోగులు పాల్గొన్నారు.

వాడవాడల్లో హనుమాన్ మాలాధారణ భక్తుల నగర సంకీర్తన

పురవీధుల గుండా కొనసాగిన ఊరేగింపు

అన్ని దేవాలయాల్లో పూజలు

భూపాలపల్లి/గణపురం మీడియా టుడే మే 10





గణపురం మండల కేంద్రంలో హనుమాన్ మాల ధారణ భక్తులు ఆదివారం నగర సంకీర్తన నేత్రపర్వంగా నిర్వహించారు. మొదట హనుమాన్ కు ప్రత్యేక అభిషేకం నిర్వహించి పట్టు వస్త్రాలు పూలమాలలతో అలంకరించి నగర సంకీర్తన ప్రారంభించారు. దక్షిణముఖ ఆంజనేయస్వామి దేవాలయం నుండి సాయిబాబా దేవాలయం మీదుగా నగర సంకీర్తన ప్రారంభించారు. పురవీధుల గుండా హనుమాన్ మాలాధారణ భక్తుల నృత్యాల మధ్య ఘనంగా కొనసాగింది. నగర సంకీర్తన సందర్భంగా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. చివరగా శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించి నగర సంకీర్తన కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో అన్ని కుటీరాల గురుస్వాములు, కన్నె స్వాములు తదితరులు పాల్గొన్నారు.

చెరువులో మునిగి ఇంటర్ విద్యార్థి మృతి

మీడియా టుడే/మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా: కీసర మే 10



కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని యాద్గర్ పల్లి వద్ద విషాదం చోటుచేసుకుంది. మల్కాజ్గిరి మల్లికార్జున నగర్ కు చెందిన మదాని గౌరవ్ దత్త (17) అనే ఇంటర్ విద్యార్థి శనివారం చెరువులో మునిగి మృతి చెందాడు. స్నేహితులతో కలిసి అండర్ ది మూన్ కు వెళ్లిన వారు మద్యం సేవించి అనంతరం చెరువులో ఈతకు వెళ్లగా ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయాడు. మృతుడి తల్లి రేఖ ఫిర్యాదు మేరకు కీసర పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సభకు బయలుదేరిన బీజేపీ శ్రేణులు

చిన్నంబావి మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య

మీడియా టుడే న్యూస్ చిన్నంబావి మే 10



భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న బహిరంగ సభకు హాజరుకావడానికి చిన్నంబావి మండలానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీగా బయలుదేరారు. మూడు ప్రత్యేక బస్సులలో ఉత్సాహంగా తరలివెళ్లిన బీజేపీ శ్రేణులు పార్టీ జెండాలతో నినాదాలు చేస్తూ సభ విజయవంతం కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా బీజేపీ నాయకులు జగ్గారి శ్రీధర్ రెడ్డి, చిన్నంబావి మండల బీజేపీ అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య, మండల ప్రధాన కార్యదర్శి సంపత్ కుమార్ గణేష్ రెడ్డి వెంకటస్వామి భాస్కర్ శెట్టి భగవాన్ శేఖర్ శివుడు తదితర నాయకులు పాల్గొన్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి కార్యకర్తలు తరలివచ్చి సభ పట్ల తమ ఉత్సాహాన్ని చాటిచెప్పారు.ప్రధాన మంత్రి మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని నాయకులు పేర్కొన్నారు. సభ ద్వారా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల్లో మరింత అవగాహన పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

గణపురంలో విద్యుత్తు అంతరాయం

భూపాలపల్లి / గణపురం మీడియా టుడే మై 10

గణపురం సోమవారం రోజున ఉదయం 8:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు 11కేవ్ ఘనపూర్ టౌన్ ఫీడర్ లో చెట్లు కొట్టడం జరుగుతోంది కావున ఘనపూర్ టౌన్ ఫీడర్ పరిధి లోని విద్యుత్ వినియోగ దారులకు విద్యుత్ అంతరాయం ఉంటుంది, విద్యుత్ వినియోగదారులు గణపురం ఏ ఈ కే వెంకటరమణ సహకరించగలరని తెలిపారు

భవానీనగర్‌లో ప్రజలకు అవగాహన సదస్సు

- మాదకద్రవ్యాలు, మహిళల భద్రత, సైబర్ మోసాలపై పోలీసుల సూచనలు

ఉప్పల్, మే 6 (మీడియా టుడే ప్రతినిధి):



మల్లాపూర్ భవానీనగర్‌లో మైబెల్లీ ఎస్పై, సైబర్ కానిస్టేబుల్ అనిల్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. మాదకద్రవ్యాల నివారణ, మహిళల భద్రత, ట్రాఫిక్ నియమాల పాటింపు, ఆన్‌లైన్ మోసాల నివారణపై స్థానికులకు అవగాహన కల్పించారు .యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మహిళల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పోలీసులు తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, సైబర్ నేరాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక నివాసితులు పాల్గొన్నారు.

జువ్వాడి రత్నాకర్ రావుకు నివాళులు

రాయికల్-మీడియా టుడే-మే 10:



రాయికల్ పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద మాజీమంత్రి జువ్వాడి రత్నాకర్ రావు వర్ధంతి సందర్భంగా ఆదివారం జువ్వాడి అభిమానులు, కాంగ్రెస్ శ్రేణులు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

40 ఏళ్లుగా నెరవేరని హామీ శ్రీశైలం నిర్వాసితుల ఆర్తనాళాలు ఆత్మ ఘోష

శ్రీశైలం నిర్వాసితుల ఆత్మగోషతో పెబ్బేరు సభ కన్నీటి సంద్రమ్



మీడియా టుడే న్యూస్ చిన్నంబావి మే 10

"గ్రామాలు మునిగిపోయాయి... జీవితాలు కూడా మునిగిపోయాయి..! ఉద్యోగం వస్తుందనే ఆశతో యవ్వనం గడిచిపోయింది... ఇప్పుడు వయసు దాటిపోతోంది..!" అంటూ శ్రీశైలం నిర్వాసితులు పెబ్బేరు వేదికగా ఆవేదన వ్యక్తం చేశారు. 40 ఏళ్లుగా న్యాయం కోసం ఎదురుచూస్తున్న 67 గ్రామాల నిర్వాసితుల గుండె చప్పుడు ఆదివారం పెబ్బేరు జాగృతి స్కూల్ ఆవరణలో జరిగిన అత్యవసర సమావేశంలో వినిపించింది. కొల్లాపూర్, అల్లంపూర్, వనపర్తి తాలూకాలకు చెందిన ముంపు బాధితులు పెద్ద సంఖ్యలో హాజరై తమ దుస్థితిని కన్నీటి గాథగా వివరించారు. "ప్రభుత్వాలు మారాయి... పాలకులు మారారు... కానీ మా బతుకులు మాత్రం మారలేదు" అంటూ పలువురు నిర్వాసితులు ఆవేదనతో మాట్లాడారు.సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఉమ్మడి జిల్లాల మాజీ అధ్యక్షులు కేసిరెడ్డి దామోదర్ రెడ్డి, డాగోజీ రావు, కమలాకర్ మాట్లాడుతూ... 1981లో శ్రీశైలం ప్రాజెక్టు ముంపుతో 67 గ్రామాలు నీటిలో కలిసిపోయాయని గుర్తు చేశారు. కొన్ని గ్రామాలు నేటికీ పూర్తిస్థాయిలో పునరావాసం పొందలేదని, కూడవెల్లి శాగటూరు, ఉప్పలపాడు వంటి గ్రామాల ప్రజలు చెట్టుకొకరు గుట్టకొకరు తలదాచుకుంటూ బతుకుతున్నారని వాపోయారు.1986లో అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ప్రభుత్వం విడుదల చేసిన జీవో 98 ప్రకారం భూములు కోల్పోయిన ప్రతి కుటుంబానికి ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చిందని, అయితే నాలుగు దశాబ్దాలు గడిచినా ఆ జీవో అమలు కాలేదని మండిపడ్డారు.ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి నిర్వాసితులకు న్యాయం చేయాలని, మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి, మేఘారెడ్డి కలిసి ముఖ్యమంత్రిని కలసి సమస్య తీవ్రతను వివరించాలని సభ తీర్మానించింది. ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న సుమారు 2000 మంది నిరుద్యోగుల్లో కనీసం అర్హులైన వారికి అయినా తక్షణమే ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు."మా జీవితాలే ప్రాజెక్టుకు బలయ్యాయి... ఇప్పుడు ఉద్యోగం కూడా దక్కకపోతే మా పిల్లల భవిష్యత్తు ఏంటి..?" అంటూ పలువురు నిర్వాసితులు కన్నీటి పర్యంతమయ్యారు. ఉద్యోగాల కోసం ఎదురు చూస్తూనే చాలామంది ప్రాణాలు కోల్పోయారని, కొన్ని కుటుంబాలు రోడ్డున పడ్డాయని సభలో ఆవేదన వ్యక్తమైంది.జీవో 68ను సవరించి గ్రూప్-4 స్థాయి సూపర్ న్యూమరీ పోస్టుల ద్వారా ఉద్యోగాలు కల్పించే అవకాశం ప్రభుత్వానికి ఉందని, పాలకులు చిత్తశుద్ధితో ముందుకొస్తే నిర్వాసితుల జీవితాల్లో వెలుగు నింపవచ్చని నాయకులు పేర్కొన్నారు."ఇకనైనా ప్రభుత్వం స్పందించాలి... లేకపోతే నిర్వాసితుల ఆర్తనాదం మరింత ఉధృతమవుతుంది" అంటూ సభలో ఒక్కసారిగా నినాదాలు మార్మోగాయి.

కష్టకాలంలో అండగా నిలిచిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి గారికి ధన్యవాదాలు -- బడంపల్లి నరేష్

పరిగి మీడియా టుడే మే 10:-



పరిగి నియోజకవర్గ గౌరవ ఎమ్మెల్యే డాక్టర్ ఎ. ఞఎ వీశీష్ట్రుఅ =వసఎఎ గారికి బడంపల్లి నరేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కష్టకాలంలో ప్రతి సందర్భంలో తనకు అండగా నిలుస్తూ ధైర్యం చెప్పిన నాయకుడు ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి గారేనని ఆయన పేర్కొన్నారు.ఇటీవల తాండూరులో తన భార్య డెలివరీ కోసం హాస్పిటల్‌కు వెళ్లిన సమయంలో అత్యవసరంగా బ్లడ్ అవసరమైందని, డాక్టర్లు వెంటనే బ్లడ్ గ్రూప్ తీసుకురావాలని చెప్పారని నరేష్ వివరించారు. ఆ సమయంలో పరిస్థితి చాలా ఆందోళనకరంగా మారిందని, ఒకవైపు భార్య ఆరోగ్య పరిస్థితి సీరియస్‌గా ఉండగా మరోవైపు బ్లడ్ అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని తెలిపారు.అలాంటి సమయంలో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి గారికి ఫోన్ చేస్తానని చెప్పగానే అక్కడ ఉన్న వ్యక్తి వెంటనే స్పందించి బ్లడ్ ఇవ్వడం జరిగిందని నరేష్ తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే స్వయంగా వాట్సాప్ ద్వారా మెసేజ్ చేసి "ఏమైంది నరేష్" అని అడిగి పరిస్థితిని తెలుసుకోవడం తనను ఎంతో భావోద్వేగానికి గురి చేసిందన్నారు. ఎమ్మెల్యే స్థాయిలో ఉన్న నాయకుడు ఒక సాధారణ వ్యక్తిని గుర్తుపెట్టుకుని ఆప్యాయంగా మాట్లాడటం తనకు జీవితాంతం మరిచిపోలేని విషయం అని అన్నారు.ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి స్పందించే నాయకుడు రామ్మోహన్ రెడ్డి గారేనని, ఆయన చేసిన సహాయాన్ని జీవితాంతం మరిచిపోలేనని బడంపల్లి నరేష్ తెలిపారు. చివరగా ఎమ్మెల్యే గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

తమిళనాడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన జోసఫ్ విజయ్‌కు అభినందనలు తెలిపిన సోమనుగుర్తి శ్రీనివాస్

తమిళనాడు ప్రజలకు మంచి పాలన అందించాలని ఆకాంక్ష



వికారాబాద్ మీడియా టుడే మే 10:-

తమిళనాడు ముఖ్యమంత్రిగా ఈరోజు ప్రమాణ స్వీకారం చేసిన జీశీంవజూష్ట్ర ఎఱయిఎ గారికి కండ్లపల్లి మాజీ ఎంపీటీసీ సోమనుగుర్తి శ్రీనివాస్ హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తరఫున అలాగే తన వ్యక్తిగత తరఫున ఆయన ఈ శుభాకాంక్షలు తెలియజేశారు. జనసేవలో దీర్ఘకాలంగా ప్రజల మధ్య గుర్తింపు పొందిన నాయకుడిగా జోసఫ్ విజయ్ ముఖ్యమంత్రి బాధ్యతలు స్వీకరించడం ఒక చారిత్రాత్మక ఘట్టమని శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుని రాష్ట్ర అత్యున్నత పదవికి చేరడం ఆనందకరమని ఆయన అన్నారు. తమిళనాడు రాష్ట్ర అభివృద్ధికి కొత్త దిశలో, కొత్త ఆలోచనలతో ముందుకు సాగుతూ అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం అందించేలా పాలన కొనసాగించాలని ఆయన ఆకాంక్షించారు. ముఖ్యంగా యువతకు ఉపాధి అవకాశాలు పెంచడం, రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపించడం, విద్య మరియు వైద్య రంగాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అలాగే ప్రజా సమస్యల పరిష్కారంలో వేగం, పారదర్శకత, జవాబుదారీతనం ఉండేలా పాలన కొనసాగించాలని శ్రీనివాస్ కోరారు. ప్రజలతో నేరుగా అనుసంధానమై, వారి సమస్యలను దగ్గరగా అర్థం చేసుకుని ముందుకు వెళ్లాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా తమిళనాడు ప్రజలందరికీ శాంతి, సుభిక్షత, అభివృద్ధి కలగాలని సోమనుగుర్తి శ్రీనివాస్ ఆకాంక్షిస్తూ మరోసారి జోసఫ్ విజయ్ గారికి శుభాకాంక్షలు తెలిపారు

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి

పరిగి మీడియో టుడే మే 10:-




పరిగి పట్టణంలో నిర్వహించిన పలు వివాహ వేడుకల్లో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ ఎ. ఞఎ వీశీష్ట్రుఅ =వసఎఎ గారు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలతో కలిసి వివాహ కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వివాహ బంధం అనేది రెండు కుటుంబాలను కలిపే పవిత్రమైన బంధమని పేర్కొన్నారు. పరస్పర ప్రేమ, గౌరవం, అవగాహనతో ముందుకు సాగితే కుటుంబ జీవితం ఆనందంగా ఉంటుందని తెలిపారు. నూతన దంపతులు జీవితంలో సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.వివాహ వేడుకలకు హాజరైన ప్రజలు ఎమ్మెల్యే గారిని ఆప్యాయంగా స్వాగతించారు. ప్రజలతో మమేకమవుతూ ప్రతి కుటుంబ శుభకార్యంలో పాల్గొనడం ఎమ్మెల్యే ప్రత్యేకత అని స్థానిక నాయకులు పేర్కొన్నారు.అలాగే ఈ సందర్భంగా పలువురు స్థానిక ప్రజలు తమ ప్రాంత సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తానని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, యువజన సంఘాల సభ్యులు, పార్టీ కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాల జోరు-పట్టించుకోని అధికారులు

అడ్డగోలుగా అనుమతులు - అధికారుల తీరుపై ప్రజల విస్మయం

పత్తా లేని హైడ్రా



మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర సర్కిల్ మే 10

చెరువులు, కుంటలు అన్యాక్రాంతమవుతున్నాయి. ఎఫ్‌టీఎల్,బఫర్ జోన్ల పరిధిలో యథేచ్ఛగా నిర్మాణాలు వెలుస్తున్నాయి. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ చీర్యాల గ్రామం బాలాజీ ఎనక్లేవ్ లో ఎఫ్టిఎల్ బఫర్ జోన్ లో నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయి.అధికార పార్టీ నాయకులతో కొంతమంది అక్రమార్కులు జత కలసి సర్వే నం 220/3,335,336 ఎఫ్ టి ఎల్,బఫర్‌జోన్ లో అక్రమంగా పర్మిషన్ లు తీసుకొని అట్టి స్థలంలో అక్రమ నిర్మాణాలను సాగిస్తున్నారు.ఇరిగేషన్ అధికారులు సర్వే చేసి ఎఫ్ టిఎల్ బఫర్ జోన్ అని నిర్ధారించి,పలు మార్లు లిఖిత పూర్వకంగా మున్సిపల్ అధికారులకు రిపోర్ట్ ఇచ్చిన,నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు.

హైడ్రా దృష్టి సారించెన....

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెరువులను,కుంటలను,నాళాలను కాపాడాలనే మంచి ఉద్దేశంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా)ను ఏర్పాటు చేసి మరీ కాపాడుతుంటే,ఇంకో పక్క కొంత మంది అవినీతి అధికారులతో రాజకీయ నాయకులు కుమ్మక్కై,చెరువులలో విచ్చల విడిగా ఇంటి పర్మిషన్లు తీసుకొని,దగ్గరుండి మరి నిర్మాణాలు జరిపిస్తున్నారు.హైడ్రా దృష్టి పెట్టక ముందే రియాల్టర్లు ప్లాట్లు,ఇండ్లు నిర్మించి అమాయక ప్రజలకు విక్రయిస్తున్నారు. అందుకే హైడ్రా అదికారులు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకుంటేనే కొనుగోలు దారులు నష్టపోకుండా ఉంటారని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

మీడియా టుడే
సోమవారం, మే11, 2026

నీటి సంపులో పడి మూడేళ్ల చిన్నారి మృతి

-జన్వాడ గ్రామంలో విషాదం.. కన్నీరుమున్నీరైన కుటుంబ సభ్యులు

శంకర్ పల్లి10మే(మీడియా టుడే):



శంకర్‌పల్లి మండలం జన్వాడ గ్రామంలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది.గ్రామానికి చెందిన కాట్నే శేఖర్ కుమార్తె ప్రియాన్ష (3) ప్రమాదవశాత్తూ నీటి సంపులో పడి మృతి చెందింది.ఈ విషాద సంఘటన గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది.స్థానికుల వివరాల ప్రకారం.. చిన్నారి ప్రియాన్ష ఇంటి వద్ద ఆడుకుంటూ ఉండగా సమీపంలోని నీటి సంపు వద్దకు వెళ్లింది.ఈ క్రమంలో ప్రమాదవశాత్తూ సంపులో జారి పడింది. కొంతసేపటి వరకు చిన్నారి కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురై చుట్టుపక్కల వెతికారు. అనంతరం నీటి సంపులో చిన్నారి మృతదేహం కనిపించడంతో కుటుంబ సభ్యులు గుండెలవిసేలా రోదించారు.సమాచారం అందుకున్న స్థానికులు, గ్రామస్థులు సంఘటనా స్థలానికి చేరుకుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. చిన్నారి మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ప్రియాన్ష మృతి ప్రతి ఒక్కరినీ కలచివేసింది.ఈ ఘటన నేపథ్యంలో చిన్నపిల్లలు ఆడుకునే ప్రదేశాల వద్ద తల్లిదండ్రులు మరింత అప్రమత్తంగా ఉండాలని స్థానికులు సూచిస్తున్నారు. అలాగే గ్రామాల్లో ఉన్న నీటి సంపులు, బావులు, ట్యాంకులకు తప్పనిసరిగా భద్రతా కవర్లు ఏర్పాటు చేయాలని గ్రామస్థులు అధికారులను కోరుతున్నారు..

వేప చెట్టు ప్రాణం తీశారు

రాయికల్-మీడియా టుడే-మే 10:



మనిషికి ప్రాణ వాయువు... నీడను ఇచ్చే వేప చెట్టును చంపేస్తున్నారు. రాయికల్ పట్టణంలో నిత్యం రద్దీగా ఉండే పటేల్ విగ్రహం వద్ద 15ఏళ్ల క్రితం వేప చెట్టును కాండం వద్ద కట్ చేశారు. కాండం కట్ చేయడంతో రోజు కొంత రోజు కొంత చెట్టు ఎండిపోయినది. ప్రకృతిని కాపాడాల్సిన మనుషులు చెట్లను నరుకుతుంటే పాణుల మనుగడకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉంది.

మాతృత్వానికి మకుటం

రామచంద్రపురం(మే10



సమాజ నిర్మాణంలో తల్లి పాత్ర కేవలం ఒక కుటుంబానికే పరిమితం కాదు, అది యావత్ మానవాళి పురోగతికి మూలస్తంభం. ఈ గొప్ప భావనను చాటిచెబుతూ, ప్రపంచ మాతృ దినోత్సవం సందర్భంగా పటాన్‌చెరులోని వీణ= ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక విశిష్టమైన సేవా కార్యక్రమం నిర్వహించబడింది. సంస్థ కో-ఫౌండర్ మరియు సామాజిక కార్యకర్త మాద్రి పృథ్వీరాజ్ తన తల్లి శ్రీమతి మాద్రి తులసి లక్ష్మి తో కలిసి కొత్తగా తల్లులైన మహిళలకు 'బేబీ కిట్లు' పంపిణీ చేసి వారి పట్ల తమకున్న గౌరవాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్ మాట్లాడుతూ, మాతృత్వపు కొత్త ప్రయాణాన్ని ప్రారంభించిన మహిళలకు అండగా ఉండటం సమాజ బాధ్యత అని పేర్కొన్నారు. "ప్రతి తల్లి ఆరోగ్యం, మరియు వారు గౌరవంగా జీవించేలా చూడటమే మా లక్ష్యం" అని ఆయన వ్యాఖ్యానించారు. కేవలం మాటలకే పరిమితం కాకుండా, గడిచిన నాలుగేళ్లుగా తల్లుల సంక్షేమం కోసం తమ ఫౌండేషన్ నిరంతరం కృషి చేస్తోందని వివరించారు.వీణ= ఫౌండేషన్: బహుముఖ సేవా కార్యక్రమాల వేదికవీణ= ఫౌండేషన్ కేవలం ఒక కార్యక్రమానికి పరిమితం కాకుండా, పటాన్‌చెరు నియోజకవర్గంలో వివిధ సామాజిక అంశాలపై లోతైన ముద్ర వేస్తోందిమహిళా సాధికారత: మహిళల భద్రత కోసం సెల్ఫ్ డిఫెన్స్ (ఆత్మరక్షణ) శిక్షణ శిబిరాలను నిర్వహించడం ద్వారా వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపుతోంది.పర్యావరణ పరిరక్షణ: పర్యావరణాన్ని కాపాడే ఉద్దేశంతో గత ఏడు సంవత్సరాలుగా వేల సంఖ్యలో మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తోంది.మానవత్వం: అనాథ శవాలకు గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించడం వంటి కార్యక్రమాలు ఈ సంస్థ యొక్క మానవీయ కోణాన్ని ప్రతిబింబిస్తాయి.వైద్యం ఉ విద్య: పేదలకు ఉచిత ఆరోగ్య శిబిరాలు మరియు ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు విద్యా సహాయం అందిస్తూ అండగా నిలుస్తోంది.యువ నాయకత్వంలో సామాజిక మార్పు మాద్రి పృథ్వీరాజ్ వంటి యువ నాయకులు రాజకీయాలకు అతీతంగా, సామాజిక బాధ్యతతో పనిచేయడం గమనార్హం. కేవలం పండుగలు లేదా ప్రత్యేక రోజుల్లోనే కాకుండా, నిరంతరాయంగా ప్రజలతో మమేకమవుతూ సేవా కార్యక్రమాలు నిర్వహించడం వల్ల వీణ= ఫౌండేషన్ ప్రజల విశ్వాసాన్ని చూరగొంది. ఇది భవిష్యత్తులో పటాన్‌చెరు నియోజకవర్గ అభివృద్ధికి ఒక బలమైన పునాదిగా నిలుస్తుంది.ఈ కార్యక్రమం ముగింపులో శ్రీమతి మాద్రి తులసి లక్ష్మి మహిళలతో కలిసి కేక్ కట్ చేసి, మాతృ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం అక్కడి వారిలో ఎంతో ఉత్సాహాన్ని నింపింది.

ఇంటర్ యథాతథం

కళాశాలల యాజమాన్యాల హర్షం - ఇక అడ్మిషన్ల జాతర



కరీంనగర్ టౌన్, మే 10

ఈ విద్యా సంవత్సరంలో ఇంటర్ కళాశాలలు యథా తథంగా కొనసాగనున్నాయి. పాఠశాల విద్యలో ఇంటర్మీడియట్ విద్యను విలీనం చేసే ప్రక్రియకు బ్రేక్ పడింది. ఈమేరకు ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రస్తుత విద్యాసంవత్సరంలో ఇంటర్మీడియట్ విద్యను కొనసాగించాలని స్పష్టం చేయడంతో విలీనంపై నెలకొన్న సస్పెన్షన్‌కు తెరపడింది. ప్రభుత్వం తీసుకున్న ఈ తాజా నిర్ణయంపై ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ జూనియర్ కళాశాలల యాజమాన్యాలు, లెక్చరర్లతోపాటు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జాతీయ విద్యావిధానంలో పదవ తరగతి తర్వాత ఇంటర్మీడియట్‌కు బదులుగా ౦2 కొనసాగిస్తుండడంతో 2026-27 విద్యాసంవత్సరంలోనే పాఠశాల విద్యలో ఇంటర్మీడియట్‌ను విలీనం చేస్తారని చెబుతూ వచ్చారు.

అడ్మిషన్లపై సందిగ్ధం

ప్రతి యేడాది మాదిరిగానే ఈయేడూ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ కార్యదర్శి ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో అడ్మిషన్లకు షెడ్యూల్ జారీ చేశారు. ప్రభుత్వం విలీనం చేయాలని నిర్ణయించిందనే కారణంగా మరుసటి రోజు ఆ ఉత్తర్వులను రద్దు చేశారు. దీంతో ఇంటర్మీడియట్ బోర్డు రద్దు అవుతుందని తెలియడంతో కళాశాలల యాజమాన్యాలు తీవ్రస్థాయిలో వ్యతిరేకించి ఈ నిర్ణయాన్ని రద్దు చేసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ నేపథ్యంలో ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలు ఎక్కడికక్కడే నిలిచి పోయాయి. ప్రతి సంవత్సరం పదో తరగతి పబ్లిక్ పరీక్షలు పూర్తికాక ముందు నుండే ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఫోన్లు చేసి ముందుగా రిజిస్ట్రేషన్ చేయించుకుంటే ఫీజులో రాయితీ కల్పిస్తామని ప్రకటిస్తుంటాయి. ఈ యేడు ఇంటర్ విద్యను విలీనం చేస్తామనడంతో ప్రవేశాలను నిలిపివేశారు. కొంత మంది కళాశాలల యాజమాన్యాలు రిజిస్ట్రేషన్ చేసుకోగా చాలా మంది అధికారికంగా ఇంకా అడ్మిషన్ల ప్రక్రియ చేపట్టలేదు. సాధారణంగా మే 8 నుంచి మే 31వ తేదీ వరకు అధికారికంగా అడ్మిషన్ల ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. జూన్ 1 నుంచి అడ్మిషన్ల ప్రక్రియను పూర్తి చేసి తరగతులను ప్రారంభిస్తారు. ఈసారి విలీనం కారణంగా అడ్మిషన్ల ప్రక్రియ నిలిచి పోవడంతో విద్యార్థులు, తల్లిదండ్రులే కాకుండా కళాశాలల నిర్వాహకులు ఎటూ తేల్చుకోలేక పోయారు.

జిల్లాలో 105 జూనియర్ కళాశాలలు

జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్, సోషల్ వెల్ఫేర్, మోడల్ స్కూల్స్ కలిపి మొత్తం 105 జూనియర్ కళాశాలలు ఉన్నాయి. వీటిలో 55 ప్రైవేట్, 11 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, మిగిలినవి సోషల్ వెల్ఫేర్, మోడల్ స్కూల్ ఉన్నాయి. వీటిలో ప్రతి విద్యాసంవత్సరంలో ఫస్ట్, సెకండ్ ఇయర్లలో కలిపి 36 వేలకు పై చిలుకు విద్యార్థులు చదువుతుంటారు. ఫస్ట్ ఇయర్‌లో 18 వేల నుంచి 20 వేల వరకు అడ్మిషన్లు తీసుకుంటారు. ఇంటర్మీడియట్ విద్య విలీనం ప్రతిపాదన చేయకుంటే ఇప్పటికే 10 వేల మంది విద్యార్థుల అడ్మిషన్లు పూర్తయ్యేయి. ఇంటర్ విలీనంతో అడ్మిషన్లు ఆగిపోయాయి. ఈనెలాఖరు వరకు అడ్మిషన్లు పూర్తి చేయాల్సి ఉంటుంది. దీంతో కొంత ఇబ్బందులు తప్పవని, ప్రభుత్వం విలీనం ప్రతిపాదనను తాత్కాలికంగా రద్దు చేయడం హర్షణీయమని జూనియర్ కళాశాలల యాజమాన్యాలు, ప్రిన్సిపాల్స్, లెక్చరర్ల సంఘాలు సంతోషం వ్యక్తం చేశాయి. తిరిగి విలీనం చేయాలనుకుంటే అన్ని వర్గాలతో చర్చించి కళాశాలలకు నష్టం జరుగకుండా ప్రణాళికాబద్ధంగా నిర్ణయం తీసుకోవాలని ఆయా సంఘాలు కోరుతున్నాయి.

ఇంటింటికీ వెళ్లి బొట్టుపెట్టి కరపత్రాలు పంచి

హిందూ ఏక్తా యాత్రకు ఆహ్వానిస్తున్న కాషాయ శ్రేణులు
ఎల్లుండి జరగబోయే హిందూ ఏక్తా యాత్రకు చకచకా ఏర్పాట్లు
గతం కంటే ఘనంగా జోష్ నింపుందుకు సిద్ధమైన కేంద్ర మంత్రి బండి సంజయ్
వినూత్న రీతిలో కళారూపాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకోనున్న ఏక్తా యాత్ర
పిల్లాపాపలతో ఏక్తా యాత్ర ర్యాలీని చూసేలా ఏర్పాట్లు చేస్తున్న కాషాయ దళం
లిఒక్కడితో మొదలై....హిందువులంతా సంఘటితమై.... లి
16 ఏళ్లుగా అప్రతిహతంగా కొనసాగుతున్న హిందూ ఏక్తా యాత్ర
ఊరూవాడా కరపత్రాల పంపిణీ
స్వయంగా గోడలపై పెయింటింగ్ వేస్తూ యాత్రకు ఆహ్వానిస్తున్న కాషాయ దళం
రాజకీయాలకు అతీతంగా కొనసాగుతున్న హిందువులను సంఘటితం చేయడమే లక్ష్యం
వివిధ కళారూపాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో ఏటా ఆకట్టుకుంటున్న హిందూ ఏక్తా యాత్ర
లికరీంనగర్ పార్లమెంట్ తోపాటు రాష్ట్రం నలుమూలల నుండి యాత్రకు తరలివచ్చేందుకు సిద్ధమైన హిందుత్వ వాదులు



ఉమ్మడి కరీంనగర్

హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ఈనెల 12న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'హిందూ ఏక్తా యాత్ర'కు ఏర్పాట్లు చకచకా కొనసాగుతున్నాయి. హిందువులందరినీ సంఘటితం చేయడమే లక్ష్యంగా ప్రతి ఏటా బాల గంగాధర్ తిలక్ గణేశ్ ఉత్సవాలను ప్రారంభించిన సంగతి తెలిసిదే. అదే స్ఫూర్తితో హిందువులందరినీ రాజకీయాలకు అతీతంగా సంఘటితం చేయాలనే లక్ష్యంతో సరిగ్గా 16 ఏళ్ల క్రితం బండి సంజయ్ కుమార్ గుప్పెడు మందితో కరీంనగర్ లో "హిందూ ఏక్తా యాత్ర"ను ప్రారంభించారు. ఇంతింతై వటుడింతై అన్నట్లుగా గుప్పెడు మంది నుండి వందలుగా, వేలుగా హిందువులంతా తరలివచ్చి హిందూ ఏక్తా యాత్రలో పాల్గొంటున్నారు. ప్రతి ఏటా హిందూ ఏక్తా యాత్రకు వచ్చే హిందువుల సంఖ్య పెరుగుతూనే ఉంది. గత ఏడాది సైతం భారీ సంఖ్యలో జనం తరలివచ్చారు. ఈసారి అంతకు మించి ప్రజలు హాజరవుతారని అంచనా వేస్తున్నారు. అందుకు తగినట్లుగా ఏర్పాట్లు చేస్తున్నారు.

గతంకంటే మిన్నగా...

గతానికి భిన్నంగా ఈసారి 'హిందూ ఏక్తా యాత్ర'కు రావాలంటూ కాషాయ శ్రేణులు, కార్పొరేటర్లు ఇంటింటికీ వెళ్లి బొట్టు పెట్టి ఆహ్వానిస్తున్నారు. కరపత్రాలను పంపిణీ చేస్తున్నారు. కాషాయ శ్రేణులు తమ తమ డివిజన్లలోని, కాలనీల్లోని గోడలపై 'హిందూ ఏక్తా యాత్ర'కు తరలి రావాలంటూ స్వయంగా వాల్ పెయింటింగ్ రాశారు. సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. వేసవిలో ఇబ్బంది లేకుండా....బండి సంజయ్ ఆధ్వర్యంలో ఈనెల 12న సాయంత్రం 4 గంటలకు కరీంనగర్ లోని వైశ్యా భవన్ నుండి ప్రారంభమయ్యే ఏక్తా యాత్ర కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు జనం ఉత్సాహం చూపుతుండటంతో వారికి ప్రత్యేకంగా రవాణా సదుపాయం కల్పించేందుకు కాషాయ శ్రేణులు సిద్ధమయ్యాయి. మరోవైపు ఎండాకాలం కావడంతో ఏక్తా యాత్రలో పాల్గొనే వారికి కాషాయ శ్రేణులు, హిందుత్వ వాదులు, వ్యాపారులు స్వచ్ఛందంగా మంచినీళ్లు, మజ్జిగ, ఇతర ఆహార పానియాలను అందుబాటులో ఉంచేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

హిందూ ఏక్తా యాత్ర ఆరంభమయ్యేది ఇలా...

కరీంనగర్
లోని వైశ్య భవన్ నుండి 12న సాయంత్రం 4 గంటలకు హిందూ ఏక్తా యాత్ర ర్యాలీ ప్రారంభం కానుంది. ర్యాలీ ఆరంభంలోనే వైశ్యాభవన్ వద్ద హిందుత్వ వాదులను ఉద్దేశించి బండి సంజయ్ ప్రసంగిస్తారు. అనంతరం వైశ్యా భవన్ నుండి ప్రారంభమయ్యే ర్యాలీ రాజీవ్ చౌక్, టవర్ సర్కిల్, గంజ్, కమాన్ , వన్ టౌన్, వెంకటేశ్వర టెంపుల్, అమరవీరుల స్థూపం, జయశంకర్ సర్కిల్, రాజీవ్ చౌక్ మీదుగా తిరిగి వైశ్య భవన్ కు చేరుకుంటుంది. ఇక్కడే హిందూ ఏక్తా యాత్రను ముగిస్తారు. ఈ యాత్రకు కులాలను పక్కన పెట్టి హిందువులంతా రావాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఇచ్చిన పిలుపు మేరకు రాజకీయాలకు అతీతంగా వివిధ పార్టీల కార్యకర్తలంతా ఈ యాత్రకు హాజరవుతుండటం విశేషం. ముఖ్యంగా వివిధ కుల సంఘాల నాయకులంతా సంఘీభావం తెలిపారు. వీరితోపాటు వివిధ వృత్తి సంఘాలు, ధార్మిక సంస్థలు, కళాకారులు, కార్మిక సంఘాల నాయకులు ఈ యాత్రలో పాల్గొనబోతోన్నాయి. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ
ఆకట్టుకోనున్న కళారూపాలు, సాంస్కృతిక ప్రదర్శనలుదాదాపు 6 గంటలపాటు కొనసాగే హిందూ ఏక్తా యాత్రలో పాల్గొనే హిందుత్వ వాదులు, కరీంనగర్ పట్టణ ప్రజలను ఆకట్టుకునేలా వివిధ రూపాల్లో కళా ప్రదర్శనలు నిర్వహించనున్నారు. ఇప్పటికే కేరళ నుండి హనుమంతుడు, హైదరాబాద్ నుండి శ్రీరాముడి విగ్రహాలను కరీంనగర్ కు తరలిస్తున్నారు. ఢిల్లీ నుండి ప్రత్యేక వేషధారణలతో ఆకట్టుకునే కళాకారులను రప్పిస్తున్నారు. కేరళ నుండి డప్పు వాయిద్య కళాకారులు వస్తున్నారు. ప్రత్యేకంగా సిరిసిల్ల నుండి ప్రతి ఏటా ధ్వజాలు రాబోతున్నాయి.

జోష్ నింపేందుకు సిద్ధమైన కేంద్ర మంత్రి

లిగత కొద్దిరోజులుగా జరుగుతున్న పరిణామాలతో ప్రజల్లో అయోమయం నెలకొన్న నేపథ్యంలో "హిందూ ఏక్తా యాత్ర" సందర్భంగా వాటన్నింటినీ పటా పంచలు చేస్తూ హిందుత్వ వాదుల్లో జోష్ నింపేందుకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సిద్ధమయ్యారు. ముఖ్యతో తనతోపాటు రాష్ట్రంలోని అనేక మంది హిందుత్వ వాదులపైనా, కుటుంబ సభ్యులపైనా లౌకిక వాద ముసుగులో కొనసాగుతున్న దాడులను ఎండగడుతూ హిందుత్వ వాదులందరినీ ఏకతాటిపైకి తీసుకురావడమే లక్ష్యంగా హిందూ ఏక్తా యాత్రను కొనసాగించనున్నారు.

మాతృదినోత్సవం తల్లి ప్రేమను, త్యాగాలను గుర్తుచేసుకునే ప్రత్యేక రోజు

ప్రపంచవ్యాప్తంగా మే నెల రెండో ఆదివారం జరుపుకుంటారు


కల్వ్ ర్.10.మే.(

మొదలైన చరిత్ర

అమెరికాలో అన్నా జార్విస్ తన తల్లి జ్ఞాపకార్థం 1908లో మొదటిసారి జరిపింది. 1914లో అధ్యక్షుడు వుడ్రో విల్సన్ దీనిని జాతీయ సెలవుగా ప్రకటించారు.?
గ్రీక్ దేశంలో 'మదర్ ఆఫ్ గాడ్స్' రియా దేవతకు నివాళి రూపంలో పురాతన కాలంలో కూడా ఇలాంటి ఉత్సవాలు జరిగాయి.?

ప్రాముఖ్యత

పుట్టినప్పటి నుంచి పిల్లలను కాపాడుకునే తల్లి కష్టాలు, త్యాగాలు ఈ రోజు గుర్తుచేస్తాయి. తల్లి ప్రేమ అపారమైనది, పిల్లల కోసం ఏ త్యాగానికైనా సిద్ధంగా ఉంటుంది.?ఈ దినోత్సవం తల్లి గొప్పతనాన్ని ఆఘ్రాణం చేసి, ప్రతి సంవత్సరం ఘనంగా జరుపుకుంటారు.?అన్నా జార్విస్ అమెరికన్ సామాజిక కార్యకర్త, మాతృదినోత్సవ స్థాపకురాలు.?పుట్టుక-ప్రారంభ జీవితం
1864 మే 1న వెబ్‌స్టర్, వెస్ట్ వర్జీనియాలో పుట్టారు. తన తల్లి అన్న్ రీవ్స్ జార్విస్ స్వయం సేవకురాలిగా మాతృదినోత్సవ ఆలోచనను ప్రతిపాదించింది.?ఆమె తల్లి మరణానంతరం 1908లో మొదటి మాతృదినోత్సవాన్ని గ్రాఫ్టన్ చర్చిలో జరిపించారు..ఈ చిత్రంలో అన్నా జార్విస్ 1900లలో ఉన్న ఫోటో, తన ప్రభావక కార్యక్రమాలకు ముందు.మాతృదినోత్సవ పోరాటం1914లో అధ్యక్షుడు వుడ్రో విల్సన్ దీనిని జాతీయ సెలవుగా ప్రకటించారు. ఆమె లెటర్లు, ప్రసంగాల ద్వారా 45 రాష్ట్రాల్లో వ్యాప్తి చేశారు.? తర్వాతి జీవితం-మరణం వాణిజ్యీకరణకు వ్యతిరేకంగా పోరాడి, ఆర్థిక ఇబ్బందులు, మానసిక సమస్యలతో 1948 నవంబర్ 24న వెస్ట్ చెస్టర్, పెన్సిల్వేనియాలో మరణించారు.?భారతదేశంలో అంతర్జాతీయ మాతృ దినోత్సవాన్ని 20వ శతాబ్దం ప్రారంభంలో, ముఖ్యంగా 1900ల తొలి దశల నుంచి పాశ్చాత్య ప్రభావంతో ప్రారంభించారు. ఇది మే నెలలో రెండవ ఆదివారం జరుపుకుంటారు, మరియు ఇప్పుడు ప్రతి సంవత్సరం విస్తృతంగా జరుగుతోంది మాతృ దినోత్సవం ప్రారంభం అమెరికాలో అన్నా జార్విస్ 1908లో తన తల్లి జ్ఞాపకార్థం మొదట జరిపింది, ఇది ప్రపంచవ్యాప్తంగా వ్యాపించింది. భారతదేశంలో కూడా ఇదే సమయంలో ప్రారంభమైంది, ఇప్పుడు 2026లో మే 10న జరుగుతుంది పిల్లలకు అవశ్యకత పిల్లలు తల్లి ప్రేమ, త్యాగాలను గుర్తుంచుకోవడానికి, ఆమె పట్ల కృతజ్ఞత వ్యక్తపరచడానికి ఈ దినోత్సవం సహాయపడుతుంది. ఇది కుటుంబ బంధాలను బలోపేతం చేస్తుంది మరియు పిల్లల్లో గౌరవ భావాన్ని పెంచుతుంది ?.భారతదేశంలో మాతృ దినోత్సవాన్ని మే నెలలో రెండవ ఆదివారం (2026లో మే 10) ఘనంగా జరుపుకుంటారు. పిల్లలు తల్లులకు ప్రత్యేక బహుమతులు, కార్డులు ఇస్తూ, ఆహ్లాదంగా గడుపుతారు పిల్లలు తల్లులకు ఉష్ణమైన భోజనం తయారు చేసి, ఇంట్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. తల్లి పట్ల కృతజ్ఞత తెలియజేసే కవితలు, పాటలు పాడతారు ?సామాజిక కార్యక్రమాలుపాఠశాలలు, కళాశాలల్లో మాతృ దినోత్సవ స్పెషల్ ప్రోగ్రాములు, పోటీలు జరుగుతాయి. షాపింగ్ మాల్స్‌లో ప్రత్యేక ఆఫర్లు, రెస్టారెంట్లలో డిన్నర్ ప్యాకేజీలు అందుబాటులో ఉంటాయి ?.సాంస్కృతిక ముఖ్యతభారతీయ సంప్రదాయంలో తల్లిదండ్రులను దైవాలుగా భావిస్తారు, కానీ పాశ్చాత్య ప్రభావంతో ఈ దినాన్ని ఆధునికంగా జరుపుకుంటారు .మాతృ దినోత్సవ నిర్వహణలో పిల్లలు కార్డులు, బహుమతులు ఇచ్చి తల్లి పట్ల కృతజ్ఞత వ్యక్తపరుస్తారు. తల్లి పిల్లల పెరుగుదల, భావోద్వేగ మద్దతు, కుటుంబ బంధాల్లో కీలక పాత్ర పోషిస్తుంది పిల్లల పాత్ర పిల్లలు తల్లికి ఉష్ణమైన భోజనం, పాటలు, కవితలు సమర్పించి ఆనందం కలిగిస్తారు. పాఠశాలల్లో పోటీలు, కార్యక్రమాల ద్వారా గౌరవం చెల్లిస్తారు తల్లి ప్రాముఖ్యత తల్లి పోషణ, భావోద్వేగ మద్దతు, మల్టీ-టాస్కింగ్‌తో పిల్లల వికాసాన్ని నడిపిస్తుంది. హిందూ శాస్త్రాల్లో తల్లిని భూమి కంటే బరువైనదిగా, దైవంగా పేర్కొంటారు ?.పరస్పర ప్రయోజనాలుఈ దినోత్సవం పిల్లల్లో గౌరవ భావం, తల్లిలో సంతోషాన్ని పెంచుతుంది. కుటుంబాల్లో బంధాలు బలపడతాయి ?.ఐఏఎస్, ఐపీఎస్ స్థానాల్లో అత్యున్నతంగా ఉన్న పిల్లల వెనుక తల్లి త్యాగాలు, మార్గదర్శకత్వం కీలకం. మాతృ దినోత్సవ సందర్భంగా ఈ గొప్పతనాన్ని గుర్తుచేసుకుంటూ, తల్లి పాత్ర అవిభాజ్యమైనదని గుర్తించాలి తల్లి పాత్రతల్లి పిల్లలకు శిక్షణ, ప్రోత్సాహం, త్యాగాలతో ఉపస్క విజయానికి మార్గపరిచయం చేస్తుంది. మహబూబ్‌నగర్‌లో ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు తమ విజయ రహస్యంగా తల్లి పాత్రను చెబుతున్నారు ?.ఉదాహరణలు తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, మౌర్యలు తమ తల్లి తీర్చిదిద్దిన బిడ్డలుగా ఐఏఎస్‌లుగా మారారు. ఈ విజయాల వెనుక తల్లి ఆదర్శం ఉందని చెబుతున్నారు ?.
అవశ్యకత కుటుంబం, సమాజం, దేశ నిర్మాణంలో తల్లి పాత్ర కీలకమని మంత్రి దామోదర రాజనర్సింహ, నారా లోకేష్‌లు మాతృ దినోత్సవ సందర్భంగా పేర్కొన్నారు. తల్లి రుణం తీర్చలేనిది..మహబూబ్‌నగర్‌కు చెందిన ఐఏఎస్ , ఐపీఎస్ అధికారులు తమ తల్లులను త్యాగమూర్తులు, ఆదర్శాలుగా వర్ణిస్తూ మాతృ దినోత్సవ సందర్భంగా గుర్తించారు. వారు డ్యూటీతో పాటు కుటుంబ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించిన తల్లుల ప్రేరణ వల్లే విజయం సాధించినట్టు చెప్పారు .తల్లి గుర్తింపు ఐఏఎస్ , ఐపీఎస్ లు తల్లిని "గొప్ప శ్రామికురాలు"గా, "క్షణం తీరిక లేని జీవనశైలి"లో కుటుంబానికి ప్రత్యేక సమయం కేటాయించినవారిగా చిత్రీకరించారు. ప్రతి తల్లి రోజుకు 26 సవాళ్లను ఎదుర్కొంటుందనే సర్వేను ఉదహరించి, తమ విజయ రహస్యంగా తల్లి త్యాగాలను చెప్పారు . ఐపీఎస్ సుష్మ ఉదాహరణ నాగర్‌కర్నూల్‌లోని సుష్మ తన నలుగు, ఏడేళ్ల కొడుకులకు 24 గంటల ఆహారం ముందుగానే రెడీ చేసి, వీడియో కాల్స్‌తో పర్యవేక్షిస్తూ రెండు పాత్రలు పోషిస్తున్నానని చెప్పింది. ఇలాంటి తల్లులే తమ బిడ్డలను అత్యున్నత స్థానాలకు చేర్చారని గుర్తించారు ?.సామాన్య ప్రజల గుర్తింపుప్రజలు తల్లులను ఆనాటి జ్ఞాపకాలతో గుర్తుచేసుకుంటూ, డ్యూటీ తర్వాత కూడా పిల్లలకు రుచులు వండి పెట్టే "నిజమైన స్వరూపం"గా కొనియాడారు .అన్ని రంగాల్లో పిల్లలను తీర్చిదిద్దాలనే తపనలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకం. మాతృ దినోత్సవ సందర్భంగా అధికారులు తమ విజయాల వెనుక తల్లిదండ్రుల త్యాగాలు, మార్గదర్శకత్వాన్ని గుర్తుచేసుకుంటూ, బంద్రోత నుంచి ఉన్నత స్థానాల వరకు ప్రభావాన్ని చెబుతున్నారుఅధికారుల అనుభవాలుమహబూబ్‌నగర్ ఐఏఎస్ , ఐపీఎస్ లు తల్లిని "ఆదర్శం"గా, "24 గంటల శ్రామికురాలు"గా వర్ణించారు. నాగర్‌కర్నూల్ ూ× సుష్మ తన పిల్లలకు డ్యూటీతో పాటు ఆహారం, పర్యవేక్షణ అందించి రెండు పాత్రలు పోషిస్తూ విజయానికి మార్గం సుగమం చేసినట్టు చెప్పింది . బంద్రోత నుంచి ఉన్నతి చిత్తూరు కలెక్టర్ వెంకటేశ్వర్, మౌర్యలు తల్లి కలలు నెరవేర్చుకున్నారని,



ఆమె త్యాగాలు బంద్రోత స్థితి నుంచి ూూ స్థానానికి చేర్చాయని గుర్తించారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ కుటుంబ-సమాజ నిర్మాణంలో తల్లి పాత్ర కీలకమని పేర్కొన్నారు . తల్లిదండ్రుల అవశ్యకత భారతీయ సంప్రదాయంలో తల్లిదండ్రులు దైవాలు; వారి ప్రోత్సాహం, శిక్షణ అన్ని రంగాల్లో (ఖురాజ, వ్యాపారం, క్రీడలు) విజయానికి పునాది. ఈ తపన లేకుండా ఉన్నతి అసాధ్యమని అధికారులు ఒక్కసారిగా చెబుతున్నారు ?.విద్యలో తల్లిదండ్రుల పాల్గొనడం పిల్లల్లో ఆసక్తి, విశ్వాసాన్ని పెంచి, ఉత్తమ ఫలితాలకు దారితీస్తుంది. పరిశోధనలు తల్లిదండ్రుల మద్దతు ఉన్న పిల్లలు ఉన్నత విద్యలో పట్టభద్రత ఎక్కువగా ఉంటుందని చూపిస్తున్నాయి ?.ప్రేరణ మరియు విశ్వాసంతల్లిదండ్రులు చదువుకు ప్రాధాన్యత ఇచ్చి, పాఠశాల వ్యవహారాల్లో పాల్గొన్నప్పుడు పిల్లలు ప్రేరణ పొంది, భావోద్వేగ మద్దతు వల్ల విజయవంతులవుతారు. ఇది దీర్ఘకాలికంగా అకడమిక్ ప్రయోజనాలు ఇస్తుంది మెరుగైన ఫలితాలు తల్లి విద్యావంతురాలైతే పిల్లల మార్కులు బాగుపడతాయి, తండ్రి పాల్గొనడం సామాజిక-విద్యా ప్రభావాన్ని పెంచుతుంది. కలిసి పనిచేసినప్పుడు పాఠశాలలోనూ ఇంట్లోనూ విజయం ఖాయం ?.దీర్ఘకాలిక ప్రభావంప్రారంభ విద్యలో తల్లిదండ్రుల ప్రమేయం పిల్లల భవిష్యత్ విజయాలకు పునాది వేస్తుంది. క్రమశిక్షణ, సమయపాలన నేర్పి, ఒత్తిడి తగ్గించడం ద్వారా మొత్తం అభివృద్ధి సాధ్యమవుతుంది ?.పిల్లల చదువులో తల్లిదండ్రుల పాల్గొనడం విజయాన్ని రెట్టింపు చేస్తుంది. ముఖ్య విధానాలు ఉన్నాయి . 1. సమయపట్టిక రూపొందించడంపిల్లలకు చదువు, క్రీడలు, విశ్రాంతి కోసం టైమ్‌టేబుల్‌ను సెట్ చేయండి. ఇది క్రమశిక్షణ, సమయపాలన నైపుణ్యాలను పెంచుతుంది ?.2. ప్రోత్సాహాలు, బహుమతులు ఇవ్వంచడంమంచి మార్కులకు పుస్తకాలు, ఇష్ట వస్తువులు హుమతిగా ఇవ్వండి. టార్గెట్‌లు సెట్ చేసి చదువు పట్ల ఆసక్తి పెంచండి ?.3. సమస్యలు చర్చించడంపిల్లల బలహీనతలు, సమస్యలు తెలుసుకోవడానికి తల్లిదండ్రులు చర్చలు జరిపండి. భావోద్వేగ మద్దతు ఇచ్చి విశ్వాసాన్ని పెంచండి ?.4. చదువును సరదాగా మార్చడంచదువును ఆటలు, విద్యా యాత్రలు, ఆచరణాత్మక అభ్యాసాలతో ఆకర్షణీయంగా చేయండి. ప్రత్యేక ప్రతిభలను గుర్తించి ప్రోత్సహించండి ?.5. పాఠశాలలో పాల్గొనడంపాఠశాల కార్యక్రమాల్లో, టీచర్లతో సంప్రదించి పర్యవేక్షణ చేయండి. చదువుకు అనుకూల వాతావరణాన్ని ఇంట్లో కల్పించండి ?. మాతృదేవోభవ అన్న సూక్తిని నిజం చేయాలంటే కచ్చితంగా తల్లి యొక్క మనస్తత్వాన్ని ఆమె కష్టపడ్డా కష్టాలను గుర్తిస్తూ వారి యొక్క ఆయురారోగ్యాల గురించి చింతన చేస్తూ వారికి సకల సౌకర్యాలు ఆయురారోగ్యాలు ఉండేటట్లు భగవంతుని ద్వారా ప్రార్థించే తల్లి అందించిన సేవలను ఏ జన్మలో కూడా తీర్చలేని రుణం అందువలన వారి యొక్క సేవలను ఏరోజు కూడా మరవకుండా ఉండేటట్లు చూడాలని ఆ భగవంతునితో కోరుచున్నారు.

విజయ్ ప్రమాణ స్వీకార వేడుకలో త్రిష సందడి

చెన్నైలో ఘనంగా జరిగిన ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం

అభిమానులతో కిక్కిరిసిన జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియం

కార్యక్రమానికి హాజరైన రాహుల్ గాంధీ



చెన్నై, మే 10

తమిళగ వెట్రి కళగం పార్టీ అధినేత, ప్రముఖ సినీ నటుడు విజయ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వేడుక ఘనంగా జరిగింది. చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాజకీయ, సినీ రంగాలకు చెందిన ప్రముఖులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. అభిమానులు, పార్టీ కార్యకర్తలతో స్టేడియం సందడిగా మారింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ సినీ నటి త్రిష హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆమె రాకతో అభిమానులు ఉత్సాహం వ్యక్తం చేశారు. సినీ రంగానికి చెందిన పలువురు ప్రముఖులు కూడా ఈ వేడుకలో పాల్గొని విజయ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ కూడా హాజరయ్యారు. విజయ్ రాజకీయ ప్రయాణానికి మద్దతుగా పలువురు జాతీయ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం ప్రాధాన్యత సంతరించుకుంది. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన విజయ్‌కు అభిమానులు, పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. రాజకీయాల్లోకి అడుగుపెట్టిన తక్కువ కాలంలోనే ముఖ్యమంత్రి పదవిని చేపట్టడం ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

కర్ణాటక మంత్రి డి. సుధాకర్ కన్నుమూత

అనారోగ్యంతో చికిత్స పొందుతూ తుదిశ్వాస

నాలుగు సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించిన నేత

సుధాకర్ మృతిపై రాజకీయ నేతల సంతాపం

బెంగళూరు, మే 10:



కర్ణాటక ప్రణాళిక, గణాంకాల శాఖ మంత్రి డి. సుధాకర్ ఆదివారం తెల్లవారుజామున కన్నుమూశారు. గత నెల రోజులుగా అనారోగ్యంతో బెంగళూరులోని కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన ఉదయం 3:15 గంటలకు తుదిశ్వాస విడిచినట్లు ఆస్పత్రి వర్గాలు అధికారికంగా ప్రకటించాయి. ఆయన మృతి కర్ణాటక రాజకీయ వర్గాల్లో విషాదాన్ని నింపింది. కొద్ది రోజుల క్రితం మోకాలి శస్త్రచికిత్స కోసం మణిపాల్ ఆస్పత్రిలో చేరిన సుధాకర్‌కు శస్త్రచికిత్స అనంతరం ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్ సోకింది. దీంతో ఆరోగ్య పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం ఏప్రిల్ 20న కిమ్స్ ఆస్పత్రికి తరలించారు. అప్పటి నుంచి ఆయన లైఫ్ సపోర్ట్‌పై చికిత్స పొందుతున్నారు. ఊపిరితిత్తుల మార్పిడి కోసం వైద్యులు సన్నాహాలు చేస్తున్న సమయంలోనే ఆయన మరణించడం కుటుంబ సభ్యులు, అనుచరులను తీవ్ర విషాదంలోకి నెట్టింది.చిత్రదుర్గ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రిగా కూడా బాధ్యతలు నిర్వహించిన సుధాకర్ రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు సంపాదించారు. డిప్యూటీ ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ను తన రాజకీయ గురువుగా భావించేవారు. వారిద్దరి మధ్య సన్నిహిత సంబంధాలు కొనసాగాయి. మొత్తం నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన సుధాకర్, 2008లో స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించి భారతీయ జనతా పార్టీ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరి హిరియూరు నియోజకవర్గం నుంచి 2013, 2023 ఎన్నికల్లో విజయం సాధించారు. మంత్రి సుధాకర్ మృతి పట్ల డీకే శివకుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తన సన్నిహితుడు, మంత్రివర్గ సహచరుడి మరణం తీవ్రంగా కలచివేసిందని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ప్రార్థించారు. కర్ణాటక ప్రతిపక్ష నేత ఆర్. అశోక కూడా సుధాకర్ మృతిపై సంతాపం తెలిపారు. సుధాకర్‌కు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఆయన మరణంతో కర్ణాటక రాజకీయాల్లో ఒక కీలక నాయకుడిని కోల్పోయామని పలువురు రాజకీయ ప్రముఖులు పేర్కొంటున్నారు.

డీజీపీ కార్యాలయం ముట్టడించిన బీఆర్ఎస్వీ నేతలు

బండి భగీరథపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

బాధిత కుటుంబాన్ని వేధించిన అధికారులపై విచారణ కోరిన గెల్లు శ్రీనివాస్

కేంద్ర మంత్రి బండి సంజయ్‌పై విమర్శలు



హైదరాబాద్, మే 10

మైనర్ బాలికపై అత్యాచారం ఆరోపణలు ఎదుర్కొంటూ పోక్సో కేసులో నిందితుడిగా ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న బండి భగీరథపై చర్యలు తీసుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ బీఆర్ఎస్వీ నాయకులు ఆదివారం హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయంను ముట్టడించారు. ఈ సందర్భంగా అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఆందోళనకు నాయకత్వం వహించిన బీఆర్ఎస్వీ అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, కేసులో నిందితుడిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే బాధిత మైనర్ బాలిక కుటుంబ సభ్యులను వేధించిన పోలీసు అధికారులపై కూడా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను వెంటనే పదవి నుంచి తొలగించాలని గెల్లు శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. బాధితురాలికి పూర్తి రక్షణ కల్పించి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అధికారంలో ఉన్న వారి కుటుంబ సభ్యులకు ఒక విధమైన న్యాయం, సాధారణ ప్రజలకు మరో విధమైన న్యాయమా అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంపై కూడా బీఆర్ఎస్వీ నేతలు విమర్శలు గుప్పించారు. నిందితుడిని కాపాడే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. డీజీపీ కార్యాలయం వద్ద భారీగా పోలీసులు మోహరించి పరిస్థితిని అదుపులో ఉంచారు. ఆందోళనకారులను అడ్డుకునే క్రమంలో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకున్నట్లు సమాచారం. ఘటనపై పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించారు.

ముఖ్యమంత్రిగా తొలి సంతకం



200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌కు ఆమోదం

మహిళా భద్రత, ఉచిత బస్సు ప్రయాణంపై కూడా నిర్ణయాలు

విజయ్‌కు అభినందనలు తెలిపిన శ్రీలంక అధ్యక్షుడు

చెన్నై, మే 10


తమిళనాడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సి. జోసెఫ్ విజయ్ తన ఎన్నికల హామీల అమలుకు శ్రీకారం చుట్టారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించే ఫైలుపై తొలి సంతకం చేశారు. ఆదివారం ఉదయం చెన్నైలోని జవహర్ లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో జరిగిన ఘన కార్యక్రమంలో విజయ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. విజయ్‌తో పాటు మరో తొమ్మిది మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమం అనంతరం ముఖ్య మంత్రి కార్యాలయానికి చేరుకున్న విజయ్, ఎన్ని కల ప్రచార సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై వరుసగా కీలక నిర్ణయాలు తీసుకు న్నారు. ఉచిత విద్యుత్ పథకంతో పాటు మహిళా భద్రతకు సంబంధించిన చర్యలు, మాదకద్రవ్యాల నిర్మూలన, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి అంశాలకు సంబంధించిన ఫైళ్లపై కూడా సంతకాలు చేశారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో పాటు పలువురు జాతీయ, రాష్ట్ర రాజకీయ నాయకులు హాజరయ్యారు. సినీ రంగ ప్రముఖులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులతో కార్యక్రమ ప్రాంగణం సందడిగా మారింది. విజయ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడాన్ని అభిమా నులు భారీ స్థాయిలో సంబరంగా జరుపుకున్నారు. ఇదిలా ఉండగా, తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన విజయ్‌కు అనుర కుమార దిసానాయకే అభినందనలు తెలిపారు. శ్రీలంక, తమిళనాడు మధ్య ఉన్న చారిత్రక, సాంస్కృతిక సంబంధాలను ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. భవిష్యత్తులో ఆర్థిక సహకారం మరింత బలపడా లని, భారత్–శ్రీలంక సంబంధాలు మరింత సన్నిహితంగా మారాలని ఆశాభావం వ్యక్తం చేశారు. తమిళనాడు రాజకీయాల్లో కొత్త అధ్యాయా నికి శ్రీకారం చుట్టిన విజయ్ ప్రభుత్వం ఎన్నికల హామీల అమలుపై తొలి రోజునే దృష్టి పెట్టడం ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిం ది. ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తామని ప్రభుత్వం సంకేతాలు ఇచ్చిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

సింధు ఆసుపత్రిని ప్రారంభించిన ప్రధాని మోదీ

ఆరోగ్య రంగంలో కీలక ముందడుగని ప్రశంస

అత్యాధునిక సాంకేతికతపై ప్రధాని అభినందనలు

హైదరాబాద్‌లో వైద్య మౌలిక సదుపాయాలకు ఊతం



హైదరాబాద్, మే 10

హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన సింధు ఆసుపత్రిను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. నగరంతో పాటు పరిసర ప్రాంతాల్లో ఆరోగ్య సేవలకు మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేసే దిశగా ఇది ఒక ప్రశంసనీయమైన ప్రయత్నమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా సామాజిక మాధ్యమ వేదికగా స్పందించిన ప్రధాని మోదీ, ఆసుపత్రి బృందాన్ని



అభినందించారు. అత్యాధునిక సాంకేతికతతో పాటు వినూత్న ఆవిష్కరణలను వైద్య సేవల్లో సమన్వయం చేయడంపై ఆసుపత్రి ప్రత్యేక దృష్టి పెట్టడం అభినందనీయమని తెలిపారు. సింధు ఆసుపత్రి ప్రారంభంతో హైదరాబాద్‌లో వైద్య సేవలు మరింత విస్తరించే అవకాశం ఉందని వైద్య వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. అత్యాధునిక చికిత్సా సౌకర్యాలు, నిపుణుల వైద్య సేవలు అందుబాటులోకి రావడంతో రోగులకు మెరుగైన సేవలు లభించే అవకాశముందని చెబుతున్నారు. ఇటీవల ఆరోగ్య రంగంపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్న నేపథ్యంలో దేశవ్యాప్తంగా వైద్య మౌలిక వసతుల విస్తరణకు ప్రాధాన్యం ఇస్తోంది. ఈ క్రమంలో హైదరాబాద్‌లో సింధు ఆసుపత్రి ప్రారంభం ప్రాధాన్యత సంతరించుకుంది.

తెలంగాణ అభివృద్ధికి కేంద్రం అండగా ఉంటుంది

రాష్ట్రాల అభివృద్ధితోనే దేశ ప్రగతి సాధ్యమన్న మోదీ

హెచ్ఐసీసీ వేదికగా పలు ప్రాజెక్టులకు శ్రీకారం

రేవంత్ రెడ్డిపై ప్రధాని సరదా వ్యాఖ్యలు


హైదరాబాద్, మే 10

రాష్ట్రాల అభివృద్ధి లేకుండా దేశాభివృద్ధి సాధ్యం కాదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా తెలంగాణకు వచ్చిన ఆయన, హైదరాబాద్ హైటెక్‌సిటీ లోని హెచ్ఐసీసీ వేదికగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు వర్చువల్‌గా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. సభలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిపై ప్రధాని సరదా వ్యాఖ్యలు చేశారు. “గత పదేళ్లుగా గుజరాత్‌కే ఎక్కువ నిధులు ఇచ్చారని రేవంత్ రెడ్డి అంటున్నారు. అయితే గుజరాత్‌కు ఎంత ఇచ్చామో చెప్పాలని నేనే ఇప్పుడు రేవంత్ రెడ్డిని అడుగుతున్నా” అంటూ ఛలోక్తులు విసరడంతో సభలో నవ్వులు వెల్లువెత్తాయి. తెలంగాణ వికసిస్తే దేశం కూడా వికసిస్తుందని ప్రధాని పేర్కొన్నారు. సైబరాబాద్ దేశ

అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని మోదీ అన్నారు. ఐటీ, సైబర్ టెక్నాలజీ, విద్యుత్, ఎలక్ట్రిక్ వాహనాల రంగాల్లో హైదరాబాద్ ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందుతోందని కొనియాడారు. అనేక భారీ ప్రాజెక్టులకు కేంద్రంగా సైబరాబాద్ ఎదుగుతోందని చెప్పారు. అలాగే వరంగల్‌లో ప్రారంభించిన పీఎం మిత్ర పార్క్ టెక్స్‌టైల్ రంగంలో కొత్త అవకాశాలకు మార్గం సుగమం చేస్తుందని తెలిపారు. రైల్వే రంగంలో తెలంగాణకు గతంతో పోలిస్తే భారీగా నిధులు పెంచినట్లు ప్రధాని వెల్లడించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలో రైల్వే బడ్జెట్‌లో వెయ్యి కోట్ల రూపాయలు కూడా దక్కేవి కాదని, ప్రస్తుతం ఒక్క తెలంగాణకే రూ.5,500 కోట్లకు పైగా కేటాయిస్తున్నామని చెప్పారు. జాతీయ రహదారుల అభివృద్ధికి కేంద్రం లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని, తెలంగాణ కూడా దాని ప్రయోజనాలు పొందుతోందని పేర్కొన్నారు. ప్రధాని పర్యటనలో భాగంగా పలు కీలక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. హైదరాబాద్–పనాజీ ఎకనామిక్ కారిడార్‌లో భాగంగా గుడెబల్లూర్ నుంచి మహబూబ్‌నగర్ వరకు నాలుగు లేన్ల రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే జహీరాబాద్ పారిశ్రామిక ప్రాంత అభివృద్ధి, కాజీపేట–విజయవాడ మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టు, కాజీపేట రైల్ అండర్ బైపాస్ లైన్, వరంగల్ పీఎం మిత్ర పార్క్, మల్కాపూర్‌లో ఇండియన్ ఆయిల్ గ్రీన్ ఫీల్డ్ టెర్మినల్ వంటి ప్రాజెక్టులను ప్రారంభించారు. అంతకుముందు బేగంపేట విమానాశ్రయంకు చేరుకున్న ప్రధాని మోదీకి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్తో పాటు పలువురు నేతలు ఘన స్వాగతం పలికారు. ప్రధాని పర్యటన సందర్భంగా నగరంలో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు.

తెలంగాణ మాండలికంతో, చేనేత నేపథ్యంలో

పోరంకి నవల 'ముత్యాల పందిరి'



"అ న్నీ నేనే మొదట రాశాను" అని చెప్పుకోవడం దాశరథి రంగాచార్యకు అలవాటు. 'చిల్లర దేవుళ్ళు' నవలతో తొలి తెలంగాణ మాండలిక నవల రాసింది కూడా తానేనని ఆయన ఇంటర్వ్యూలలో, సభలలో బాహాటంగా చెప్పుకున్నారు. చదివే ఓపిక, పరిశోధించే తీరిక లేని విమర్శకులు రంగాచార్య మాటలనే వేదవాక్కుగా భావించి దాన్ని బలపరుస్తూ వ్యాసాలు రాసేశారు. దాశరథి రంగాచార్య కంటే ముందు, అనగా 1964 లోనే పోరంకి దక్షిణామూర్తి 'ముత్యాల పందిరి' పేరిట తెలంగాణ మాండలికంలో నవల రాయడం, అదే సంవత్సరం ఆంధ్రప్రభ ఉగాది నవలల పోటీలో అది మూడవ బహుమతి పొందడం జరిగింది. ఆంధ్రప్రభలో 1964లో సీరియల్‌గా వచ్చిన ఈ నవల, 1968లో ఎమెస్కో పాకెట్ బుక్‌గా వచ్చింది. రంగాచార్య 'చిల్లర దేవుళ్ళు' కూడా 1970లో ఎమెస్కో పాకెట్ బుక్స్ లోనే వచ్చింది. తర్వాత జరిగిన పరిశోధనలలో, 1955లోనే లోక మలహరి రాసిన 'జెగ్గని యిద్దె' అనే నవల తెలంగాణ మాండలికంలో వచ్చిందని తేలింది. కాబట్టి తెలంగాణ మాండలికంతో వచ్చిన నవలల్లో రెండవ నవల 'ముత్యాల పందిరి' కాగా, మూడవది మాత్రమే దాశరథి రంగాచార్య 'చిల్లర దేవుళ్ళు'. ఆ తర్వాత మాదిరెడ్డి సులోచన 'తరం మారింది' నవల వచ్చింది. మాండలిక వృత్తి పదకోశాల నిర్మాణంలో భాగంగా క్షేత్ర పర్యటన చేసి, మాండలిక పదాలను సేకరించిన పరిశోధకుడిగా పోరంకి దక్షిణామూర్తి మాండలికాల మీద విపరీతమైన ఆసక్తిని పెంచుకున్నారు. దాంతో వివిధ మాండలికాల మీద నవలలు రాయాలని సంకల్పించి ముందుగా తెలంగాణ మాండలికంలో 'ముత్యాల పందిరి', తర్వాత కోస్తా మాండలికంలో 'వెలుగు వెన్నెల గోదారి', రాయలసీమ మాండలికంలో 'రంగవల్లి' నవలలు రాసి రికార్డు సృష్టించారు. సృజనాత్మక రచయితగా, క్షేత్ర పర్యటనలతో చేనేత పని వారి జీవన విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించడం వల్ల, అదే నేపథ్యంగా తీసుకుని 'ముత్యాల పందిరి' నవలను రూపొందించారు. ఇందులో చేనేత పని వారి కుటుంబంలో జన్మించిన చంద్రయ్యకు నేత పని ఇష్టం లేక, చదువుకోవడానికి బడికి వెళుతుంటాడు. ధనవంతుడైన మేనమామ లచ్మయ్య కూతురు ముత్యాలుతో ఆటపాటలతో అన్యోన్యంగా మెసలుతాడు. దరిద్రులన్న ఈసడింపుతో లచ్మయ్య మేనరికం పట్ల ఆసక్తి చూపడు. ముత్యాలు పుట్టినరోజుకు తండ్రి కొత్తగా చేయించిన ఉంగరాన్ని చూసి ముచ్చటపడిన చంద్రయ్య తన వేలికి పెట్టుకుని పోగొట్టుకుంటాడు. తండ్రికి, మేనమామకు భయపడి ఇల్లు వదిలి పారిపోతాడు. కొత్త ఊర్లో చేరదీసిన సాలోండ్ల ఇంట్ల పెరుగుతూ నేత పని నేర్చుకుంటాడు. చంద్రయ్య వెళ్ళిపోయిన చాన్నాళ్ళకి బతుకమ్మ పండుగ సందర్భంగా నీళ్లకుంటలో ముత్యాలుకు ఉంగరం దొరుకుతుంది. చంద్రయ్య నిర్దోషి అని తేల్చుకుంటుంది. ముత్యాలు తండ్రి లచ్మయ్య మరో మోసగాడైన రాములుతో కలిసి ఊర్లో సహకార సంఘం పెట్టి అందర్నీ మోసం చేసి బోలెడు డబ్బు గడిస్తాడు. కొడుకు మీది బెంగతో వృద్ధాప్యంతో చంద్రయ్య తండ్రి చనిపోతాడు. తల్లిదండ్రులు జ్ఞాపకం వచ్చి చంద్రయ్య, పెంచిన వాళ్లకు చెప్పి వాళ్ళ సహాయంతో ఇంటికి చేరుకొని తల్లిని ఆదుకుంటాడు. ముత్యాలు, చంద్రయ్య మనసులు కలుస్తాయి. ముత్యాలు పట్ల తన ప్రేమకు గుర్తుగా చంద్రయ్య అపురూపమైన 'ముత్యాల పందిరి' చీర నేయడానికి పూనుకుంటాడు. అంతలో ముత్యాలుకు రాములుతో పెళ్లి చేసేస్తాడు ఆమె తండ్రి లచ్మయ్య. లంబాడి లచ్మి వల్ల రాములు దుర్మార్గుడని, వాడు అమ్మాయిలను పెళ్లి చేసుకొని అమ్మి వేస్తాడని తెలుసుకున్న చంద్రయ్య, పెళ్లికూతురుతో వెళుతున్న రాములను అదే రైలు ఎక్కి వెంబడిస్తాడు. రాములు పారిపోగా, ముత్యాలును ఓదార్చి 'ముత్యాల పందిరి' చీర కప్పి తన సొంతం చేసుకుంటాడు. ఇందులో చంద్రయ్య తల్లిదండ్రులు స్వతంత్రంగా మగ్గం పని చేసుకుంటూ ఉంటారు. కానీ మేనమామ లచ్మయ్య పేద నేతకారులు నేసిన వస్త్రాలని వ్యాపారస్తులకు అమ్మి బాగా కమిషన్ సంపాదించి గొప్పవాడు అవుతాడు. లచ్మయ్యను వ్యతిరేకిస్తూ ఊళ్లో నేత పనివారు ఒక సంఘం పెట్టి చంద్రయ్య తండ్రిని దానికి అధ్యక్షుడిగా చేస్తే, బావ అని కూడా చూడకుండా లచ్మయ్య, అతని మీదనే అభాండాలు సృష్టించి సంఘాన్ని విచ్ఛిన్నం చేస్తాడు. ఆ బాధతోనే చంద్రయ్య తండ్రి ప్రాణాలు వదులుతాడు. కులవృత్తులు చేసుకునే వారిలోనే కొందరు దళారులు ఏర్పడి మిగిలిన వారిని దోపిడీ చేయడమనేది వర్గ సమాజంలో ఒక సహజమైన పరిణామం అని లచ్మయ్య పాత్ర ద్వారా రచయిత నిరూపించారు. లచ్మయ్య కూలి సరిగా ఇవ్వక పనివాళ్ళను వేధిస్తూ ఉంటాడు. కూలి గురించి ఒక నేత పనిమనిషి ఇలా అంటాడు. "లచ్మయ్య పెంచుతాడా? ఆయన ఎంత అంటే అంతనే. ఎక్కువ గావాల్నంటే పనులకెళ్ళి తీపిస్తాడు. నువ్వు కాకుంటే నీ యసుంటోండ్లు, మంది లెస్సగున్నరులే పొమ్మంటాడు. ఏమి సెయ్యాలె. సచ్చి సచ్చి సేస్తనే ఉంటాం. ఇయ్యాలరేపు పైస గలోనిదే రాజ్యం. కష్టమొకనిది, లాభమొకనిది. గా పనులన్నీ లచ్మయ్య పేటల, పట్నంల పైసకు పైస లెక్కన లాభం చూసుకొని అమ్ముకుంటాడు." ఈ ప్రధాన ఇతివృత్తాన్ని ఆధారంగా చేసుకుని చేనేత వృత్తి పనివారి గురించి, వాళ్ల జీవన విధానాన్ని గురించి వివరంగా తెలియజేయడంలో రచయిత సఫలమయ్యారు. నేతపని-తీరొక్క రీతులు, సాలోళ్ళలో రకాలు, నెంబర్‌ను బట్టి దారం తెలుసుకోవడం, కండెలు పట్టడం అన్నింటి గురించి సందర్భోచితంగా తెలియజేశారు. హోలీ, బతుకమ్మ పండుగలతో పాటు, చంద్రయ్య పెరిగిన ఇంట్లో అక్కగా ఉన్న పున్నమ్మ పెండ్లి సందర్భంగా సాంస్కృతికపరమైన విషయాలనెన్నింటినో వివరంగా తెలియజేశారు. సాలె వాళ్ల గురించి, వారి ఆశ్రిత కులాల గురించి వివరించారు. మధ్యలో లంబాడీల ప్రస్తావన వస్తే వాళ్ల పేర్లు, వాళ్ళ ఇంటి పేర్లు, వారు ధరించే నగల వివరాలను ఇచ్చారు. "తరీక, సాల్లె, థోడం దినాల, శనారం, పొద్దుమీకి, పోరలు, ఎక్క, అంబటాల, పెయ్యి" లాంటి ఎన్నో మాండలిక పదాలను పొదుపుకున్న ఈ నవలలో సంభాషణలే కాకుండా కథాకథనాలను కూడా తెలంగాణ మాండలికంలో రాసి పాఠకులను ఆకట్టుకోగలిగారు.

ప్రజల మనసు కమ్యూనిస్టులకు తెలియదు!





స్వాతంత్ర్యోద్యమ కాలంలో గాంధీజీ 'ఒకే భారతదేశం' అనే జాతీయ భావనను ప్రజల్లో రగిలించి, బ్రిటిషర్లకు వ్యతిరేకంగా పోరాడేలా వారిని పురిగొల్పారు. సామ్యవాదులు, కమ్యూనిస్టులు సహా వివిధ రాజకీయ శక్తులను ఏకతాటిపైకి తెచ్చి, ఎన్నికల ఆధారిత ప్రజాస్వామ్యానికి నెహ్రూ నాంది పలికారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదించిన జాతీయ భావనతో కమ్యూనిస్టులు విభేదించారు. గాంధేయ జాతీయవాదానికి, నెహ్రూ అనుసరించిన వ్యూహానికి ప్రత్యామ్నాయం రూపొందించడం ఎం.ఎన్.రాయ్, ఎస్.ఏ. డాంగే, పి.సి.జోషి, ఆర్.పి.దత్‌లకు కష్టసాధ్యమైంది. ఒకవైపు జాతీయవాదం క్రమంగా బలపడుతున్న తరుణంలో, దానికి ప్రత్యామ్నాయంగా రైతు-- కార్మిక రాజకీయాలను కమ్యూనిస్టులు ప్రతిపాదించారు. కాంగ్రెస్ పాలన మొదలైన వెంటనే, నెహ్రూ ప్రభుత్వాన్ని కూలదోయాలని వారు ఉవ్విళ్లూరారు. పశ్చిమ యూరప్, రష్యా అనుభవాల ప్రభావంతో దేశంలో నెహ్రూ ప్రజాస్వామ్య నిర్మాణాన్ని చేపట్టి, రాజులను తన పాలనలో భాగస్వాములుగా చేసుకున్నారు. అనంతరం భూ సంస్కరణల కమిషన్‌ను ఏర్పాటు చేసి, రైతు సమస్యల పరిష్కారంపై దృష్టి సారించారు. తత్ఫలితంగా, జమీందార్లు, భూస్వాముల స్థానంలో రైతులు భూ యజమానులయ్యారు. వారు పంటలు పండించి అమ్మడంతో వ్యవసాయం కొత్త దశలోకి మళ్లింది. అదే ఆధునిక ఆర్థిక వ్యవస్థకు పునాది అయింది. 'దున్నే వాడిదే భూమి' అనే కమ్యూనిస్టుల ప్రాథమిక నినాదాన్ని నెహ్రూ తమ పాలనలో ఆచరిస్తూ, ఆ పార్టీని బలహీనపరిచారు. కమ్యూనిస్టులు ఈ ధోరణులను అర్థం చేసుకున్నారా? లేదు. నిజానికి, నెహ్రూ అమలు చేసిన వ్యవసాయ విధానానికి ప్రత్యామ్నాయంగా కార్మిక వర్గాన్ని సంఘటితం చేయాల్సిన బాధ్యత కమ్యూనిస్టుల మీద ఉంది. కానీ వారు అలా చేయలేదు. అంతేకాదు, శూద్రుల్లోని ఉన్నత రైతు వర్గం కాంగ్రెస్‌లో భాగమవుతున్నప్పుడు, కమ్యూనిస్టులు కనీసం ఆ వర్గంలోని కింది కులాలనైనా తమవైపు తిప్పుకునేందుకు ప్రయత్నించాల్సింది. అదీ చేయలేదు. కమ్యూనిస్టులు ప్రధానంగా రైతు కులాల నుంచి వచ్చినవారు కావడంతో రైతు ప్రయోజనాలు దాటి, వ్యవసాయ కూలీ-- దళిత రాజకీయ దృష్టిని అభివృద్ధి చేసుకోలేకపోయారు. చట్టాల ద్వారా ఎప్పుడో అమలైన వ్యవసాయ విప్లవాన్నే (ఇప్పటికీ జరగలేదన్నట్లుగా) కమ్యూనిస్టు పార్టీలన్నీ ఇంకా డిమాండ్ చేస్తూనే ఉన్నాయి! భూ సంస్కరణలతో బలపడిన రైతు కులాలు, అనంతర కాలంలో సొంత ప్రాంతీయ పార్టీలను స్థాపించి రాజకీయ శక్తులుగా ఎదిగాయి. ఈ దశలో ఇందిరాగాంధీ, రైతు రాజకీయాలకు ప్రత్యామ్నాయంగా దళితులను, క్రింది కులాల అజెండాను ముందుకు తెచ్చారు. దాంతో కమ్యూనిస్టులకు స్పష్టమైన రాజకీయ అజెండా మిగలకుండా పోయింది. వ్యవసాయ పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా ఏర్పడిన రైతు కూలీ, దిగువ కులాల ఐక్యతను వారు ఇప్పటికీ గుర్తించలేదు! నా ఉద్దేశం ప్రకారం, భారతీయ సమాజంలో వచ్చిన చైతన్యాన్ని కమ్యూనిస్టులు సరిగ్గా అర్థం చేసుకోలేకపోయారు. ఈ దేశంలో కులవ్యవస్థే ప్రధాన పాత్ర పోషిస్తున్నదన్నది నిజం. గతంలో బ్రిటిషర్ల వలస పాలన, స్వాతంత్ర్యానంతరం ప్రజాస్వామ్య వ్యవస్థ కూడా కులాన్ని ఆధారంగా చేసుకొని ఏర్పడినవే. పెట్టుబడిదారీ వ్యవస్థకు, ప్రజాస్వామ్యానికి శూద్రులే వెన్నెముకగా నిలిచారు. ఇక, కమ్యూనిస్టులకు ప్రత్యామ్నాయం-- దిగువ కులాల ఆధారంతో సామాజిక న్యాయం ప్రాతిపదికన ప్రజాస్వామ్యాన్ని స్థాపించడం. ఇక్కడే అసలు సమస్య. భారతదేశంలో రాజకీయాలు, ఆర్థిక వ్యవస్థ, సామాజిక నిర్మాణం... వీటన్నింటినీ నిర్ణయించే ప్రధాన అంశం 'కులమే' అయినప్పటికీ, ఆ పదాన్ని తమ విధానాల్లో ఉపయోగించడానికి కమ్యూనిస్టులు సంకోచించారు. కుల వాస్తవికతను అర్థం చేసుకోవడంలో వారు విఫలమయ్యారు. క్రమంగా వామపక్ష పార్టీల్లో చీలికలు మొదలై, ఆ పార్టీలు మరింతగా బలహీనపడ్డాయి. 1940-50 దశకంలో ప్రభుత్వాన్ని నడపడానికి లౌకిక-మతవాద రాజకీయాలు నెహ్రూకు రాజకీయ అవసరంగా మారాయి. దేశ విభజన సమయంలో అల్లర్లకు కారణమైన హిందుత్వ శక్తులను నెహ్రూ తన మతతత్వ వ్యతిరేక విధానం ద్వారా ఒంటరిని చేశారు. తొలుత హిందూ మహాసభ, అనంతర కాలంలో జనసంఘ్ అభివృద్ధి చేసిన హిందూ ఆధిపత్య రాజకీయాలను పక్కకు నెట్టి, మతభేదం లేకుండా అందరికీ ప్రజాస్వామ్య పాలనను అందించడానికి ఆయన కృషి చేశారు. దీంతో కమ్యూనిస్టులు సైతం సెక్యులరిజానికి మౌన అనుచరులుగా మారాల్సి వచ్చింది. ప్రారంభంలో రణదివే, రాజేశ్వరరావు లాంటి ప్రముఖ కమ్యూనిస్టు నేతలు నెహ్రూ విధానాలను గుడ్డిగా వ్యతిరేకించారు. కానీ నెహ్రూ రాజకీయాలకు దీటుగా తమ రాజకీయ విధానాలను రూపొందించుకోవడంలో విఫలమయ్యారు. దీంతో క్రమంగా వారు కూడా నెహ్రూవియన్ కమ్యూనిస్టులుగా మారిపోయారు! ఎమర్జెన్సీ కాలంలో హిందుత్వ రాజకీయ అజెండా మళ్లీ తెరపైకి వచ్చింది. జనసంఘ్ అనంతర కాలంలో బీజేపీగా మారి మతవాద రాజకీయాలను ముందుకు తెచ్చింది. అప్పటికే ఏర్పడిన రాజకీయ శూన్యతను క్రమంగా తనకనుకూలంగా మలుచుకుంటూ 2014లో అధికారాన్ని చేజిక్కించుకుంది. ప్రజలకు మతం ఒక విశ్వాసం. కానీ మతతత్వవాదం అనేది పక్కాగా రాజకీయం. ప్రజలకు ఈ విషయంలో పూర్తి స్పష్టత ఉంది. ప్రజల మనస్తత్వాన్ని కమ్యూనిస్టులు అర్థం చేసుకోవాలి. నేటికీ భారతీయులు తమ పండుగలతో పాటు పెళ్లిళ్లు, చావులకు సంబంధించిన తంతులన్నింటినీ వారి మతాచారాల ప్రకారంగానే జరుపుకుంటున్నారు. అయినప్పటికీ ప్రజలు స్వభావరీత్యా మతవాదులు కారు. వారు బీజేపీకి ఓటు వేయడానికి హిందూత్వం ఎంతమాత్రం కారణం కాదు. ప్రజల దృష్టిలో మతమనేది మోక్ష సాధనం మాత్రమేగానీ రాజకీయ సాధనం ఏమాత్రం కాదు. నిజానికి దేశంలో సరళీకరణ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వంలో అవినీతి బాగా పెరిగిపోయింది. ఈ అవినీతి, కుల రాజకీయాలపై ప్రజలు విరక్తి చెందారు. బీజేపీ అధికారంలోకి రావడానికి ఈ అంశాలే దోహదం చేశాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ తన పరువును కాపాడుకోవడానికి మతతత్వవాదం అనే ఎత్తుగడను తెరపైకి తెచ్చింది. అయితే, ఈ రాజకీయ మార్పును కూడా కమ్యూనిస్టులు అర్థం చేసుకోలేకపోయారు. హిందుత్వ నినాదం నగరాల్లో మాత్రమే ప్రభావం చూపగలదని బీజేపీకి తెలుసు. అందుకే, ప్రాంతీయ రాజకీయాల్లో మతపరమైన అంశాల కంటే ఇతర అంశాలపైనే వారు అధిక దృష్టి పెట్టారు. నేడు వీలైనంతగా తటస్థ రాజకీయాలను అవలంబిస్తూ, ముస్లింల మద్దతు కోసమూ ప్రయత్నిస్తున్నారు. ఇక, తెలంగాణలో ఏ ధోరణిని అనుసరించాలో బీజేపీకి ప్రస్తుతం అర్థం కాకుండా ఉంది. ఇప్పటికే రాజకీయంగా అభివృద్ధి చెందిన రెడ్డి సామాజికవర్గాన్ని ఆధారంగా చేసుకుని పార్టీని నిర్మించాలా, లేక ఎగిసిపడుతున్న బీసీ అజెండాను తలకెత్తుకోవాలో తెలియని సందిగ్ధ స్థితిలో ఉంది. ఏదేమైనా రాష్ట్ర కమలదళం హిందుత్వ అజెండాను మాత్రం తెరపైకి తీసుకురావాలనుకోవడం లేదు. అలాంటి మతవాదాన్ని ప్రజలు ఆదరించరని బీజేపీకి తెలుసు. అందుకే కాంగ్రెస్ కూడా ప్రస్తుతం సామాజిక న్యాయం అనే అజెండాను అనుసరిస్తోంది. ఇటీవల ఖమ్మంలో నిర్వహించిన కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల వేడుకల్లో వామపక్ష నేతలు మాట్లాడుతూ, బీజేపీ హిందుత్వ వాదానికి వ్యతిరేకంగా కమ్యూనిస్టులంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. కానీ ప్రజల మనసులో ఏముందో మాత్రం వారు గుర్తించడం లేదు. రైతులు తమ పంటలకు గిట్టుబాటు ధర కావాలని కోరుకుంటున్నారు. కానీ రైతు, కార్మిక సమస్యలపై కూడా కమ్యూనిస్టులు దృష్టి సారించడం లేదు. పట్టణ కార్మికవర్గం ఇప్పటికే పెట్టుబడిదారీ వ్యవస్థలో భాగమైంది. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాల్లో వచ్చిన రాజకీయ చైతన్యం నేడు పాలక పార్టీలను కుదిపేస్తోంది. అందుకే ఆయా వర్గాల నాయకులను తమ పార్టీల్లోకి లాక్కోవడానికి పాలకులు ప్రయత్నిస్తున్నారు. నేడు పార్టీలకు అత్యంత అనుకూలమైన అజెండా సామాజిక న్యాయమే. ప్రజా నేతలమని చెప్పుకునే కమ్యూనిస్టులు, ఓటు బ్యాంకు రాజకీయాల్లో కులం ఎంత ప్రధాన అంశమో అర్థం చేసుకోలేకపోయారు. తత్ఫలితంగా, పార్టీకి కట్టుబడి ఉండే క్రింది కులాల కార్యకర్తలు సైతం క్రమంగా ఆ పార్టీని వీడుతున్నారు. దీంతో కమ్యూనిస్టులు క్షేత్రస్థాయిలో బలహీనపడి, చివరకు ఎన్నికల్లో పొత్తుల కోసం ఆ పార్టీని, ఈ పార్టీని ప్రాధేయపడే స్థితికి దిగజారారు. భారత పెట్టుబడులు ఇప్పుడు ప్రపంచ పెట్టుబడులతో పోటీ పడుతున్నాయి. దీనివల్ల మానవ విలువలు, సంబంధాలు కుటుంబ జీవితం కూడా బూర్జువా భావజాలంతోనే నడుస్తోంది. ప్రజలు కొత్త రకమైన రాజకీయాలను కోరుతున్నారు. కానీ కమ్యూనిస్టు పార్టీలు ఈ వాస్తవాన్ని అర్థం చేసుకోలేకపోతున్నాయి. 'సామాజిక న్యాయం' అనే నినాదం దేశంలో ఇప్పుడు మార్మోగుతోంది. తమకు ఎంతగానో ఉపకరించే ఈ అజెండాను కమ్యూనిస్టులు అనుసరిస్తారా? లేక, ఎప్పటిలాగే కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకుని రాజకీయంగా మున్ముందుకు సాగాలనే సీపీఐ కోరిక ఫలిస్తుందా? కమ్యూనిస్టుల ఐక్యత ఏనాటికైనా సాధ్యమవుతుందా? వేచి చూడాలి.

పల్లె కథా భారతి..

గడిచిన ఆరేడేళ్ల కాలంలో కథా ప్రక్రియకు సంబంధించి తెలుగు సాహిత్య యువనికపై ఎండపల్లి భారతి అనే వేగుచుక్క పొడిచింది. 2018లో 'ఎదారి బతుకులు' పేరిట 30 కథల సంపుటి, 2021లో 'బతుకీత' పేరుతో 20 కథల సంపుటి, 2023లో 'జాలారి పూలు' పేరిట మరో 20 కథల సంపుటి గాక, అదే ఏడాది 'జక్కీకు' నవల, గత ఏడాది 'దేవరహస్యాలు' కథా సంపుటి వెలువరించి కథా స్రవంతితో అలజడి సృష్టించింది. ఎలిమెంటరీ స్కూలు దాటని ఒక పల్లెపడుచు, అందులోనూ మాదిగపల్లె ఆడపిల్ల, పన్నెండేళ్లకే పెళ్ళై సంసార సాగరంలో నెట్టబడ్డ ఒక వెనుకబాటుకు గురైన ప్రాంతపు ఆడపిల్ల, ఇంత తక్కువకాలంలో ఇన్ని కథలు రాయటమే కాదు 40 వేల కాపీలు అమ్ముడయ్యే 'నవోదయం' పత్రిక సంపాదకవర్గ సభ్యురాలిగా ఉంది, ఒక సినిమాతో పాటు, మరికొన్ని లఘు చిత్రాలు నిర్మించిందంటే నమ్మ లేం. కాని అది నిజం. గతంలో నామిని 'మిట్టూరోడి' భాషను చూసి చిత్తూరు జిల్లా భాషలో ఇంత మాధుర్యముందా! అనుకొని చిత్తయిన పాఠకులు ఎండపల్లి భారతి మదన పల్లె ప్రాంతపు (దిగువ బురుజు) మాండలికానికి అబ్బురపడ్డారు, ఆస్వాదించారు. భారతి కథల్లో తాత్వికత, కథనంలో కళాత్మకత, జీవం, జనజీవిత విస్తృతి ఉన్నాయి. బూతు మాటలు, సామెతలు కథలో అలవోకగా ఇమిడిపోవటమేగాక అశ్లీలత ఛాయలు ఎక్కడా కనపడవు. కులవివక్ష, లింగవివక్ష అత్యంత సహజంగా చూపటంలో భారతి కథన కౌశలం అపూర్వం. గ్రామీణ జీవితంతో సంబంధం ఉన్న పాఠకులకు మన పక్కన రోజూ జరిగిన విషయమంత సహజంగా, పల్లె జీవితంతో సంబంధంలేని పట్టణ వాసులకు అబ్బురంగా అన్పించే కథలు ఇవి. 'ఎదారి బతుకులు' పుస్తకానికి ముందుమాటలో ఇండస్ మార్టిన్ అన్నట్లు, "ఈ భూప్రపంచకం మొత్తం మీద ఏ మూలకి వెళ్లినా ఆడోళ్లు దిగనాసితనంలోకి తోసెయ్యబడ్డాళ్లే. ఈ దేశపు ఆడోళ్లు మరికాస్త ఎక్కువ తోసెయ్యబడ్డవాళ్లే. ఇందులో మళ్లీ మా దళితగూడెం ఆడోళ్లు బయట సమాజంలో కులం పేరుతో, ఇంట్లో మొగాళ్ల చేతుల్లో ఆడంగితనం పేరుతో, మిగతా కులాల ఆడోళ్ల మజ్జనేమో కులంతో పాటు బీదరికాన్నిబట్టీ మొత్తంగా ఈసడించుకోబడుతున్నారు..

అప్పట్లోనే చిరంజీవి డ్యాన్స్ చూసి ఫిదా అయ్యేదాన్ని ..

మెగా కోడలు ఆసక్తికర వ్యాఖ్యలు వైరల్!



మెగా కుటుంబ కోడలు, ప్రముఖ హీరోయిన్ లావణ్య త్రిపాఠి తాజాగా చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. తన చిన్నతనంలో మెగాస్టార్ చిరంజీవి పాటలు చూస్తూ ఎంతగా అభిమానించే దాన్నోనని గుర్తు చేసుకుంటూ ఆమె చెప్పిన మాటలు ప్రస్తుతం మెగా అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. తాజాగా తన కొత్త చిత్రం సతీ లీలావతి ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న లావణ్య త్రిపాఠి, తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన కొన్ని ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. చిన్నప్పటి నుంచి చిరంజీవి గారి సినిమాలు, ముఖ్యంగా ఆయన డ్యాన్స్ అంటే తనకు చాలా ఇష్టమని ఆమె తెలిపారు. ఆయన పాటల్లో కనిపించే గ్రేస్, ఎనర్జీ చూసి అప్పట్లోనే అభిమానిగా మారిపోయానని చెప్పుకొచ్చారు. ఆ సమయంలో నేను కేవలం ఒక ఫ్యాన్ మాత్రమే. భవిష్యత్తులో అదే మెగా కుటుంబంలోకి కోడలిగా వెళ్తానని ఒక్కసారైనా ఊహించలేదు అంటూ లావణ్య భావోద్వేగంగా స్పందించారు. ప్రస్తుతం ఆమె మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్‌ను వివాహం చేసుకుని కొణిదెల కుటుంబ సభ్యురాలిగా మారిన సంగతి తెలిసిందే. పెళ్లి తర్వాత మెగా ఫ్యామిలీలో తాను ఎంతో ఆప్యాయతను పొందుతున్నానని, ముఖ్యంగా చిరంజీవి గారిని “మావయ్య” అని పిలవడం తనకు చాలా ప్రత్యేకంగా అనిపిస్తుందని లావణ్య తెలిపారు. కుటుంబంలో జరిగే ప్రతి వేడుకలోనూ అందరూ కలిసిమెలిసి ఉండటం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తోందని చెప్పారు. అలాగే చిరంజీవి గారి వ్యక్తిత్వం, అందరితో వ్యవహరించే తీరు తనకు మరింత గౌరవాన్ని కలిగించిందని ఆమె పేర్కొన్నారు. ఒక గొప్ప వ్యక్తికి కోడలిగా ఉండటం నిజంగా గర్వంగా అనిపిస్తుంది అని చెప్పిన ఆమె మాటలు ఇప్పుడు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి. ఇక ఈ వ్యాఖ్యలపై మెగా అభిమానులు కూడా పెద్ద ఎత్తున స్పందిస్తున్నారు. మెగాస్టార్ అంటే తరతరాల అభిమానుల హృదయాల్లో ప్రత్యేక స్థానం , చిరంజీవి గ్రేస్ ఎప్పటికీ తగ్గదు అంటూ కామెంట్లు చేస్తున్నారు. మరోవైపు నటిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న లావణ్య, కుటుంబ పరంగా కూడా అందరి అభిమానాన్ని సంపాదించుకుంటుండటం విశేషం.



రష్మికలో అసూయే లేదు..

సెట్స్‌లో పాజిటివ్ ఎనర్జీ నింపేస్తుంది: కృతి సనన్ ప్రశంసలు

నేషనల్ క్రష్ రష్మిక మందన్నా తన చలాకీతనం, సరదా స్వభావంతో కోట్లాది అభిమానులను సంపాదించుకున్న సంగతి తెలిసిందే. తెరపై ఎంత ఎనర్జిటిక్‌గా కనిపిస్తుందో, నిజ జీవితంలో కూడా అంతే జోవియల్‌గా ఉంటుందని ఆమెతో పనిచేసిన పలువురు సెలబ్రిటీలు చెబుతుంటారు. ఇప్పుడు బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కృతి సనన్ కూడా రష్మిక వ్యక్తిత్వంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసి వార్తల్లో నిలిచింది. ప్రస్తుతం కృతి సనన్, రష్మిక కలిసి కాక్‌టెయిల్ 2 సినిమాలో నటిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ సందర్భంగా రష్మికతో కలిసి పనిచేసిన అనుభవాలను కృతి తాజాగా పంచుకుంది. సాధారణంగా ఇద్దరు స్టార్ హీరోయిన్లు ఒకే సినిమాలో నటిస్తే పోటీ, అభద్రతా భావం, ఈగో సమస్యలు ఉంటాయని ఇండస్ట్రీలో తరచూ చర్చ జరుగుతుంటుంది. కానీ రష్మిక విషయంలో మాత్రం అలాంటివి ఏమాత్రం కనిపించలేదని కృతి స్పష్టం చేసింది. “రష్మిక సెట్స్‌లో ఎప్పుడూ చాలా ఉత్సాహంగా ఉంటుంది. అందరితో చాలా త్వరగా కలిసిపోతుంది. తనలో ఎలాంటి నెగెటివ్ భావనలు ఉండవు. పైగా ఇతరులను ప్రోత్సహిస్తూ సెట్స్ మొత్తాన్ని పాజిటివ్ ఎనర్జీతో నింపేస్తుంది” అంటూ కృతి ప్రశంసలు కురిపించింది. ఒక స్టార్ హీరోయిన్‌గా తన పాత్రపై ఎంత ఫోకస్ పెడుతుందో, తోటి నటీనటుల పాత్రలను కూడా అంతే గౌరవంగా చూసుకుంటుందని తెలిపింది. రష్మికలాంటి వ్యక్తితో కలిసి పనిచేయడం చాలా కంఫర్ట్ బుల్‌గా అనిపించిందని కృతి చెప్పింది. షూటింగ్ సమయంలో ఎలాంటి ఒత్తిడి లేకుండా సరదాగా వాతావరణం సాగడానికి రష్మిక ప్రధాన కారణమని వెల్లడించింది. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అభిమానులు కూడా “రష్మిక నిజంగానే గోల్డెన్ హార్ట్ ఉన్న హీరోయిన్” అంటూ కామెంట్లు చేస్తున్నారు. ఇక కాక్‌టెయిల్ 2 విషయానికి వస్తే, ఈ సినిమా పై ఇప్పటికే బాలీవుడ్‌లో భారీ అంచనాలు నెలకొన్నాయి. మొదటి భాగం సూపర్ హిట్ కావడంతో సీక్వెల్ పై ప్రేక్షకుల్లో మంచి ఆసక్తి ఉంది. ముఖ్యంగా కృతి సనన్–రష్మిక మందన్నాల కాంబినేషన్ తెరపై కొత్త ఫీల్ ఇవ్వబోతుందని చిత్ర యూనిట్ భావిస్తోంది. పుష్ప సినిమాతో పాన్ ఇండియా స్టార్‌గా ఎదిగిన రష్మిక ప్రస్తుతం టాలీవుడ్, బాలీవుడ్ రెండింటిలోనూ వరుస అవకాశాలతో బిజీగా ఉంది. స్టార్ హీరోల సినిమాలతో పాటు మహిళా ప్రాధాన్యత కలిగిన కథలను కూడా ఎంపిక చేసుకుంటూ కెరీర్‌ను జాగ్రత్తగా ప్లాన్ చేస్తోంది. ఇటీవల కొత్త దశలోకి అడుగుపెట్టిన తర్వాత రష్మిక మరింత ఆచితూచి కథలను ఎంపిక చేస్తోందని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ఇక కృతి సనన్ వంటి హీరోయిన్ నుంచి రష్మికకు ఇలాంటి ప్రశంసలు రావడం ఆమె వ్యక్తిత్వానికి నిదర్శనమని అభిమానులు అంటున్నారు.

నీకు తిండి లేకపోతే మా ఇంటికి రా..

జగపతి బాబుకి ఫోన్ చేసి తిట్టిన ఫ్యాన్



ఒకప్పుడు ఫ్యామిలీ హీరోగా తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న జగపతి బాబు ప్రస్తుతం విలన్, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నారు. హీరోగా మంచి స్టార్‌డమ్ అనుభవించిన ఆయన, తర్వాత కూడా తనను తాను మార్చుకుంటూ ఇప్పుడు టాలీవుడ్‌లో అత్యంత బిజీ నటుల్లో ఒకరిగా కొనసాగుతున్నారు. అయితే తన కెరీర్‌లో ఎదుర్కొన్న కష్టకాలం, డబ్బుల కోసం ఇష్టంలేని సినిమాలు కూడా చేయాల్సి వచ్చిన పరిస్థితుల గురించి జగపతి బాబు తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు వెల్లడించారు. తన కెరీర్‌లో చేసిన ఓ సినిమా గురించి మాట్లాడిన ఆయన, ఆ సినిమా చూసిన తర్వాత తన అభిమానిలో ఒకరు ఫోన్ చేసి తీవ్రంగా తిట్టిన సంఘటనను గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం ఆయన చెప్పిన ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. జగపతి బాబు మాట్లాడుతూ.. “నేను చాలా వరస్ట్ పొజిషన్‌లో ఉన్న సమయంలో ఆరు అనే సినిమా చేశాను. నిజం చెప్పాలంటే అది నేను కేవలం డబ్బుల కోసం చేసిన సినిమా. ఆ సినిమా ఫ్లాప్ అవుతుందని నాకు ముందే తెలుసు. అసలు రిలీజ్ కూడా అవ్వదనుకున్నాను” అంటూ ఓపెన్‌గా చెప్పారు.ఇక ఆ సినిమా విడుదలైన తర్వాత జరిగిన సంఘటనను చెబుతూ ఆయన నవ్వుకున్నారు. నాకు కాకినాడలో ఓ పెద్ద ఫ్యాన్ ఉన్నాడు. సినిమా చూసిన వెంటనే నాకు ఫోన్ చేశాడు. ఫోన్ ఎత్తగానే ‘ఏంట్రా ఆరా? రేపు ఏడు, ఐదు అని కూడా సినిమాలు తీస్తావా?’ అని మొదలుపెట్టాడు” అంటూ సరదాగా గుర్తు చేసుకున్నారు. అంతటితో ఆగకుండా ఆ అభిమాని తనపై ప్రేమతోనే కోపంగా మాట్లాడాడని జగపతి బాబు తెలిపారు. “నీకు తిండి లేకపోతే చెప్పు.. మా ఇంటికి రా, నేను పెడతాను. కానీ ఇలాంటి ఎదవ సినిమాలు మాత్రం చేయొద్దు” అని అతను అన్నాడని వెల్లడించారు. ఆ మాటలు విన్నప్పుడు తనకు నవ్వొచ్చిందని, కానీ అభిమానులు తనపై ఎంత ప్రేమతో ఉంటారో అప్పుడు అర్థమైందని చెప్పారు. జగపతి బాబు చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి..ఇక ఆరు సినిమా విషయానికి వస్తే, ఈ చిత్రానికి శ్రీకాంత్ లింగద్ దర్శకత్వం వహించారు. మిస్టరీ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ సినిమా 2012లో విడుదలైంది. అయితే ప్రేక్షకులను ఆకట్టుకోవడంలో విఫలమై బాక్సాఫీస్ వద్ద ఫ్లాప్‌గా నిలిచింది.హీరోగా వరుస ఫ్లాప్స్ ఎదుర్కొన్న తర్వాత జగపతి బాబు కెరీర్‌లో భారీ మలుపు తిరిగింది. ముఖ్యంగా లెజెండ్ సినిమాలో విలన్‌గా నటించిన తర్వాత ఆయనకు కొత్త ఇమేజ్ వచ్చింది. అప్పటి నుంచి విలన్, క్యారెక్టర్ రోల్స్‌లో వరుస అవకాశాలు అందుకుంటూ తన సెకండ్ ఇన్నింగ్స్‌ను విజయవంతంగా కొనసాగిస్తున్నారు.

‘నేను ఎవరు?’ అనే ప్రశ్నే రమణ మహర్షిని మహర్షిగా మార్చింది..

పూరీ జగన్నాథ్ ఆసక్తికర వ్యాఖ్యలు

అగ్ర దర్శకుడు పూరీ జగన్నాథ్ తన ప్రత్యేక ఆలోచనలు, జీవిత తత్వాన్ని ‘పూరీ మ్యూజింగ్స్’ పేరుతో అభిమానులతో పంచుకుంటున్న సంగతి తెలిసిందే. సమాజం, మనస్తత్వం, జీవితం, సంబంధాలు, ఆధ్యాత్మికత వంటి పలు అంశాలపై తనదైన శైలిలో మాట్లాడే పూరీ.. తాజాగా భారతదేశానికి చెందిన గొప్ప ఆధ్యాత్మిక గురువు రమణ మహర్షి గురించి ఆసక్తికర విషయాలను వెల్లడించారు. ప్రస్తుతం విజయ్ సేతుపతితో కలిసి ‘స్లమ్ డాగ్ -- 33 టెంపుల్ రోడ్’ సినిమా తెరకెక్కిస్తున్న పూరీ జగన్నాథ్.. తన యూట్యూబ్ ఛానల్‌లో వరుసగా పాడ్‌కాస్ట్ వీడియోలను విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా విడుదల చేసిన వీడియోలో రమణ మహర్షి జీవితం, ఆయన ఆలోచనలు, ఆధ్యాత్మిక ప్రయాణం గురించి విశ్లేషించారు. పూరీ మాట్లాడుతూ.. “రమణ మహర్షి అసలు పేరు వెంకటరామన్ అయ్యర్. 1879లో తమిళనాడులో జన్మించారు. కేవలం 16 ఏళ్ల వయసులోనే ఆయనకు గొప్ప ఆత్మానుభవం కలిగింది. ‘నేను ఎవరు?’ అనే ప్రశ్న ఆయన మనసులో మొదలైంది. అదే ఆయన జీవితాన్ని పూర్తిగా మార్చేసింది” అని చెప్పారు.ఆ ప్రశ్నకు సమాధానం వెతికే ప్రయత్నంలో ఆయన ఇంటిని విడిచి తిరువణ్ణామలైకి వెళ్లిపోయారని పూరీ వివరించారు. అక్కడ అరుణాచల కొండల సమీపంలో నివసిస్తూ ‘ఆత్మ విచారం’ అనే మార్గాన్ని అనుసరించారని తెలిపారు. “మనసును లోపలికి తిప్పి నిజమైన మన స్వరూపాన్ని తెలుసుకోవడమే ఆత్మ విచారం” అని పూరీ పేర్కొన్నారు. రమణ మహర్షి చాలా సంవత్సరాలు మౌనంగా గడిపారు. అవసరమైనప్పుడు మాత్రమే మాట్లాడేవారు. విరూపాక్ష గుహల్లో ధ్యానం చేస్తూ ఉండగా పిల్లులు, పురుగులు శరీరాన్ని గాయపరిచినా ఆయన ధ్యానం నుంచి బయటకు రాలేదు. అంత లోతైన సమాధి స్థితిలోకి వెళ్లిపోయేవారు. అదే సమయంలో ఆయనకు జ్ఞానోదయం కలిగింది” అని తెలిపారు.రమణ మహర్షి జీవనశైలి ఎంత సాదాసీదాగా ఉండేదో కూడా పూరీ వివరించారు. “ఆశ్రమంలో ఆయన కూడా వంట చేసేవారు. కూరగాయలు తరిగేవారు. ప్రత్యేకమైన ఆహారం కోరుకునేవారు కాదు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103